
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
తాడేపల్లిగూడెం fb.com/vaartha
PUBLISHED FROM TADEPALLIGUDEM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, SRIKAKULAM
4-11-2022 శుక్రవారం సంపుటి : 28 సంచిక : 274, పేజీలు : 10+4 వెల : 6.50

మళ్లీ క్షిపణులను ప్రయోగించిన ఉ.కొరియా 5లో

ఆరు రాష్ట్రాల్లో పోలింగ్ ప్రశాంతం



## సిఎస్ సమీర్‌శర్మకు తీవ్ర అస్వస్థత

**విజయవాడ,నవంబరు 3,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ సమీర్‌శర్మ తీవ్ర అస్వస్థతకు గురయ్యారు.గత నెలల్లో ఆయన హైదారాబాద్‌లోని ఓ కార్పొరేట్ ఆస్పత్రిలో గుండె శస్త్రచికిత్సను చేయించుకున్నారు. దాంతో కొంత కాలం విశ్రాంతి తీసుకోవాలని వైద్యులు సూచించారు. ఆయన స్థానంలో విజయానంద్‌కు సిఎస్ ఇన్‌చార్జీ బాధ్యతలను ప్రభుత్వం అప్పగించింది.ఆస్పత్రి నుంచి డిశ్చార్జి అయిన తరువాత వైద్యుల అనుమతినిచ్చిన మీదటనే ఆయన తిరిగి వారం రోజుల కితం విధుల్లో తిరిగి చేరారు.అప్పటి నుంచి చురుగ్గానే ప్రభుత్వ కార్యకలాపాల్లో పాల్గొంటున్నారు. గురువారం ఆయన విద్యా శాఖపై సీఎం జగన్ నిర్వహించిన సమీక్షలోను, బ్యాంకరుల సమావేశంలోని పాల్గొన్నారు.మరో సమీక్షా సమావేశంలో ఉండగా ఒక్క సారిగా ఆయన పక్కకు ఒరిగిపోయారు.దాంతో ఆయనను మణిపాల్ ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం ఐసీయులో ఉన్న ఆయన పరిస్థితి నిలకడగానే ఉందని వైద్యవర్గాల సమాచారం.



## ప్రెస్ అకాడమీ చైర్మన్‌గా కొమ్మినేని

**విజయవాడ,నవంబరు3,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ప్రెస్ అకాడమీ చైర్మన్ సీనియర్ జర్నలిస్టు కొమ్మినేని శ్రీనివాస్‌ను రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. ప్రెస్ అకాడమీ అధ్యక్షుని హోదా కొమ్మినేని రెండేళ్లపాటు కేబినేట్ హోదాలో పనిచేస్తారు.ఆయనకు ప్రభుత్వం వేతనంతో కారును అందిస్తోంది. వీటితో పాటుగా కార్యాలయాన్ని, కార్యనిర్వాహక సిబ్బందిని కేటాయి ≫2



## చలనచిత్ర, టివి, నాటకరంగ అభివృద్ధి సంస్థ చైర్మన్‌గా పోసాని

**విజయవాడ,నవంబరు3,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ చలనచిత్ర, టీవీ,నాటకరంగ అభివృద్ధి సంస్థ (ఫిల్మ్, టీవీ అండ్,థియటర్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్) చైర్మన్‌గా ప్రముఖ రచయిత, దర్శకుడు, నటుడు పోసాని కృష్ణ మురళీ నియమితులయ్యారు. ఆయనను ఈ పదవిలో నియమిస్తూ గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ ఆదేశాలను ఉటంకిస్తూ రాష్ట్ర సమాచార పౌరసంబంధాలశాఖ కమిషనర్ తుమ్మా విజయకుమార్ ≫2



## డిసెంబర్ 1, 5న గుజరాత్ ఎన్నికలు

### షెడ్యూల్ విడుదల చేసిన ఇసి

### ఈ సారి త్రిముఖ పోరు?

**గాంధీనగర్, నవంబరు 3:** గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సం ఘం గురువారం ప్రకటించింది. ఢిల్లీలో కేంద్ర ఎన్నికల చీఫ్ కమిషనర్ రాజీవ్‌కుమార్ ప్రకటించారు. వచ్చే యేడాది ఫిబ్రవరి 18తో గుజరాత్ అసెంబ్లీ గడువు ముగియనుంది. ఈ నేపథ్యంలో ఎన్నికల నిర్వహణకు ≫2

జనవరి లేదా ఫిబ్రవరి లోగా

# అన్ని స్కూళ్లలో ఇంటర్నెట్

## విద్యా వ్యవస్థలో సంస్కరణలు కొనసాగిస్తాం

### పాఠశాలల నిర్వహణలో రాష్ట్రానికి మంచి స్థానం: సిఎం జగన్



**విజయవాడ,నవంబరు 3,ప్రభాతవార్తప్రతినిధి:** పేద విద్యార్థులకు నాణ్యమైన చదువును అందించేందు కోసమే విద్యారంగంలో విప్లవాత్మక సంస్కరణలను తీసుకుని వచ్చామన్నారు. గ్రామీణ స్థాయి నుంచి నగరాల వరకు ప్రభుత్వ పాఠశాలల్లో ఇంటర్నెట్, డిజిలైటేజషన్‌ను తీసుకుని వస్తున్నామన్నారు.అతి చిన్న వయస్సు నుంచి ప్రపంచంలో ఏ మూల ఏమీ జరుగుతుందో తెలుసుకునే అవకాశాలను తమ ప్రభుత్వం కల్పించిందన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో 2018-19 విద్యాసంవత్సరంలో 37లక్షల మంది విద్యార్థులుంటే, ఇప్పుడు 42 లక్షలమంది ఉన్నారు. కోవిడ్ సంక్షోభపరిస్థితుల్లోను ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య మారిందన్నారు. విద్యాసంస్థల్లో సంస్కరణలు కచ్చితంగా అమలు చేస్తున్న అధికారులు,ఉపాధ్యాయులను ఆయన అభినందించారు.కేంద్ర విద్యాశాఖ పరిధిలో పాఠశాలల విద్య,అక్షరాశ్యతపై రాష్ట్రాలు కేంద్ర పాలిత ప్రాంతాలకు సంబంధించి కేంద్రప్రభుత్వం 2020-21గాను పనితీరుపై గ్రేడింగ్ సూచీ(పిజిఐ)ని విడుదల చేసింది.రాష్ట్రా వారిగా పాఠశాలవ విద్యా వ్యవస్థను విశ్లేషించేందుకు ఇది సాక్ష్యాధారిత ప్రత్యేక సూచికగా నిలుస్తోంది.ఈ గ్రేడింగ్‌లో ఆయా అంశాలకు సంబంధించి 70 ఇండికేటర్‌లు ప్రాతిపాదించిన 1000 పాయింటుల్లో ఎపి 950 పాయింట్లు సాధించింది.ఇందులో ఏ రాష్ట్రానికి లెవెల్-1 దక్కలేదు, ఎపికి లెవెల్-2 లభించింది. తద్వారా జాతీయ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు పొందింది.

ఈ సందర్భంగా అధికారులను, ఉపాధ్యాయులను సిఎం జగన్ అభినందించారు. గురువారం తన వ్యక్తిగత కార్యాలయంలో సిఎం జగన్ పాఠశాల విద్యపై సమీక్షను నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో పాలనలో ఉన్న ప్రభుత్వాలు పాఠశాలల్లో టీచర్లు లేని పరిస్థితులను కల్పించాయన్నారు.తమ ప్రభుత్వం ఇందుకు భిన్నంగా ప్రాథమిక స్థాయి నుంచి పాఠ్యాంశాల వారిగా ఉపాధ్యాయులను అందుబాటులోకి తీసుకుని వచ్చిందన్నారు.పాఠ్య ప్రణాళికల్లో మార్పులు చేసామన్నారు.పాఠశాల స్థాయిలో సెమిస్టర్‌లు వారిగా పుస్తకాలను విద్యార్థులకు అందిస్తున్నామన్నారు. పాఠశాలల్లో ఇంగ్లీషు మీడియంను అమలు చేస్తున్నామన్నారు.ఈ క్రమంలో విద్యార్థికి సులభగ్రాహ్యంగా ఉండేందుకు పాఠ్యపుస్తకాలో ఆయా పాఠాలను తెలుగు,ఇంగ్లీషుల్లో పేజీలో ముద్రించి అందిస్తున్నామన్నారు. దీని వలన పాఠ్యపుస్తకం సైజు పెద్దది అవుతుందన్నారు. అందువలన సెమిష్టర్లు వారిగా పాఠ్యపుస్తకాలు అందిస్తున్నామన్నారు. ఈ విద్యాసంవత్సరం డిసెంబరులో రెండవ సెమిష్టర్ ప్రారంభమవుతుందన్నారు.ఐనప్పటికి విద్యార్థులకు ముందే పాఠ్యపుస్తకాలు రాలేదని విపక్షాలు,కొన్ని ప్రసార,ప్రచురణ మాధ్యమాలో తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. వాళ్ల ఉద్దేశం పేద విద్యార్థులకు ఇంగ్లీషు మీడియం చదువులు అందుబాటులో ఉండకూడదు,మంచి విద్యావిధానంలో అమలు కాకూడదనేనని ≫2



# అయ్యన్నపాత్రుడు, కుమారుని అరెస్టు

### ఇంటి ప్రహారీగోడ వివాదం, ఫోర్జరీ పత్రాల ఆరోపణ

### తలుపులు పగులగొట్టి ఇంటిలోకి వచ్చిన పోలీసులు

### కుటుంబ సభ్యులు అడ్డుకోవడంతో ఉద్రిక్త పరిస్థితి

**విశాఖపట్నం, నవంబరు 3, ప్రభాతవార్త:** టిడిపి మాజీ మంత్రి అయ్యన్న పాత్రుడు, ఆయన తనయుడు రాజేష్‌ను ఎపి సిఐడి పోలీసులు అరెస్ట్ చేశారు. గురువారం వేకువ జామున మూడు గంటల ప్రాంతంలో దొంగల్లా గోడ దూకి వచ్చి తలుపులు పగలగొట్టి ఇంటి లోపలికి ప్రవేశించారు. అయ్యన్న ఇంటి ప్రహారీ ఇరిగేషన్ శాఖ స్థలంలో నిర్మించిన సంఘటనతో పాటు ఫోర్జరీ పత్రాలు సమర్పించి గోడ కట్టారనే ఆరోపణలపై వీరిద్దరినీ అదుపులోకి తీసుకున్నారు. గతంలో అయ్యన్న పాత్రుడి నివాసం దగ్గర ప్రహారీ గోడ విషయంలో వివాదం రేగింది. అయ్యన్న పంట కాలువ (ఇరిగేషన్ శాఖకు చెందిన) స్థలాన్ని ఆక్రమించి గోడ కట్టారని కూల్చివేతకు అధికారులు సిద్ధమయ్యారు. కానీ అయ్యన్న కుటుంబ సభ్యులు అడ్డుకోవడంతో ఉద్రిక్త పరిస్థితులుఏర్పడ్డాయి. అనంతరం హైకోర్టులో పిటిషన్ వేయగా అయ్యన్న కుటుంబా ≫2



ఎస్ఆర్ఎం వర్సిటీ కార్యక్రమంలో గవర్నర్ హరిచందన్‌ను సన్మానిస్తున్న దృశ్యం

## ఎన్ఇపితో సరికొత్త భారతం

### పరిశోధనలతోనే పురోగతి: ఎస్ఆర్ఎం సైన్స్ ఎగ్జిబిషన్ సభలో గవర్నర్ హరిచందన్

**మంగళగిరి, నవంబరు 3, ప్రభాతవార్త :** నూతన పరిశోధనలతోనే దేశం పురోగతి సాధిస్తుందని, శాస్త్ర సాంకేతిక రంగాల అభివృద్ధికి ఇవి ఎంతగానో దోహదపడతాయని ఆంధ్రప్రదేశ్ గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్ పేర్కొన్నారు.విశ్వవ్యాప్తంగా అభివృద్ధి పథంలో పయనించే ఏ దేశమైనా శాస్త్ర సాంకేతిక రంగాల్లో ముందడుగు వేసినవేనని ఆయన అన్నారు. సంపద సృష్టి,మానవ వనరుల అభివృద్ధి,దేశ,ఆర్థిక వ్యవస్థ వంటివన్నీ పరిశోధనలతో ముడిపడి ఉంటాయన్నారు. ఇస్రో కేంద్ర అణు ఇంధన శాఖల సహాకారంతో ఏపి ఎస్ఆర్ఎం యూనివర్సిటీ ఏర్పాటుచేసిన శాస్త్ర సాంకతిక ప్రదర్శనను గురువారం ఉదయం గవర్నర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా యూనివర్సిటీ ప్రెసిడెంట్ డాక్టర్ పి.సత్యనారాయణన్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన సభలో గవర్నర్ ప్రసంగించారు.దేశంలోని అన్ని విద్యాసంస్థల్లో పనిచేసే విద్యావేత్తలు,శాస్త్రవేత్తలు సమాజానికి ఉపకరించే నూతన పరిశోధనల దిశగా కృషిచేయాలని సూచించారు.ప్రఖ్యాత శాస్త్రవేత్త లూయిస్ పాశ్చర్ చెప్పినట్లు సైన్స్‌కి దేశాలతో సంబంధం లేదని,ఎందుకంటే జ్ఞానం మానవాళికి చెందినదే కాకుండా ప్రపంచాన్ని ప్రకాశింపచేసే జ్యోతి అన్నారు.కృషి,పట్టుదలతో నూతన ఆవిష్కరణకు కృషిచేసే శాస్త్రవేత్తలకు భారత్ నిలయమన్నారు.కేంద్రం అమలు చేస్తున్న నేషనల్ ఎడ్యుకేషనల్ ≫7

# రూ. 40 కోట్లు స్వాహా!



### నెల్లూరుజిల్లా పౌరసరఫరాల సంస్థల నిధులు దుర్వినియోగం

### 32 మంది ఉద్యోగుల పాత్ర

### బ్యాంకర్ల పాత్రపై కూడా అనుమానాలు

### గతంలో ఆడిట్ చేసిన వారిపై చర్యలు

### విచారణాధికారి జెసి రోణంకి కూర్మనాధ్

**నెల్లూరు కలెక్టరేట్, నవంబరు 3 ప్రభాతవార్త:** శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరుజిల్లా పౌరసరఫరా సంస్థలో గడచిన ఐదేళ్ళకు సంబంధించి రూ. 40 కోట్ల రూపాయల మేర నిధుల దుర్వినియోగం జరిగిందని..ఇందులో మొత్తం 32 మంది పాత్ర వున్నట్లు గుర్తించామని జాయింట్ కలెక్టర్-విచారణాధికారి అయిన రోణంకి కూర్మనాధ్ పేర్కొన్నారు. జిల్లా పౌరసరఫరాలసంస్థ కార్యాలయంలోని అకౌంట్ సెక్షన్ వేదికగా భారీగా నిధులు మళ్లింపు జరిగిన విషయం గత నెలలో జరిగిన ఆడిట్‌లో బయటపడ్డ విషయం విదితమే. దీనిపై మరింత లోతుగా విచారణ జరపాలని నిర్ణయించిన రాష్ట్ర పౌరసరఫరాలశాఖ-పౌరసరఫరాలసంస్థ అధికారులు జాయింట్ కలెక్టర్‌ను విచారణాధికారిగా నియమించడం జరిగింది. ఇందుకు సంబంధించి దాదాపుగా నెలరోజులపాటు విచారణ జరిపిన జెసి విచారణా నివేదికను రాష్ట్ర పౌరసరఫరాలసంస్థ అధికారులకు, జిల్లా కలెక్టర్‌కు అందజేశారు.

గురువారం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో విలేకరుల సమావేశం ఏర్పాటుచేసిన జెసి తన విచారణలో వెల్లడైన విషయాలను వివరించారు. జిల్లా పౌరసరఫరాసంస్థ కార్యాలయంలో జరిగిన కుంభకోణంలో రూ. 40 కోట్ల రూపాయల మేర నిధులు పక్కదారి పట్టాయన్న ఇందులో మొత్తం 32 మంది ఉద్యోగుల (రెగ్యులర్-ఔట్‌సోర్సింగ్) ప్రమేయం వుందన్నారు. గతనెలలో కార్యాలయంలో నిర్వహించిన అంతర్గత ఆడిట్‌లో మోసపూరిత చలానాల ద్వారా నిధుల దుర్వినియోగం జరిగినట్లు ఆడిట్ సిబ్బంది గుర్తించారని..మరింతలోతుగా విచారణ జరిపేందుకై రికార్డులు అందజేయమని కోరగా జాప్యం చేశారని..అదే సమయంలో జిల్లాకు వచ్చిన రాష్ట్ర పౌరసరఫరాలసంస్థ అధికారులు పెద్ద ఎత్తున నిధులు దుర్వినియోగం అయినట్లు గుర్తించి విచారణకు ఆదేశించారన్నారు. ప్రాథమికంగా విచారణ పూర్తిచేసి ఇప్పటికే 11 మంది ఉద్యోగులపై చర్యలు తీసుకున్నామన్న రోణంకి కూర్మనాధ్ తర్వాత పూర్తిస్థాయిలో విచారణ జరిపి గత ఐదేళ్ళుగా జరిగిన లావాదేవీ లను క్షుణ్ణంగా పరిశీలించామన్నారు. ఇందులో భాగంగా రూ. 40 కోట్ల రూపాయల మేర నిధులు పక్కదారి పట్టినట్టు గుర్తించామన్న ఆయన నిబంధనలకు విరుద్ధంగావున్న రూ.14.91 కోట్ల రూపా ≫2

# రూ. 35 వేల కోట్లతో ఇళ్లు



### 23 డిసెంబర్‌కు నిర్మాణాలు పూర్తి

### కర్నూలులో మీడియాతో అజయ్ జైన్

**కర్నూలు, నవంబర్ 3, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నవరత్నాలు పేదలందరికీ ఇళ్లు పథకంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా రూ.35 వేలకోట్లతో 21.30 లక్షల ఇళ్ల నిర్మాణాలు చేపడుతున్నట్లు ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్ వెల్లడించారు . గురువారం కర్నూలు కలెక్టరేట్ సమావేశ మందిరంలో గృహ నిర్మాణ పురోగతిపై నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్, జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వర రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 21 లక్ష 30 వేల ఇళ్ల నిర్మాణాలు చేపడుతుండగా, ఇందులో హౌసింగ్ శాఖ ద్వారా 18 లక్షల 63 వేల వ్యక్తిగత ఇళ్ల నిర్మాణాలను ప్రభుత్వం పట్టాలు ఇచ్చిన స్థలంలోనే నిర్మించడం జరుగుతోందన్నారు. మిగిలిన 2.6లక్షల ఇళ్లు టిడ్కోకు సంబంధించినవి అని తెలిపారు. ఇందులో ఇప్పటి వరకు 17 లక్షల 30 వేల ఇళ్ళు గ్రౌండింగ్ చేయడం జరిగిందన్నారు. మిగిలిన ఇళ్లను కూడా గ్రౌండింగ్ చేస్తున్నామని, నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. ఇప్పటికి 3లక్షల ఇళ్లు పూర్తి కాగా, వాటిల్లో 1.4 లక్షలు టిడ్కో ఇళ్లు 1.6 లక్షలు వ్యక్తిగత ఇళ్లు పూర్తి అయ్యాయన్నారు. రూఫ్ కాస్ట్ వరకు ఇప్పటి వరకు 1లక్ష 10 వేల ఇళ్లు వచ్చాయని, రూఫ్ లెవెల్‌లో 75 వేల ఇళ్లు ఉన్నాయి, బేస్మెంట్ లెవెల్ లో 2లక్షల 80 వేల ఇళ్లు ఉన్నాయన్నారు. వైఎస్ఆర్ జగనన్న కాలనీలు 17,005 లేఔట్స్‌లో ఈ ఇళ్ల నిర్మాణం జరుగుతోందన్నారు. ఇళ్ళ నిర్మాణం కోసం ఈ 7 నెలల్లో రూ. 5 వేల కోట్లు అంటే సుమారు ప్రతి రోజు రూ.23 కోట్లు ఖర్చు చేయడం జరిగిందన్నారు. ప్రతి ఒక్క ఇంటి నిర్మాణానికి 2.15 లక్షలు ఇస్తునామన్నారు, వీటిలో 1.80లక్షలు పూర్తిగా సబ్సిడీ, మిగిలిన 35 వేల రూపాయలు బ్యాంకుల ద్వారా 25 పైసలు వడ్డీకి లబ్ధిదారునికి మంజూరు చేయడం జరుగుతోందన్నారు.

కర్నూలు డివిజన్‌లో కోడుమూరు, సి.బెలగల్, కల్లూరు, ఓర్వకల్లు మండలాల్లో మంచి పురోగతి చూపారని ప్రభుత్వ ప్రత్యేక ≫7



ప్రముఖ పాత్రికేయుడు వరదాచారి ఇక లేరు 7లో



సీనియర్ జర్నలిస్ట్ కెఎల్ రెడ్డి కన్నుమూత 7లో

ప్రకృతి వ్యవసాయంలో

# గిట్టుబాటు అదనం

### తొలి విడతలో 5 రకాల ఉత్పత్తులు: మంత్రి కాకాణి

**సచివాలయం. నవంబరు 3, ప్రభాతవార్త:** ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో పండించిన నాణ్యమైన, ఆరోగ్య కరమైన సహాసిద్ధ వ్యవసాయ ఉత్పత్తులను వినియోగదారులకు తక్కువ ధరలకే అందుబాటులోకి తెచ్చిందుకు మార్క్‌ప్ బ్రాండ్‌తో ఏ.పి. మార్కెఫెడ్ రూపొందించిన ఐదు రకాల ఉత్పత్తులను రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఆహారశుద్ధి శాఖ మంత్రి కాకాని గోవర్ధనరెడ్డి గురువారం అమరావతి సచివాలయం రెండో బ్లాకులో లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి కాకాని గోవర్ధనరెడ్డి మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై పనిచేసే రైతు సాధికారత సంస్థతో ఒప్పందం కుదుర్చుకుని రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంతో పాటు వినియోగదారులకు నాణ్యమైన వ్యవసాయ ఉత్పత్తులను అతి తక్కువ ధరలకే వినియోగదారులకు అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో మార్క్‌ప్ బ్రాండ్‌తో ప్రకృతి సిద్ధ వ్యవసాయ ఉత్పత్తులను బహిరంగ మార్కెట్‌లోకి ప్రభుత్వం తీసుకురావడం జరిగిందన్నారు. తొలుత బెల్లం, వేరుశనగ పప్పు, జొన్నపిండి, రాగి పిండి, శెనగపప్పు తదితర ఐదు ప్రకృతి సిద్ధ వ్యవసాయ ఉత్పత్తులను ఈ బ్రాండ్ పేరుతో నేడు బహిరంగ మార్కెట్‌లోకి ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. దశల వారిగా మిగిలిన అన్ని ప్రకృతి సిద్ధ వ్యవసాయ ఉత్పత్తులను మార్క్‌ప్ బ్రాండ్‌తో వినియోగదారులకు అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుందన్నారు. రైతులు పండించే పప్పుదినుసులు, చిరుధాన్యాల రేట్లు బహిరంగ మార్కెట్‌లో ఏ మాత్రం పడిపోయినా, కేంద్ర ప్రభుత్వంతో సంబంధం లేకుండా వెంటనే రాష్ట్ర ప్రభుత్వం వాటిని కొనుగోలు చేయాలని సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశించారనా న్నారు. దీంతో సీఎం ఆదేశాల మేరకు ఏపి మార్కెఫెడ్ సేకరించిన ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులను మార్క్‌ప్ బ్రాండ్‌తో బహిరంగ మార్కెట్‌లోకి తీసుకురావడం జరిగిందన్నారు. ప్రకృతి సిద్ధంగా పండించే వ్యవసాయ ఉత్పత్తులకు అదనంగా 10 శాతం గిట్టుబాటు దర లభించే పరిస్థితి ఏర్పడిందన్నారు. మార్కెఫెడ్ ద్వారా సేకరించిన వ్యవసాయ ఉత్పత్తులను ఇప్పటికే తిరుమల తిరుపతి దేవస్థానం వారు ప్రయోగాత్మకంగా ప్రసాదాల కోసం వినియోగించడం జరుగుతుందన్నారు. రసాయనరహితమైన, ఆరోగ్య కరమైన, పరిశుభ్రమైన భోజనాలు అందించాలనే లక్ష్యంతో ఒక వింగ్ ఏర్పడిందన్నారు. రైతు సాధికార సంస్థ ద్వారా రైతులు, వారి ఉత్పత్తుల వివరాలను సేకరించి రాష్ట్రంలోని మిగిలిన దేవాలయాలకు కూడా ప్రకృతి సిద్ధ వ్యవసాయ ఉత్పత్తులను అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. పిల్లలు, గర్భవతులు, బాలింతలకు కూడా నాణ్యమైన ఈ ఆహార ఉత్పత్తులను అందించాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్ణయించుకుందన్నారు.



గురువారం నాగాలాండ్‌లోని కొహిమాలో వార్ మెమోరియల్ వద్ద నివాళులర్పిస్తున్న రాష్ట్రపతి ముర్ము

# అన్ని స్కూళ్లలో ఇంటర్నెట్

>>సిఎం జగన్ వ్యాఖ్యానించారు. విద్యార్థులకు ఇచ్చే ఏకరీతి దుస్తుల సైజ్‌ను పెంచడానికి అనుమతినిస్తున్నామన్నారు. విద్యార్థులకు దుస్తులు కుట్టించుకునేందుకు ఇచ్చే కుట్టుకూలీని ప్రస్తుతం జతకు రూ.40 ఇస్తున్నామన్నారు. ఇకపై రూ.50 ఇస్తామన్నారు. బ్యాగుల విషయంలో కుడా మార్పులు తెస్తున్నామన్నారు. 1వ తరగతి నుంచి 6వ తరగతి విద్యార్థులకు మీడియం సైజు, ఆపై తరగతుల విద్యార్థులకు పెద్ద బ్యాగులు ఇవ్వాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. నాణ్యతను పెంచేందుకు కేంద్రప్రభుత్వ సంస్థను థర్డ్ పార్టీగా పెడతామన్న అధికారులకు సిఎం జగన్ అనుమతినిచ్చారు. షూ సైజులను ముందుగానే తీసుకుని తదనుగుణంగా వాటిని తెప్పించాలన్నారు. జగనన్న గోరు ముద్ద కార్యక్రమంలో కచ్చితంగా సార్టెక్స్ బియ్యం కచ్చితంగా పంపిణీ చేయాలని సీఎం జగన్ అధికారులకు ఆదేశించారు. కోడి గుడ్లు పాడైపోకుండా ఉండేందుకు వీలుగా ఫ్రీజ్‌లు ఏర్పాటు చేసుకోవడం, ఇతర మంచి విధానాలను పాటించాలన్నారు. గుడ్లకు మార్కింగ్ చేసి అందించాలన్నారు. వారానికి సరిపోను గుడ్లు మాత్రమే తీసుకుంటున్నారు. మధ్యాహ్న భోజనం నాణ్యతలో లోపం ఉండకూడదన్నారు. ముఖ్యమంత్రి ఆదేశాలను అనుసరించి గత సమీక్షా సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను ఈ సమావేశంలో అధికారులు ఆయనకు వివరించారు. స్కూళ్లలో నాడు, నేడు రెండో విడుత కింద చేపట్టిన పనులపై అధికారులు దృష్టి పెట్టాలన్నారు. క్రమం తప్పకుండా ఆడిట్ చేస్తున్నామన్న అధికారులు సంబంధిత నివేదికలకు అనుగుణంగా పనుల పురోగతిపై దృష్టి పెట్టాలన్నారు. తరగతి గదులను డిజిటలైజేషన్ చేస్తున్నందున ప్రతి పాఠశాలల్లో డిజిటలైజేషన్ చేస్తున్నందున ఇంటర్నెట్ సౌకర్యం ఏర్పాటు చేయాలన్నారు. జనవరి- ఫిబ్రవరి నాటికి ప్రతి స్కూల్‌లో ఇంటర్నెట్ అందుబాటులోకి తీసుకుని వస్తామన్న అధికారులు ఆ దిశలో కార్యచరణ చూపించాలన్నారు. విద్యార్థులకు కచ్చితంగా ఏప్రిల్ నాటికే విద్యాకానుక కిట్లను సిద్ధం చేయాలన్నారుపాఠశాల విద్యాశాఖ ఎస్‌సీఎస్ బుడితి రాజశేఖర్, కమీషనర్ ఎస్.సురేష్‌కుమార్, ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ కమీషనర్ ఎంవి శేషగిరిబాబు, మిడ్‌మీల్స్ డైరెక్టర్ మీనా, పాఠశాల మౌలిక వసతుల కల్పన కమీషనర్ కాటమనేని భాస్కర్. ఎస్ఎస్ఏ ఎస్పీడీ బి.శ్రీనివాసులు తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.



సంగారెడ్డి జిల్లాలో గురువారం భారత్ జోడో యాత్రలో పాల్గొన్న రాహుల్ గాంధీ తదితరులు

# రూ. 40 కోట్లు స్వాహా!

>> యల పోస్ట్‌డేటెట్ చెక్కులను గుర్తించామన్నారు. ప్రభుత్వం రైస్‌మిల్లర్లకు పంపే ధాన్యానికి సంబందించి బ్యాంక్ గ్యారెంటీలు తీసుకోవాల్సి వుండగా నిబంధనలకు విరుద్ధంగా ఈ మేరకు పోస్ట్‌డేటెడ్ చెక్కులను తీసుకున్నట్టు గుర్తించామన్నారు.

**డిఎం నుండి క్రిందిస్థాయి సిబ్బంది వరకు..**

కాగా రూ. 40 కోట్ల రూపాయల మేర జరిగిన నిధుల మళ్లింపులో జిల్లా మేనేజర్ స్థాయి నుండి ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి వరకు అందరి పాత్ర వున్నట్టు గుర్తించామన్న జెసి 2016 నుండి ఇప్పటివరకు పనిచేసిన 32 ఉద్యోగుల (రెగ్యులర్-ఔట్‌సోర్సింగ్) పాత్ర ఈ కుంభకోణంలో వుందన్నారు. మొత్తం నలుగురు డిఎంలు ఇందులో భాగస్వామ్యులుగా వున్నారన్నారు.

పౌరసరఫరాలసంస్థకు సంబంధించి 30 రకాల ఖాతాలు (హెడ్ ఆఫ్ అకౌంట్స్) వుండగా జిల్లాలో అవన్నీ జిల్లా మేనేజర్ ద్వారానే నిర్వహించబడుతున్నాయన్న జేసీ ఆ అకౌంట్ నుండే నిధులు పలువురి అకౌంట్లకు వెళ్లడం అక్కడ డ్రా చేయడం జరిగిందన్నారు. ఇక పౌరసరఫరాలసంస్థలో ఆన్‌లైన్ పేమెంట్లు చేయకూడదన్న ఆయన జరిగిన నిధుల మళ్లింపులో ఆన్‌లైన్ పేమెంట్లు కూడా అధికంగా వున్నాయన్నారు. ఆన్‌లైన్ పేమెంట్ జరిగితే డిఎం సెల్‌ఫోన్‌కు ఒటిపి నంబర్ వస్తుందని ఆ నంబరు చెబితేనే డబ్బులు డ్రా చేసుకొనే వీలుంటుందన్న జెసి ఆ విధంగా కూడా నగదు డ్రా చేసుకున్నారన్నారు. ఈ ప్రక్రియలో బ్యాంక్ ఉద్యోగుల పాత్ర వుందన్న అనుమానాన్ని వ్యక్తం చేసిన జాయింట్ కలెక్టర్ ఇక చెక్కుల ద్వారా జరిగిన నగదు చెల్లింపుల్లో ఫోర్జరీ సంతకాలు కూడా వుండొచ్చన్నారు.

**ప్రత్యేక ఏజెన్సీతో విచారణ**

పౌరసరఫరాసంస్థ జిల్లా మేనేజర్ కార్యాలయంలో జరిగిన నిధుల మళ్ళింపుపై తాము చేసిన విచారణకు సంబంధించిన నివేదికను ఉన్నతాధికారులకు అందజేశామన్న జేసీ మరింతలోతుగా విచారణ జరగాల్సి వున్నందున ప్రత్యేక ఏజెన్సీ ద్వారా విచారణ జరిపించాలని సిఫార్సు చేశామన్నారు. అదేవిధంగా ఇంత మేర నిధుల దుర్వినియోగం జరిగినా గుర్తించని గతంలో ఆడిట్ చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరామన్నారు. నిదులు మళ్ళించిన వ్యక్తులకు సంబంధించిన ఆస్తులను స్థంభింపజేయాల్సిందిగా జిల్లా రిజిస్ట్రార్‌ను ఆదేశించినట్లు రోణంకి కూర్మనాధ్ ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# గుజరాత్ ఎన్నికలు

>> వీలుగా ఇసి ఎన్నికల తేదీల్ని ప్రకటించింది. డిసెంబర్ 1న, 5న రెండు విడతల్లో ఎన్నికలు జరుగుతాయనితెలిపారు. 8న కౌంటింగ్ నిర్వహించి ఫలితాలు వెల్లడిస్తామని పేర్కొన్నారు. ఈ సారి గుజ రాత్ అసెంబ్లీ ఎన్నికల్లో మొత్తం 4.9కోట్ల మంది ఓటర్లు ఈ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకోబోతున్నారు. ఈ సారి మరో 3 లక్షల మందికిపైగా కొత్త ఓటర్లు ఓటు హక్కు వినియోగించుబోతున్నట్లు సిఇసి రాజీవ్ కుమార్ ప్రకటించారు. మొత్తం 182 సీట్లున్న గుజరాత్ అసెంబ్లీలో ప్రస్తుతం బిజెపి 111సీట్లతో అధికారంలో ఉంది. విపక్ష కాంగ్రెస్‌కు 62 సీట్లు ఉన్నాయి. మిగతా సీట్లలో ఎన్సీపీ సహా చిన్న పార్టీలు ఉన్నాయి. ఈ సారి అసెంబ్లీ ఎన్నికల్లో అధికార బిజెపికి కాంగ్రెస్‌తో పాటు ఆప్ నుంచి కూడా గట్టిపోటీ ఎదురవుతోంది. గత ఎన్నికల్లో గట్టి పోటీనిచ్చిన కాంగ్రెస్ ప్రస్తుతం ప్రధానప్రతిపక్షంగా ఉంది. గత కొన్నేళ్లుగా ఈ రెండు పార్టీల మధ్యే ప్రధాన పోరు కొనసాగు తోంది. పంజాబ్‌లో విజయంతో ఊపు మీద ఉన్న ఆమ్ ఆద్మీపార్టీ గుజరాత్‌లో అదృష్టాన్ని పరీక్షించు కునేందుకు సిద్ధమయింది. దీంతో గుజరాత్‌లో త్రిముఖ పోరు నెలకొంది. 182 అసెంబ్లీ స్థానాలు కలిగిన గుజరాత్‌లో డిసెంబర్ 1,5 తేదీల్లో రెండు విడతల్లో ఎన్నికలు నిర్వహించేందుకు ఇసి షెడ్యూల్ వెలువరించింది. ప్రస్తుతం 111 ఎమ్మెల్యేలతో బిజెపి అధికారంలో ఉండగా 62 మంది ఎమ్మెల్యేలు కలిగిన కాంగ్రెస్ ప్రధాన ప్రతిపక్షంగా ఉంది. బిటిపికి ఇద్దరు, ఎన్సీపికి ఒకరు, ఒక స్వతంత్ర అభ్యర్థి ఉండగా అయిదు స్థానాలు ఖాళీగా ఉన్నాయి. హిమాచల్ ప్రదేశ్‌తో పాటే డిసెంబరు 8న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలను ప్రకటించనున్నారు.

# చైర్మన్‌గా పోసాని

>> రెడ్డి గురువారం ఉత్తర్వులు జారీ చేసారు. ఆయన నియామకానికి సంబంధించిన నియమనిబంధనలు ప్రత్యేకంగా వెల్లడిస్తామని ఉత్తర్వుల్లో స్పష్టం చేసారు. ఈ పదవిలో కృష్ణ మురళీ రెండేళ్లు కొనసాగే అవకాశం ఉంది. పోసానికి చలనచిత్రరంగంలో విశేష గుర్తింపు ఉంది. డైలాగ్ రైటర్‌గా అనంతర కాలంలో నటునిగా, దర్శకునిగా ఆయన గుర్తింపు పొందారు.

# కొమ్మినేని

>>స్తోంది. ఇప్పటి వరకు ఈ పదవిలో సీనియర్ జర్నలిస్టు దేవిరెడ్డి శ్రీనాథ్‌రెడ్డి పనిచేసారు. కృష్ణాజిల్లా గన్నవరంలో 1956 అక్టోబరు27న శ్రీనివాస్ జన్మించారు. కొమి మ్మనేని శ్రీనివాస్ వివిధ దిన పత్రికల్లో, దూరదర్శన్‌తో సహాఛానల్స్‌లో సంపాదకవర్గ విభాగంలో వివిదహోదాల్లో పని చేసారు.

పలు పత్రికలకు ఆయన కాలమిస్ట్‌గా, ఎడిట్ పేజీ వ్యాసకర్తగా వ్యవహరించారు, ఆయా అంశా లపై మంచి విశ్లేషకునిగా ఆయన గుర్తింపు పొందారు. తెలుగులో ఒక న్యూస్ ఛానల్‌లో ఆయన తాజా రాజకీయంశాలపై విశ్లేషకునిగా ఇప్పటి వరకు వ్యవహరించారు. సిఎం జగన్‌తో అత్యంత సన్నిహితంగా ఉండే కొమ్మినేని ప్రెస్ అకాడమీ చైర్మన్ పదవి లభించింది.

## భూకబ్జాలపై ప్రజల దృష్టి మళ్లించేందుకే అయ్యన్నపై కేసు

### నారా చంద్రబాబు నాయుడు



**మంగళగిరి, నవంబరు 3, ప్రభాతవార్త :** విశాఖలో భూ కబ్జాలు, బాబాయ్ హత్యకేసులో సిబిఐకి షర్మిల వాంగ్మూలంనుంచి ప్రజల దృష్టి మరల్చేందుకు అయన్న పాత్రుడు పై కేసు బనాయించి అరెస్టు టిడిపి జాతీయ అధినేత పేర్కొన్నారు. జగన్మోహనరెడ్డి అరాచక పాలనకు పరాకాష్ట అయ్యన్నపాత్రుడి అక్రమ అరెస్టు అని, ప్రభుత్వ వైఫల్యం బయటపడినప్పుడల్లా దాని నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకు టిడిపి నేతలపై తప్పుడు కేసులు బనాయించి జైలు పాల్జేస్తున్నారని అన్నారు. విశాఖలో వైసీపీ నేతల భూకబ్జాలు, సెటిల్మెంట్లు ఆస్తుల స్వాధీనంపై టిడిపి అలుపెరగని పోరాటం చేస్తుందన్నారు. జగన్‌రెడ్డికి సిగ్గుందా, జగన్‌రెడ్డిది ఫేక్ ప్రభుత్వం, అయ్యన్నపాత్రుడి ఇంటికి తెల్లవారుజామున 3గంటలకు వెళ్ళాల్సిన అవసరమేమొచ్చింది? ఆయనేమైనా హత్యచేశారా? ప్రశ్నించారు. కనీసం చెప్పులు కూడా వేసుకోనివ్వకుండా అయ్యన్నపాత్రుడ్ని తీసుకెళ్లారని ఆందోళన వ్యక్తంచేశారు. పాదయాత్ర చేసి ముద్దులు పెట్టిన జగన్ నేడు బయటకు రావడానికి భయపడి చస్తున్నాడని ఎద్దేవ చేశారు. ముఖ్యమంత్రిగా కొనసాగే అర్హత జగన్‌రెడ్డికి ఉందా? మానవత్వం లేని ముఖ్యమంత్రి బటన్ నొక్కినంత మాత్రాన ఉపయోగం ఏంటి? నిన్న అనంతపురంలో కరెంటు తీగలు తెగి 6గురు అన్యాయంగా మరణించారని అన్నారు. ఉత్తరాంధ్రపై కపట ప్రేమ చూపిస్తూ ప్రాంతీయ విద్వేషాలు సృష్టిస్తున్నాన్నారు

# కుమారుని అరెస్టు

>>నికి ఊరట దొరికింది. మళ్లీ అదే కేసులో ఫోర్జరీ డాక్యుమెంట్లు కోర్టుకు సమర్పించారనే అభియోగాలపై అయ్యన్న పాత్రుడితో పాటు కుమారుడు రాజేష్‌ను సిఐడి పోలీసులు అరెస్ట్ చేయడం ఆసక్తికరంగా మారింది. గురువారం తెల్లవారు జామునే ఏలూరు, రాజమండ్రి, అమరావతి, విశాఖ ప్రాంతాల సిఐడి పోలీసులు నర్సీపట్నంలోని అయ్యన్న ఇంటి వద్దకు భారీ చేరుకున్నారు. అయ్యన్న పాత్రుడు, రాజేష్‌ను విశాఖ సిఐడి కార్యాలయానికి తరలించారు. సింహాచలం పీహెచ్‌సీలో అయ్యన్న, ఆయన కుమారులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఫోర్జరీ పత్రాలకు సంబంధించి రాజమండ్రిలో అయ్యన్న కుటుంబంపై ఫిర్యాదు అందడంతో విచారణాధికారులు అక్కడ నుంచి రెండ్రోజులుగా నర్సీపట్నంలో రెక్కీ నిర్వహించారని తెల్సింది. గురువారం పోలీసులు అయ్యన్న రాజేష్‌లను అదుపులోకి తీసుకున్నారని తెలియగానే టిడిపి నేతలు భారీఎత్తున నర్సీపట్నంలోని అయ్యన్న ఇంటి వద్దకు చేరుకున్నారు. వారి అరెస్ట్ అక్రమం అంటూ నినదించారు. తొలుత నోటీసులు అందజేసి ఆ తర్వాతే అరెస్ట్ చేశామని పోలీసులు చెబుతున్నారు. అయ్యన్నపై పలు నాన్ బెయిలబుల్ సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు.

**హైకోర్టులో విచారణ నేటికి వాయిదా**

అయ్యన్న పాత్రుడు, ఆయన కుమారులపై మధ్యంతర ఉత్తర్వు ఇచ్చేందుకు హైకోర్టు నిరాకరణ, కేసు డైరీ చూసిన తరువాతనే తగిన నిర్ణయం తీసుకుంటామని న్యాయస్థానం స్పష్టం చేసింది. విచారణను శుక్రవారానికి వాయిదా వేసింది. అయన్న, ఆయన కుమారులు రాజేష్ అరెస్ట్‌కు సంబంధించి దాఖలైన లంచ్‌మోషన్ పిటీషన్‌పై నేటి మధ్యాహ్నం హైకోర్టు విచారణను చేపట్టింది. పిటిషనరుల తరుపు న్యాయవాదులు అచ్చెన్న, రాజేష్‌ల అరెస్ట్‌పై సీఐడీ అత్యుత్సహం చూపించిందని, నిబంధనలకు విరుద్ధంగా అరెస్ట్ చేసారని కోర్టుకు తెలిపింద. ఈ అరెస్ట్‌లపై మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలని హైకోర్టును కోరారు. అయితే కేసు డైరీన పరిశీలించిన తరువాతే మధ్యంతర ఉత్తర్వులపై నిర్ణయం తీసుకుంటామని ఎపి హైకోర్టు తెలిపాంది. శుక్రవారం ఉదయం 10.30 కల్లా కేసు డైరీ తమ ముందు ఉంచాలని సిఐడి హైకోర్టు ఆదేశించింది. నిందితులపై పెట్టిన కేసులు చెల్లుబాటు కావన్నారు. ఇదంతా రాజకీయ ఉద్దేశంతోనే చేస్తున్నారని ఫిర్యాదు దారు తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. అయితే సిఐడి తరపు న్యాయవాది వాదనలు వినిపించారు. 0.02 సెంట్ల భూమిని ఆక్రమించారన్నారు. ఇందుకు తమ వద్ద ఆధారాలున్నాయన్నారు. ఎన్‌ఓసీ కుడా ఫోర్జరీ చేసారని తెలిపారు. భూమివిలువ రూ.10వేలకు పైగా ఉందన్నారు. అందుకే 41ఏ నోటీసులు ఇవ్వలేదన్నారు అరెస్ట్ సమయంలో నిబంధనలు పాటించామని కోర్టుకు తెలియజేసారు. వాదనలు విన్న న్యాయస్థానం కేసు డైరీని పూర్తి స్థాయిలో పరిశీలించిన తరువాతనే ఎన్‌ఓసీపైనా నిర్ణయం తీసుకుంటామని తెలుపుత తదుపరి విచారణను రేపటికి వాయిదా వేసింది.

## నిబంధనలను అనుసరించే అయ్యన్న, కుమారులపై కేసు

### ఎపి సిఐడి డిఐజి సునీల్ నాయక్

**విజయవాడ,నవంబరు3,ప్రభాతవార్తప్రతినిధి:** మాజీ మంత్రి అయ్యన్న పాత్రుడు ఆయన కుమారులపై నిబంధనలను అనుసరించే ఏ కేసు నమోదు చేసామని విజయవాడలో మీడియాకు ఏపీ సీఐడీ డీఐజీ సునీల్‌నాయక్ తెలిపారు. అరెస్ట్‌లు కుడా పద్ధతిగానే నిబంధనలను అనుసరించి జరిగాయన్నారు. ఈ కేసులో అయ్యన్న ఏ1గా ఆయన కుమారులు విజయ్2గా, రాజేశ్‌ఏ3గా ఎఫ్ఐఆర్‌లో చేర్చినట్లు తెలిపారు. ఎగిజకూటివ్ ఇంజినీర సంతకాన్ని ఫోర్జరీ చేసారన్నారు. ఇది సాధారణ విషయం కాదన్నారు. ఐపిసి 464, 467, 471 474, రెడ్‌విత్ 120-బి, 34 సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు ఆయన వివరించారు. ఇంటి గోడ కూల్చివేత అంశంలో ఫోర్జరీ పత్రాలు సమరి ్పంచారనే అభియోగాలపైనే గురువారం అయ్యన్నను ఆయన కుమారులపై కేసులు నమోదు చేసారన్నారు. నర్శీపట్టణంలో అయ్యన్న పాత్రుడు, ఆయన కుమారులను పోలీసులు అరెస్ట్ చేసారు. గోడ దూకి అయ్యన్న ఇంట్లోకి పోలీసులు ప్రవేశించారు. అరెస్ట్ చేసిన అనంతరం అయ్యన్నతో పాటు విజయ్, రాజేష్‌ను విశాఖపట్టణంలోని సీఐడీ కార్యాలయానికి తరలించారు. సాయంత్రం లోపు వారిని పోలీసులు కోర్టులోవారిని హాజరు పరచన్నుట్లు పోలీసులు తెలిపారు. సింహచలం పీహెచ్‌సీలో అయ్యన్న, ఆయన కుమారులకు వైద్య పరీక్షలు నిర్వహించారన్నారు. అయ్యన్న రిమాండ్‌కు విశాఖలోని విశాఖ చీఫ్ మెట్రోపాలిటిన్ కోర్టు తిరస్కరించినట్లు ఆదేశాలు ఇచ్చింది.

**రిషికొండ తవ్వకాలపై పర్యావరణ నివేదిక ఇవ్వాలని హైకోర్టు ఆదేశం**

రిషికొండలో ఏమీ జరుగుతుందనే అంశంపై సర్వే చేసి నివేదికను ఇవ్వాలని కేంద్ర పర్యావరణ అటవీశాఖల అధికారుల బృందాన్ని ఏపీ హైకోర్టు ఆదేశించింది. ఈ కేసుపై విచారణను డిసంబరు 14కు వాయిదా వేసింది. రుషికొండపై సర్వేను జరపాలని అనుమతికి మించి ఎంత మేర తవ్వకాలు జరిపారో వివరాలు సేకరించాలని హైకోర్టు కోరింది. ఎంత మేర భవనాలు జరపాలని ఆదేశించింది. సర్వే చేసిన నివేదికను డిసెంబరు14లోపు హైకోర్టుకు సమర్పించాలని కోరింది.

**రిమాండ్ తిరస్కరించిన మేజిస్ట్రేట్ కోర్టు**

**విశాఖపట్నం:** మాజీ మంత్రి అయ్యన్న పాత్రుడికి న్యాయస్థానంలో ఊరట లభించింది. ఎన్‌వోపి ఫోర్జరీ చేశారనే అభియోగాలతో గురువారం తెల్లవారు జామున సిఐడి అధికారులు ఆయన ఇంట్లో అరెస్ట్ చేశారు. అయ్యన్నతో పాటు ఆయన కుమారుడు చింతకాయల రాజేష్‌ను కూడా అరెస్ట్ చేశారు. అరెస్ట్ చేసిన సిఐడి పోలీసులు విశాఖ చీఫ్ మెట్రోపాలిటిన్ మెజిస్ట్రేట్ కోర్టులో హాజరుపర్చారు. నిబంధనలకు విరుద్ధంగా అయ్యన్నను అరెస్ట్ చేశారని ఆయన తరపు న్యాయవాదులు వాదనలు వినిపించారు. ఇరువైపులా వాదనలు విన్న న్యాయమూర్తి అయ్యన్న రిమాండ్‌ను తిరస్కరించారు. ఈ కేసులో 467 సెక్షన్ వర్తించలేదని స్పష్టం చేసిన న్యాయస్థానం, 41ఏ నోటీసు ఇచ్చి తదుపరి చర్యలు తీసుకోవచ్చని ఆదేశించింది. అయ్యన్నకి బెయిలు మంజూరు చేయడంతో టీడీపీ వర్గాలు సంబరాలు జరుపుకుంటున్నాయి.

## వారం - వర్జ్యం

**4-11-2022 శుక్రవారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం,
కార్తిక మాసం, శుక్ల పక్షం, కార్తి స్వాతి
ఏకాదశి సా.06-31; పూర్వాభాద్ర రా.01-18
వర్జ్యం ఉ.08-28 ల 9-59
రా.కా.ఉ.10-30-12.00
యమగండం మ.3-00 ల 4-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
మ.12-24 ల 1-12 వ

## వార్తాఫలం

**మేషం:** వ్యతిరేకతలు ఎదురైనా ముఖ్యమైన పనులు పూర్తి చేస్తారు. వాహన యోగం.

**వృషభం:** విద్యార్థులకు విదేశీయాన యోగం. బ్యాంకు రుణాలు మంజూరు.

**మిథునం:** సాహస నిర్ణయాలు అమలు. దేశాంతర ప్రయాణం చేస్తారు.

**కర్కాటకం:** విందు-వినోదాల్లో పాల్గొంటారు. విలువైన వస్తువులు కొనుగోలు.

**సింహం:** ఆరోగ్య సలహాలు-సూచనలు పాటించండి. వ్యాపారులకు పోటీ అధికం.

**కన్య:** భూ తగాదాలు మరింత తీవ్రమవుతాయి. సేవా కార్యక్రమాల్లో పాల్గొంటారు.

**తుల:** వృత్తి విద్యా కోర్సుల్లో చేరతారు. కోర్టు వ్యవహారాలు వాయిదా పడే అవకాశం.

**వృశ్చికం:** ఎదురు చూస్తున్న శుభ సమాచారం అందుకుంటారు. రుణాలు మంజూరు.

**ధనుస్సు:** శుభ కార్యాల్లో పాల్గొంటారు. సామాన్య ధన లాభ సూచనలున్నాయి.

**మకరం:** ముఖ్యమైన నిర్ణయాలు అమలు. శ్రమకు తగిన ప్రతిఫలం లభిస్తుంది.

**కుంభం:** స్థిరాస్తి కలిసొస్తుంది. వృథా కాలక్షేపం చేస్తారు. వాహన యోగం.

**మీనం:** అదనపు ఆదాయ మార్గాలు లభిస్తాయి. బాల్య మిత్రులను కలుసుకుంటారు.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

## కరోనా సమాచారం

**ప్రపంచంలో**

మొత్తం బాధితులు 63.66కోట్లు
మరణాలు-65.99 లక్షలు

**దేశంలో**

తాజా కేసులు - 1316
మరణాలు - 4

**తెలంగాణలో**

తాజా కేసులు- 66
మృతులు -0

### SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:03/11/22

DAY - SINGAM SERIES Dr No:159
1st Prize Rs.100000/- 135368
2nd Prize Rs.7000/- 33099
3rd Prize Rs.3500/-
11703 27173 47780 63970 71570
72566 79976 83661 88946 91485
4th Prize Rs.200/-
0096 0164 1227 3905 6682 7142 7755
7912 9054 9619
5th Prize Rs.100/-
0003 1472 2216 2779 2886 3512 3576
3878 7592 7695
6th Prize Rs.50/-
0219 1454 3169 4092 5275 7479 9387
0295 1666 3216 4191 5277 7674 9424
0301 1745 3284 4193 5343 7850 9498
0347 1994 3387 4278 5389 7913 9589
0489 2133 3453 4295 5574 7929 9617
0539 2223 3481 4384 5726 7967 9634
0567 2360 3506 4527 5957 8158 9751
0595 2591 3539 4726 6299 8159 9754
0652 2612 3587 4759 6387 8510 9835
0667 2692 3777 4770 6544 8520 9935
0765 2767 3805 4907 6670 8783
0927 2830 3836 4959 6973 9022
0932 2909 3849 5062 7148 9138
0984 3068 3937 5148 7182 9198
1027 3117 3948 5257 7231 9266

DAY - KUIL SERIES Dr No:159
1st Prize Rs.100000/- 761923
2nd Prize Rs.7000/- 11259
3rd Prize Rs.3500/-
04048 07853 13812 23443 30770
33356 37973 70116 73063 88661
4th Prize Rs.200/-
0040 0848 1198 2743 5097 5122 6174
6322 7051 8992
5th Prize Rs.100/-
0705 1308 3448 3575 3718 5060 7329
7532 8078 9890
6th Prize Rs.50/-
0121 1261 2702 4353 6397 7913 9648
0186 1418 2714 4364 6450 8074 9656
0231 1546 2847 4504 6546 8182 9704
0280 1645 3002 4948 6558 8336 9759
0315 1942 3042 4980 6680 8385 9830
0327 1944 3132 5059 7109 8409 9873
0329 2145 3153 5075 7125 8412 9915
0495 2165 3324 5096 7135 8494 9927
0688 2256 3461 5118 7208 8821 9946
0735 2301 3491 5153 7435 8945 9981
0912 2352 3794 5186 7504 9094
0922 2474 3954 5233 7522 9109
0951 2548 4038 5879 7671 9238
1062 2652 4055 6244 7818 9263
1095 2663 4095 6306 7870 9279

### ROSA DEER PLATINUM THURSDAY
DrawDate on:03/11/22

DAY - ROSA SERIES Dr No:159
1st Prize Rs.100000/- 959986
2nd Prize Rs.7000/- 03498
3rd Prize Rs.3500/-
02706 09674 21338 27256 46290
47155 55106 62456 77002 96664
4th Prize Rs.200/-
0075 0231 1000 1595 2164 2452 2521
5433 6018 6623
5th Prize Rs.100/-
0707 1434 2055 2676 4685 5492 6651
8720 8870 9202
6th Prize Rs.50/-
0093 1399 3540 4859 6431 7793 9243
0191 1423 3572 4986 6479 7886 9288
0192 1634 3636 5218 6544 7890 9303
0523 1657 3752 5219 6596 7907 9314
0603 1814 3756 5262 6598 8089 9324
0610 1875 3865 5290 6776 8181 9343
0656 1928 3867 5322 6926 8311 9444
0671 2259 3901 5372 6993 8612 9559
0795 2352 4231 5459 7064 8617 9737
0868 2607 4280 5674 7321 8635 9830
0931 2723 4417 5744 7373 8652
0962 3232 4474 6122 7467 8663
1158 3274 4563 6156 7491 8744
1326 3508 4633 6183 7500 8754
1387 3531 4667 6217 7722 9017

DAY - DEER SERIES Dr No:159
1st Prize Rs.100000/- 687149
2nd Prize Rs.7000/- 86632
3rd Prize Rs.3500/-
43664 53383 53980 59278 69698
82272 84899 92639 95799 96955
4th Prize Rs.200/-
0718 2370 2656 2768 2846 5792 5823
5862 6436 9833
5th Prize Rs.100/-
1176 2690 3558 4180 4257 4485 5836
6735 8233 9731
6th Prize Rs.50/-
0103 2034 3239 5040 6868 8126 9234
0202 2073 3288 5265 7073 8130 9251
0274 2081 3291 5387 7156 8317 9345
0330 2124 3338 5542 7183 8420 9444
0337 2222 3465 5544 7185 8720 9550
0495 2361 3540 5612 7202 8731 9584
0630 2492 3684 5654 7257 8776 9653
0703 2665 3737 5854 7528 8813 9738
0892 2681 3748 5935 7575 8837 9822
1260 2770 3978 6132 7736 8961 9948
1345 2836 3989 6161 7742 8978
1422 2869 4075 6212 7962 9038
1470 2937 4778 6279 7997 9101
1726 2982 4965 6808 8011 9194
1897 3046 4976 6832 8092 9202

### THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:03/11/22

DAY - THANGAM SERIES Dr No:159
1st Prize Rs.100000/- 383873
2nd Prize Rs.7000/- 33830
3rd Prize Rs.3500/-
05267 09168 10361 24497 43470
44184 56340 65426 76956 89270
4th Prize Rs.200/-
1426 2012 2355 3202 3465 4118 4527
4882 8366 9628
5th Prize Rs.100/-
0145 0489 2496 3905 5518 8742 8929
9093 9278 9377
6th Prize Rs.50/-
0107 1093 2471 3797 5689 7294 9572
0194 1248 2604 3845 5799 7402 9636
0287 1394 2876 3890 5871 7447 9640
0299 1447 3070 4193 6055 7698 9666
0358 1670 3104 4200 6152 7830 9679
0478 1723 3130 4443 6299 8031 9731
0590 1732 3143 4525 6436 8371 9742
0592 1846 3159 4669 6515 8464 9809
0605 1924 3232 4707 6626 8826 9918
0676 1943 3291 4743 6670 9026 9929
0705 2113 3332 4762 6762 9299
0965 2164 3368 4922 7030 9369
1054 2190 3524 5308 7042 9399
1061 2323 3774 5408 7195 9530
1068 2396 3779 5622 7242 9531

DAY - VAIRAM SERIES Dr No:18
1st Prize Rs.50000/- 449735
2nd Prize Rs.7000/- 71661
3rd Prize Rs.3500/-
01956 14267 21159 22997 44852
59901 87268 92174 97351 99057
4th Prize Rs.200/-
0201 1868 2920 3660 5190 5669 6235
7197 8431 9919
5th Prize Rs.100/-
0216 1380 3718 4339 4458 4523 6199
6200 8724 9982
6th Prize Rs.50/-
0029 1491 3338 4847 6267 7654 9070
0068 1512 3506 4854 6342 7691 9161
0157 1809 3517 4928 6478 7836 9175
0205 1885 3583 5041 6508 7925 9204
0390 2256 3710 5160 6645 8030 9255
0408 2294 3729 5266 6777 8089 9618
0704 2337 3832 5406 6892 8115 9688
0842 2383 3964 5439 6960 8322 9691
0875 2644 4198 5512 7291 8510 9745
0974 2899 4309 5583 7349 8520 9862
1071 2991 4433 5714 7357 8599
1129 3083 4551 5844 7452 8614
1135 3105 4660 5933 7488 8894
1161 3200 4664 6126 7573 8905
1431 3225 4837 6158 7595 9045

### NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:03/11/22

DAY - NALLANERAM SERIES Dr No:159
1st Prize Rs.50000/- 186172
2nd Prize Rs.7000/- 21682
3rd Prize Rs.3500/-
12915 16696 24697 39086 45023
51116 52671 57873 88128 95703
4th Prize Rs.200/-
0277 0390 0583 1456 3935 6639 7111
8803 8878 9175
5th Prize Rs.100/-
0051 0653 0850 1759 2466 4326 4988
8024 8182 8608
6th Prize Rs.50/-
0017 0963 2895 4486 6203 7279 8982
0095 0976 3008 4681 6300 7424 9034
0099 1093 3239 4709 6425 7548 9106
0103 1109 3302 4736 6641 7694 9332
0105 1137 3365 4846 6740 7831 9397
0117 1268 3636 5009 6827 7837 9471
0150 1423 3920 5019 6936 7893 9618
0412 1693 3951 5132 6938 8005 9802
0446 1716 4024 5238 7014 8169 9949
0635 1825 4025 5282 7042 8277 9999
0643 2003 4050 5522 7090 8363
0673 2126 4155 5658 7121 8365
0689 2305 4264 5944 7137 8373
0825 2644 4307 5987 7169 8690
0863 2689 4404 6161 7256 8888

DAY - MANI SERIES Dr No:18
1st Prize Rs.50000/- 827530
2nd Prize Rs.7000/- 42304
3rd Prize Rs.3500/-
00515 05896 11287 14606 27498
30611 35490 57234 78785 81888
4th Prize Rs.200/-
0618 0629 1652 1904 2055 3009 5546
6933 9677 9813
5th Prize Rs.100/-
0141 0749 0790 1003 4084 5396 7206
8210 8503 9567
6th Prize Rs.50/-
0045 1358 2784 4985 6167 7428 9047
0134 1455 3060 4996 6230 7647 9061
0173 1516 3117 5367 6234 7895 9182
0210 1553 3570 5565 6235 7998 9207
0270 1592 3824 5638 6256 8011 9436
0278 1623 4212 5745 6258 8264 9476
0305 1665 4364 5751 6370 8445 9553
0396 1955 4421 5771 6383 8541 9713
0461 1971 4556 5836 6398 8667 9757
0662 1993 4557 5881 6445 8734 9809
0665 2392 4570 5891 6461 8766
0869 2394 4582 5924 6554 8830
0921 2496 4651 5989 6988 8854
0973 2518 4746 6027 7220 9004
1210 2745 4864 6155 7243 9005

### KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:03/11/22

DAY - KUMARAN SERIES Dr No:159
1st Prize Rs.50000/- 523207
2nd Prize Rs.7000/- 75809
3rd Prize Rs.3500/-
31489 34881 38912 40518 42637
46996 47883 49383 58166 79430
4th Prize Rs.200/-
0163 2154 3555 4613 4801 5196 8127
8417 9558 9593
5th Prize Rs.100/-
2452 2453 2780 3587 3714 5661 7740
8315 8630 8682
6th Prize Rs.50/-
0165 1505 2866 4746 5698 7336 8989
0223 1821 2874 4795 5977 7341 9150
0528 1832 2940 4973 6015 7533 9161
0691 1900 3264 4975 6033 7646 9247
0697 1979 3284 4978 6143 7802 9500
0871 1996 3459 5050 6466 7816 9642
0936 2272 3578 5061 6503 7825 9690
0956 2391 3698 5158 6550 7873 9853
0971 2406 3707 5290 6563 8194 9896
0980 2454 3755 5438 6636 8445 9980
1040 2499 3806 5605 6803 8643
1168 2538 4072 5627 6944 8713
1257 2623 4360 5670 6952 8744
1294 2740 4472 5672 7007 8918
1445 2855 4488 5693 7043 8971

DAY - VISHNU SERIES Dr No:159
1st Prize Rs.50000/- 632929
2nd Prize Rs.7000/- 43705
3rd Prize Rs.3500/-
11384 12665 26762 40006 47399
53086 67483 74571 87450 91782
4th Prize Rs.200/-
1787 1996 2010 2115 2799 4475 5261
6534 7346 9661
5th Prize Rs.100/-
0209 2632 3170 4296 4616 5719 5893
5948 6175 9096
6th Prize Rs.50/-
0046 1208 2335 3027 5301 7011 9309
0067 1366 2337 3458 5390 7095 9500
0252 1459 2350 3653 5765 7132 9519
0291 1473 2356 4000 5854 7647 9535
0389 1554 2546 4095 5938 7672 9679
0542 1596 2548 4123 5988 8169 9740
0691 1689 2611 4235 6167 8408 9813
0713 1764 2617 4403 6204 8412 9887
0835 1978 2661 4482 6273 8466 9891
0841 2006 2667 4549 6316 8549 9950
1044 2063 2747 4878 6562 8640
1075 2145 2780 5099 6586 8676
1077 2146 2851 5154 6744 8911
1109 2174 2914 5196 6758 9068
1154 2238 3021 5271 6797 9105

### SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:03/11/22

SWARNALAXMI SERIES Dr No:159
1st Prize Rs.50000/- 237634
2nd Prize Rs.7000/- 61504
3rd Prize Rs.3500/-
15361 26108 26817 37213 48607
59623 72739 83234 83802 94643
4th Prize Rs.200/-
0204 1153 2033 2307 2886 3082 5034
6276 8101 8372
5th Prize Rs.100/-
0376 1344 3242 3470 4225 5985 6143
6476 6758 7043
6th Prize Rs.50/-
0023 1537 3556 4867 6252 7367 9343
0129 1836 3635 4911 6413 7502 9413
0331 1934 3659 5198 6482 7592 9435
0371 1945 3726 5224 6518 7670 9452
0417 1947 3752 5448 6568 7768 9481
0595 2245 3985 5485 6600 8044 9663
0657 2324 3986 5632 6605 8134 9679
0965 2375 4045 5645 6719 8240 9707
1097 2567 4169 5650 6733 8335 9778
1150 2579 4298 5844 6833 8361 9862
1173 2686 4307 6016 6872 8525
1193 2797 4592 6069 7194 8541
1419 2818 4669 6145 7196 8624
1523 3260 4689 6207 7347 9286
1533 3369 4744 6224 7355 9309

DAY - LION SERIES Dr No:18
1st Prize Rs.50000/- 836161
2nd Prize Rs.7000/- 69957
3rd Prize Rs.3500/-
14556 25506 36913 47447 58953
69230 71618 82689 93217 93535
4th Prize Rs.200/-
1719 3128 4124 4209 4285 4358 5718
6394 8272 9433
5th Prize Rs.100/-
1580 3751 3891 4739 4946 5885 7090
7197 8049 9773
6th Prize Rs.50/-
0045 1260 3161 4724 6385 7718 9164
0100 1416 3176 4795 6401 7733 9202
0139 1781 3192 4817 6581 7831 9253
0293 2017 3419 5026 6646 8106 9280
0331 2076 3489 5146 6653 8188 9463
0379 2368 3507 5349 6703 8287 9548
0427 2496 3690 5440 6845 8580 9587
0472 2504 3702 5519 6903 8647 9719
0660 2681 3749 5589 6908 8737 9834
1020 2881 3778 6212 6965 8738 9915
1030 2916 4008 6236 7062 8781
1121 2971 4060 6249 7102 8815
1172 3025 4098 6258 7152 8882
1174 3044 4173 6274 7482 8907
1216 3074 4193 6286 7625 8922

# తెలుగు వారికి ఇంగ్లీషు రావాలన్నదే ప్రభుత్వ లక్ష్యం



అధికార భాష సంఘం అధ్యక్షుడిగా నియామక పత్రాన్ని అందిస్తున్న స్పెషల్ సిఎస్ రజిత్ భార్గవ్

## ఇంగ్లీషు భాషపై పట్టుసాధిస్తేనే అభివృద్ధి

### అధికార భాషా సంఘం అధ్యక్షుడు విజయ్ బాబు

**సచివాలయం, నవంబరు 3, ప్రభాతవార్త:** తెలగువారికి ఇంగ్లీషు రావాలన్నదే ఎపి ప్రభుత్వ లక్ష్యమని ఆంగ్లంపై పట్టుసాధింనప్పుడే అభివృద్ధి సాధ్యపడుతుందని అధికార భాషా సంఘం అధ్యక్షుడు విజయ్ బాబు తెలిపారు. గురువారం సచివాలయం పబ్లిసిటీ సెల్‌లో స్పెషల్ సీఎస్ రజిత్ భార్గవ్ అధ్యక్షతన అధికార భాషా సంఘం అధ్యక్షుడిగా విజయ్ బాబుకు ధృవీకరణ పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా విలేకరులతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇంగ్లీషు మీడియం విద్యను ప్రవేశ పెట్టడం ద్వారా ప్రపంచ స్థాయిలో తెలుగువారి కీర్తి ప్రతిష్ఠతలు ఇనుమడింఒబడతాయన్నారు. భావితరాలకు ఉభయ భాషా ప్రావీణ్యులుగా తీర్చిదిద్ది జీవనాభివృద్ధికి అవసరమైన ఇంగ్లీషు మాధ్యమంపై పట్టుసాధించడమే విద్యార్థుల లక్ష్యంగా ఏపీలో బీజం పడుతుందన్నారు.

గ్రామీణ విద్యార్థులకు ఇంగ్లీషు మాధ్యమం వస్తేనే భవిష్యత్తులో అన్ని సాంకేతిక నైపుణ్యాలను అందిపుచ్చుకునే అవకాశం ఉందని తెలిపారు. తెలుగు భాష పుస్తకాలకు, పత్రికలకే పరిమితమైందని దీనిని ప్రపంచీకరించడమే ధ్యేయంగా పనిచేస్తామని తెలిపారు. న్యాయ స్థానాల్లో తెలుగులో వాదనాలు వినిపించాలన్న లక్ష్యాలను అమలు చేసేందుకు చర్యలు చేపడతామని, రెవెన్యూ భాషలోనూ సరళీకృతం చేస్తామన్నారు.

**సరైన వ్యక్తికి పదవి లభించడం ఆనందంగా ఉంది: తెలుగు అకాడమీ ఛైర్మన్ లక్ష్మీ పార్వతి**

మాతృ భాషపై గత మూడు సంవత్సరాలుగా ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలకు అర్థం లేదని తెలుగు అకాడమీ ఛైర్మన్ నందమూరి లక్ష్మీ పార్వతి అన్నారు. అధికార భాషా సంఘం అధ్యక్షుడిగా విజయ్‌బాబు నియామకం సిఎం జగన్ పరిపాలనకు అద్దం పడుతుందన్నారు. గత ప్రభుత్వంలో 30 వేల గ్రామీణ పాఠశాలలు మూత పడ్డాయని అప్పుడు తెలుగుపై ప్రేమఏమైందని టిడిపి నేతలను తప్పుపట్టారు. తెలుగు భాషను అంతమొందించడమే లక్ష్యంగా వారు పనిచేశారని భాషా మూలాలు తెలియకపోవడం వలనే ప్రభుత్వంపై అభ్యంతరాలు తెలుపుతున్నారని వాడుక భాషలో ఇమిడి ఉన్న ఇంగ్లీషు అవసరాన్ని ముఖ్యమంత్రి గుర్తించారని తెలుగుదనాన్ని అధికార భాషా సంఘం అధ్యక్షుడు విజయ్‌బాబు ఆధ్వర్యంలో మరింత ముందుకు వెళుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.


అనుబంధ ఆలయాలను పరిశీలిస్తున్న చైర్మెన్,అర్చకులు

# 12 అనుబంధ ఆలయాల కుంభాభిషేకానికి సన్నాహాలు

**శ్రీకాళహస్తి,నవంబరు 3 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రానికి అనుబంధంగా ఉన్న ఆలయాల అనుబంధ ఆలయాలకు కుంభాభిషేకం నిర్వహించుటకు సన్నాహాలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో గురువారం ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఆలయ ప్రధానార్చకులు డాక్టర్ స్వామినాథన్ గురుకుల్, ఉప ప్రధానార్చకులు సంబంధం గురుకుల్,ఇంజనీరింగ్ అధికారులతో కలసి క్షేత్ర స్థాయిలో దేవాలయాలను పరిశీలించారు.ఈ నేపథ్యంలో 12 దేవాలయాలకు దశల వారిగా మహా కుంబాభిషేకాలు నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు. గురువారం చల్లేశ్వరస్వామి ఆలయం, అర్థనారీశ్వరాలయం, చక్రేశ్వరస్వామి ఆలయాలను పరిశీలించారు. ఇక్కడ చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, ఆలయాల పరిస్థితి, చేపట్టాల్సిన మరమ్మత్తులు, ఆలయాల్లో మూలవిరాట్టుల పరిస్థితి, ఇక్కడ పూజా విధానాలను పరిశీలించారు. గురువారం పరిశీలించిన ఆలయాల్లో అర్థనారీశ్వరాలయంలో వెలసిన స్వామి స్వయంభువు కాబట్టి ఇక్కడ బాలాలయ స్థాపన అవసం లేదని సరాసరి కుంబభిషేకం జరుపువచ్చునని అర్చకులు అభిప్రాయపడ్డారు. ఇక్కడి ఆలయానికి అనుబంధంగా ఉన్న ఆలయాలకు పురాణ ప్రసిది ఉందని పూర్వం ఇది అడవులని ఇక్కడ సాధువులు,మునులు తపస్సులు చేసుకొనుటకు ఆలయాలను నిర్మించుకున్నట్లు స్థల పురాణం ద్వారా తెలుస్తుందన్నారు. కైలాసగిరుల్లో వెలసిన ఒక్కొక్క ఆలయానికి ఒక్కొక్క ప్రాశస్త్యం ఉందన్నారు.రాబోవు రోజుల్లో వీటి ప్రాశస్త్యం,మహిమలను భావి తరాలకు తెలియజేయుటకు మహాకుంబాభిషేకాలు నిర్వహించుటకు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. 12 సంవత్సరాలకొక మారు ఆలయాలకు మహా కుంబాభిషేకం నిర్వహించాల్సి ఉండగా ఎందుకో ఆలయ పాలకులు, అధికారులు పట్టించు కోలేదన్నారు.

ఈ నేపథ్యంలో శ్రీకాళహస్తీశ్వరాల యానికి అనుబంధంగా 12 ఆలయాలకు మహా కుంబాభిషేకం నిర్వహించాల్సి ఉందన్నారు. ప్రస్తుతం నాలుగు ఆలయాలకు మహాకుంబాభిషేకం నిర్వహించే విధంగా ప్రణాళిక రూపకల్పన చేసామన్నారు. ఈ దివ్యక్షేత్రం ప్రాశస్త్యం దేశ నలు దిశల వ్యాపింపజేయుటకు ధర్మకర్తల మండలి, స్థానిక శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి కృషి చేస్తున్నారన్నారు.ఈ పరిశీలనల్లో చైర్మెన్ అంజూరు శ్రీనివాసులు, ఆలయ డిఇఇ శ్రీనివాసులు రెడ్డి, ఎఇఇ శోభారాణి,వర్క్ ఇన్స్‌పెక్టర్ సూర్య ప్రసాద్, స్థపతికుమార్, ఆలయ ఆర్చకులు చంద్రశేఖరశర్మ, భద్రయ్య, గోపి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## ఎస్ఆర్ఎం యూనివర్శిటీలో ఇస్రో అభివృద్ధి ప్రదర్శన

### పాల్గొన్న రాష్ట్ర గవర్నర్

**శ్రీహరికోట (తడ), నవంబరు 3 ప్రభాతవార్త:** అంతరిక్ష పరిజ్ఞానాన్ని అందరికీ అందించడంలో భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ఎప్పుడూ ముందుంటోంది. సతీష్‌ధవన్ స్పేస్ సెంటర్ షార్ శాస్త్రవేత్తలు ఎప్పటికప్పుడు తమ అభివృద్ధిని ప్రజల ముందు చాటుతున్నారు. ఇందులో భాగంగా ప్రముఖ ఎస్ఆర్ఎం యూనివర్శిటీ వారు గుంటూరులో గురువారం ఏర్పాటు చేసిన ఇస్రో ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. రాష్ట్ర గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని ఇస్రో శాస్త్రవేత్తలు రూపొందించిన 70 అభివృద్ధి నమూనాలను తిలకించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పెద్దసంఖ్యలో హాజరై బారులుతీరారు. షార్ శాస్త్రవేత్త, ఎంఎస్‌ఏ గ్రూప్ డైరెక్టర్ గోపీకృష్ణతో పాటు పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# బంగారుతాపడంపై వీడని సందిగ్ధత!

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** కలియుగవైకుంఠం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి కొలువైన ఆనంద నిలయంతో బాటు మహద్వారం- బంగారువాకిలి ,గోపురం బంగారుతాపడం పనులు మొదలుపెట్టే విషయంపై సందిగ్ధత వీడటం లేదు. బంగారు దేవునికి సంబంధించిన ఆనందనిలయం, ఆలయ మహద్వారం తలుపులు, గోపురం కొంత పేలవంగా కనిపిస్తుండటంతో బంగారు తాపడం పనులు చేపట్టాలని కొన్ని మాసాల క్రిందట పాలకమండలి పెద్దలు నిర్ణయించారు. ఆగమపండితుల సలహాలు, సూచనల మేరకు ఈ పనులు ప్రారంభించాలని చర్చించారు. అయితే అటు

ఆలయ మహద్వారం-బంగారువాకిలి ,గోపురం బంగారుతాపడం చేయాల్సిన పనులు, ఇటు దేవ దేవుడు తిరుమలేశుడు కొలువైన ఆనందనిలయం బంగారుతాపడం పనులపై టిటిడి అధికారులు అయోమయంలో ఉన్నారు. రెండునెలల క్రిందట సుమారు వందకిలోల బంగారుతో ఆనందనిలయం బంగారుతాపడం చేసేందుకు తీర్మానించారు. తాపడం పనులు చేపట్టే ముందు బాలాలయం ఏర్పాటు తప్పనిసరి. దాదాపు ఆరునెలలు ఈ పనులు చేసేందుకు సమయం పడుతుందనేది అంచనా. ఆధునిక సాంకేతికతను వినియోగించినా పట్టే అన్ని నెలల్లో బాలాలయం నిర్వహించి శ్రీవారి దర్శనాలను నిలుపుదలచేయడం ఆషామాషీ కాదు. పైగా ఆగమంప్రకారం బాలాలయం చేపట్టకుండా ఆనందనిలయంపైకి ఎక్కడం విరుద్దం కూడా . ఈ నేపథ్యంలో ఆనందనిలయం బంగారుతాపడం ఎలా చేయాలనేది టిటిడి ఆలోచనలో పడింది.



ఆనందనిలయానికి ఉన్న బంగారురేకులను తొలగించి మళ్లీ అమర్చాల్సి ఉంటుందని ఒక విషయమైతే, ఉన్న రేకులపై ఆధునిక పరికరాలతో బంగారుపూత పూయడం కోసం సాధ్యాసాధ్యాలను పరిశీలించడం మరో అంశం, ఆగమ సలహామండలి నిర్ణయం మేరకు ఇవన్నీ జరగాల్సి ఉంది. 1958లో 12వేలతులాల బంగారంతో తిరిగి బంగారు రేకులను అమర్చారు. ఆ తరువాత ఇప్పుడు బంగారుతాపడం పనులు చేపట్టేందుకు టిటిడి నిర్ణయించింది. అయితే ఇప్పటికే మరోవైపు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో ద్వారాలు బంగారుతాపడం మయం చేయాల్సిన పనులు ఎప్పుడు ప్రారంభమవుతాయనేది భక్తుల్లో వినిపిస్తున్న ప్రశ్నలు. దాదాపు పది నెలలక్రిందట ఫిబ్రవరి 17న పాలకమండలి తీర్మానం చేసినా ఈ పనులు ప్రారంభానికి శ్రీకారంచుట్టలేదు. అవసరమైన బంగారు కూడా శ్రీవారి ఖజానాలో నిల్వఉన్న

### అంతా అయోమయమే

బంగారుతో చేయించాలా లేక దాతల సహకారం కోరనున్నారా అనేది తుదిదశకు చేరుకోలేదు. శ్రీవారి ఆలయంలో మహద్వారం నుంచి బంగారువాకిలి, గోపురం బంగారుతాపడం చేయాలని టిటిడి పాలకమండలి నిర్ణయం తీసుకుంది. ఈ పనులు వైఖానస ఆగమోక్తంగానే చేపట్టేందుకు కూడా పాలకమండలి నిర్ణయించింది. ప్రధానమైన మహద్వారం ప్రవేశం నుంచి వెండివాకిలి, బంగారువాకిలి, ఆలయ గోపురాలు ముఖ్యమైనవి, ఇందులో మహద్వారం గడపలకు, తలుపులు ఎప్పుడో కొన్ని దశాబ్దాల క్రిందట బంగారుతాపడం చేశారు. దీంతో ఇప్పుడు ఇవి చూడటానికి కొంత పేలవంగా కనిపిస్తున్నాయి. అలాగే మూలవిరాట్టు శ్రీవారు కొలువైఉన్న బంగారువాకిలిని కూడా స్వర్ణమయం చేయాలని టిటిడి నిర్ణయం తీసుకుంది. అలాగే గతజులై 11న జరిగిన టిటిడి పాలకమండలి సమావేశంలో శ్రీవారి ఆలయానికి ఎదురుగాఉన్న బేడి ఆంజనేయస్వామి ఆలయంలో మూలవిరాట్టుకు రాగి కవచాలను బంగారుతాపడం చేయాలని నిర్ణయించింది. ఇందుకు 18.75కోట్ల రూపాయలు నిధులు విడుదల చేసింది. అయితే ఈ పనులన్నీ ఇటీవల ముగిసిన బ్రహ్మోత్సవాలకు సిద్ధం కాకపోయినా రానున్న నూతన ఆంగ్లసంవత్సరంలో అయినా శ్రీకారం పడుతుందనేది భక్తుల్లో సంశయం. ఈ బంగారుతాపడం పనులు మొదలై పూర్తయితే ఏడుకొండల్లో వెంకన్న ఆలయం మరింద తేజోవంతంగా విరాజిల్లనుంది.


చల్లా భగీరథరెడ్డి భౌతికకాయానికి నివాళులర్పిస్తున్న సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

# ఎమ్మెల్సీ చల్లా భగీరథరెడ్డికి సిఎం జగన్ ఘననివాళి

## కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పిన సిఎం

**బనగానపల్లె,నవంబరు3,ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ శాసన మండలి సభ్యులు చల్లా భగీరథరెడ్డి తీవ్ర అనారోగ్యంతో బుధవారం కన్నుమూశారు. ఆయన భౌతికకాయానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి గురువారం ఘనంగా నివాళులర్పించారు. తాడేపల్లినుంచి కర్నూలు ఎయిర్ పోర్ట్‌కు విమానంలోవచ్చి అక్కడి నుంచి హెలికాప్టర్ ద్వారా మధ్యాహ్నం 3.45గంటలకు అవుకుకు చేరుకున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డి నేరుగా దివంగత చల్లా భగీరథరెడ్డి పార్థివదేహం ఉన్నచల్లా కాంపౌండ్‌కు చేరుకుని భౌతికకాయంపై పుష్ప గుచ్ఛంఉంచి అంజలి ఘటించారు.అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు.పార్టీ అభివృద్ధి కోసం ఎంతో తపనపడే ఒక క్రమశిక్షణ గల సైనికుడిలాగా తన సోదరుడు లాంటి చల్లా భగీరథరెడ్డి మరణం తనను ఎంతో కలిచివేసిందనిఆయన కుటుంబసభ్యులతో అన్నారు. తాను ఒక కుటుంబ సభ్యుడిలాగా చల్లా కుటుంబానికి అన్నివిధాలా అండదండగా ఉంటానని సీఎం జగన్ వారికి హామీ ఇచ్చారు.అలాగే ఆర్థిక శాఖ మంత్రి బుగ్గనరాజేంద్రనాథ్‌రెడ్డి, బనగానపల్లె నియోజకవర్గ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి,పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి,కర్నూలు ఎమ్మెల్యే హాఫీజ్‌ఖాన్,పత్తికొండ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి, ఆళ్లగడ్డ ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్రనాథరెడ్డి, నంద్యాల ఎమ్మెల్యే శిల్పారవిచంద్ర కిశోర్‌రెడ్డి, జిల్లా పరిషత్‌చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి,తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి, నంద్యాల మున్సిపల్ చైర్మన్ మాబున్నీసాలు ఎమ్మెల్సీ చల్లా భగీరథరెడ్డి భౌతికకాయానికి నివాళులర్పించారు.



## రేపు డయల్ యువర్ 'టిటిడి ఇఓ'

**తిరుమల,నవంబరు 3 ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలకు వచ్చిన భక్తులకు వెంకన్న దర్శనంలో గానీ, వసతి కల్పనలో ఎదురైన అనుభవాలు, ఇబ్బందులు, తమతమ సూచనలు,సలహాలు తెలిపేందుకు (రేపు) శనివారం తిరుమలలో "డయల్ యువర్ ఇఓ"కార్యక్రమం జరగనుంది. దేశవిదేశాల్లోని భక్తులు తమతమ ఫిర్యాదులు, సూచనలను ఉదయం 9నుంచి 10గంటల వరకు 0877-2263261 నంబర్లకు ఫోన్‌ద్వారా నేరుగా టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డితో మాట్లాడే అవకాశం కలుగుతుంది.

# దేశ సమగ్రత కోసం ప్రతీ ఒక్కరూ అంకితభావంతో పనిచేయాలి

## కంచికామకోటి పీఠాధిపతి జగద్గురు శంకర విజయేంద్ర సరస్వతి

**అంబాజీపేట, నవంబరు 3, ప్రభాతవార్త:** దేశ సమగ్రత కోసం ప్రతీ ఒక్కరూ అంకితభావంతో పనిచేయాలని,గ్రామీణ ప్రాంతాలనుండి ఎంతో ప్రతిభ కల్గిన వ్యక్తులు జాతీయస్థాయికి ఎదిగారని,దీనికి ప్రత్యక్ష ఉదాహరణగా మాజీ రాష్ట్రపతి డాక్టర్ అబ్దుల్‌కలాంను తీసుకోవాలని,అట్టడుగు స్థాయి నుండి దేశ రాష్ట్రపతి స్థాయికి ఎదిగి 'మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా'గా పేరుగాంచారని కంచికామకోటి పీఠాధిపతులు జగద్గురు శంకర విజయేంద్ర సరస్వతి అన్నారు. డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ కోనసీమ జిల్లా అంబాజీపేట మండలం ముక్కామల గ్రామంలో దువ్వూరి లక్ష్మీనారాయణ సోమయాజులు స్వగృహం వద్ద నిర్వహిస్తున్న ద్వితీయ బ్రహ్మసత్రం ఏడవరోజు కార్యక్రమం గురువారం ఉదయం ప్రత్యేకపూజలతో ప్రారంభమయ్యింది.ఈ సందర్భంగా ఆయన భక్తులనుద్దేంసించి అభిభాషణ చేస్తూ గ్రామీణప్రాంత యువత వలస పోకుండా ప్రభుత్వాలు గ్రామీణ-పట్టణప్రాంత సంబంధాలను అనుసంధానం చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. కోనసీమలాంటి డెల్టా ప్రాంతం ఎంతో సారవంతమైనదని,ఇక్కడ పంటలు బాగా పండించి ప్రజలందరికీ ఆహార ఉత్పత్తులు అందించే వ్యక్తలుగా ఉన్నారన్నారు.సరియైన ఉపాధి అవకాశాలు లేకపోవడంతో యువత వలస పోతుందన్నారు. వారి సామర్థంను బయటి దేశాలు ఉపయోగించుకుంటున్నాయని స్వామి అన్నారు. పట్టణప్రాంతాలలో ఉండే అన్నిరకాల సౌకర్యాలను గ్రామీణప్రాంతాలలో పురా (ప్రావిజన్ ఆఫ్ అర్బన్ ఎనిమిటీస్ ఇన్ రూరల్ ఏరియాస్)ను ఒక ఉద్యమంలా చేపట్టాలన్నారు.ప్రస్తుతం సాఫ్ట్‌వేర్ రంగంలో వర్క్ ఫ్రమ్ హోం నడుస్తోందని,ఈ సైకర్యాన్ని పట్టణప్రాంతాలలో ఉండే గ్రామీణప్రాంత వాసులకు ఇక్కడి సేవలందేలా చర్యలు తీసుకుంటే గ్రామాలు అన్ని విధాలా ప్రవర్థమానమవుతాయన్నారు.ఇందుకు ప్రకృతి పరిరక్షణ, సంప్రదాయ పరిరక్షణ, వేద పరిరక్షణ ఎంతో ముఖ్యమన్నారు.ప్రధానంగా ప్రభుత్వం పర్యాటక, పారిశ్రామిక, సాంస్కృతిక,వ్యవసాయ రంగాలను టికా (టూరిజం, ఇండస్ట్రీ, కల్చర్,అగ్రికల్చర్) సమగ్ర అభివృద్ధి చేస్తే దేశం అన్ని రంగాల్లోనూ అభివృద్ధి సాధిస్తుందని విజయేంద్ర సరస్వతి స్వామివారు ఆకాంక్షించారు. సామాజిక కార్యక్రమాల్లో భాగంగా కంచిపీఠం ఆధ్వర్యంలో శంకర నేత్రాలయం,


ముక్కామలలో జరుగుతున్న బ్రహ్మసత్రం కార్యక్రమంలో మాట్లాడుతున్న విజయేంద్ర సరస్వతి స్వామి

సిక్కిం, గౌహతి, నేపాల్, కశ్మీర్‌లలో వేద పాఠశాలల నిర్వహణ చేస్తున్నామన్నారు.సంగీతాన్ని అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో కంచి పీఠం ఆధ్వర్యంలో ముమూర్తి ట్రస్ట్‌ను ఏర్పాటుచేసామన్నారు.ముత్తుస్వామి దీక్షితులు, శ్యామాశాస్త్రి, త్యాగరాజస్వామివార్ల నిరుపమాన సేవలకుగాను ఆ సంగీతం ట్రస్ట్‌ను ఏర్పాటు చేసామన్నారు.విజయేంద్ర సరస్వతితో పాటు విశాఖ శ్రీశారదాపీఠాధిపతులు స్వరూపానందేంద్ర స్వామి,పుష్పగిరి పీఠాధిపతులు విద్యాశంకర భారతీస్వామిలు పాల్గొన్నారు. బ్రహ్మసత్ర నిర్వాహకులు దువ్వూరి లక్ష్మీనారాయణ సోమయాజులు,కమిటీ సభ్యులుదువ్వూరి సురేష్, నముదూరి బాచి, భమిడిపాటి శేఖర్, ఆకెళ్ళ రాజబాబు, నముదూరి కిరణ్, సూరికుచ్చి బాబు,వక్కలంక దినేష్, కొంపెల్ల కామేశ్వరరావు,వక్కలంక ధీరజ్,దువ్వూరి చంటి లు కార్యక్రమాలను సమీక్షించారు.కార్యక్రమానికి విచ్చేసిన భక్తులకు ప్రసాద.ఫలమార వితరణలో అంబాజీపేట మండల సత్యసాయి సేవాసమితి సభ్యులు సేవలందించారు.

# విద్యార్థుల సమగ్రాభివృద్ధికి వినూత్న పథకాలు

## ఆధునిక పద్ధతుల్లో విద్యాభోధన : మంత్రి మేరుగ నాగార్జున



**సచివాలయం, నవంబరు 3, ప్రభాతవార్త:** రాష్ట్రంలోనే సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల పాఠశాలల్లో విద్యార్థుల సమగ్రాభివృద్ధికి వినూత్న పథకాలు అమలు చేస్తూ ఆధునిక పద్ధతుల్లో బోధన సాగిస్తున్నట్టు సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున తెలిపారు. మిగిలిన గురుకులాల్లో అమలు చేయని పథకాలు విద్య, వైద్యం, వికాసం కోసం ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్టు తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సూచనల మేరకు విద్యార్థులను అన్ని విధాలుగా తీర్చిదిద్దేంకు చర్యలు చేపడుతున్నామన్నారు. అజీమ్‌ప్రేమ్‌జీ యూనివర్శిటీ,టీసీఎస్, ఈవిద్యలో, వాయిస్ ఫర్ గర్ల్స్ వంటి ప్రముఖ సంస్థల ఆధ్వర్యంలో శిక్షణ చేపడుతున్నామన్నారు. 5 నుంచి 10వ తరగతివరకు చదివే విద్యార్థులకు, గణితము, సైన్స్, వీడియో సమీక్ష ద్వారా క్లాసులు నిర్వహిస్తున్నామన్నారు.

గురుకులానికి చెందిన పూర్వపు విద్యార్థులతో ఐఐటీ, మెడికల్ విద్యను అభ్యసించిన వారితో జెఇఇ నీట్ పరీక్షలకు సంబం ధించిన బోధన చేయిస్తున్నామన్నారు. విద్యార్థుల్లో ప్రతిభను వెలికి తీయడానికి విద్యార్థి విద్వాన్ మంతన్ అనే కార్యక్రమాన్ని ఎన్‌సీఆర్‌టీ సహ కారంతో అమలు చేస్తున్నామన్నారు. 2023-24 విద్యా సంవత్సరానికిగాను 100 మంది విద్యార్థులు తొలి దశలో ఎంపికయ్యారని తెలిపారు.

# అయ్యన్న అరెస్టును ఖండిస్తున్నాం

## అశోక్ గజపతిరాజు

**విజయనగరం, నవంబరు 3,ప్రభాతవార్త :** టిడిపి సీనియర్ నేత, మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు అరెస్టుకు నిరసనగా జిల్లా వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ నాయకులు, నియోజకవర్గ ఇన్‌ఛార్జిలు, పార్టీ శ్రేణులు రాస్తారోకోలు, ధర్నాలు చేపట్టారు. ఈ సందర్భంగా మాజీ కేంద్ర మంత్రి, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు అశోక్ గజపతిరాజు రాష్ట్ర ప్రభుత్వ చర్యలను తీవ్రంగా ఖండిస్తూ.. అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అయ్యన్నపాత్రుడు అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఉత్తర కోస్తా జిల్లాల్లో బలహీన వర్గాలు బ్రతకడానికి కూడా ఈ ప్రభుత్వం అవకాశం ఇవ్వడం లేదని మండిపడ్డారు. అచ్చెన్నాయుడుని కూడా ఇలాగే అరెస్టు చేశారని, ఆయనకు కరోనా అంటించి పంపించిందన్నారు. కళా వెంకటరావు, పల్లా శ్రీనివాసరావు, సబ్బంహరి లాంటి వ్యక్తులను అరెస్టు చేయడమే కాకుండా వారి ఆస్తుల ధ్వంసానికి పాల్పడ్డారని దుయ్యబట్టారు. అయ్యన్న తన ఇంటికి సంబంధించి హైకోర్టుకు ఫోర్జరీ పత్రాలు పెట్టారనే వంక పెట్టి అరెస్టులు చేయడం దారుణమన్నారు. ఉత్తరాంధ్ర అభివృద్ధికి ఈ ప్రభుత్వం చేసిందేమీ లేదని విమర్శించారు. ప్రభుత్వం చేస్తున్న అక్రమాలపై ప్రశ్నిస్తున్న నాయకులను అరెస్టులు చేస్తున్నారని, తనను కూడా ఈ ప్రభుత్వం వదిలిపెడుతుందని తాను అనుకోవడం లేదని అశోక్ గజపతిరాజు అన్నారు.

# ప్రధాని బహిరంగ సభ ఏర్పాట్లను పరిశీలించిన విజయసాయి



**విశాఖపట్నం, నవంబరు 3 ప్రభాతవార్త :** ఈనెల 12న విశాఖపట్నం ఆంధ్రా యూనివర్సిటీ ఇంజనీఇంగ్ కాలేజ్ గ్రౌండ్‌లో నిర్వహించ తలపెట్టిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బహిరంగ సభకు సంబంధించి ఏర్పాట్లను రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా సభ ఏర్పాట్లపై రాష్ట్ర పంచాయితీ రాజ్ శాఖ మంత్రి, ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడుతో కలిసి అధికారులతో చర్చించారు.

అధికారులకు పలు సూచనలు చేస్తూ బహిరంగ సభకు సంబంధించిన పనులు యుద్ధ ప్రాతిపదికన జరగాలని అన్నారు. సభా ప్రాంగణం చదును చేసేందుకు, అవసరమైన చోట మట్టిని నింపేందుకు కావలసిన వాహనాలు సమకూర్చుకొని పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. ఏయూ ఇంజనీరింగ్ కాలేజ్ మెయిన్ గ్రౌండ్‌తో పాటు పార్కింగ్ కోసం సమీపంలో ఖాళీ ప్రదేశాలు త్వరితగతిన సిద్ధ చేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్ మల్లికార్జున్, జీవీఎంసీ కమిషనర్ రాజాబాబు, పోలీస్ కమిషనర్ శ్రీకాంత్ ఏయూ వైస్ ఛాన్స్‌లర్ ప్రసాద్ రెడ్డి, ఇతర శాఖల ఉన్నతాధికారులతో సభ ఏర్పాట్లకు సంబంధించి చర్చించి పలు సూచనలు, సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, పశ్చిమ నియోజకవర్గ కో ఆర్డినేటర్ ఆడారి ఆనంద్, ఇతర నేతలు, పోలీస్, జీవీఎంసీ, ఇతర పలు శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. మరోవైపు బహిరంగ సభకు సంబంధించి ఇప్పటికే పనులు మొదలయ్యాయి.

# గోవిందుని దర్శనానికి 30గంటలు



**తిరుమల, నవంబరు 3 ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్రమైన కార్తీకమాసంలో ఏడుకొండల వేంకటేశ్వర స్వామి దర్శనార్థం పెద్ద సంఖ్యలో భక్తులు తిరుమలకు చేరుకోవడంతో రద్దీ విపరీతంగా వుంది. గురువారం ఉదయం 6గంటలకే కొండపై వైకుంఠం క్యూకాంప్లెక్స్ కంపార్టుమెంట్లకు భక్తులు పరిమిత మయ్యారు. సర్వదర్శ నానికి 30గంటలు సమయం పడుతోంది. చిరుజల్లులతో పెరిగిన భక్తుల రద్దీతో తిరుమల జనసంద్రంగా మారింది. ఈ రద్దీ మరో నాలుగురోజులు ఇలాగే కొనసాగే అవకాశం ఉంది.

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ
ఈ-వేలం ప్రకటన

No.PSO©-II/E-auction/1/2020-21 తేదీ:01.11.2022

ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలానే అనే ప్రాతిపదికన పనికిరాని వాహనాలు/బస్ బాడీస్/టైర్లు/మెటీరియల్ మొదలగు వాటి ఈ-వేలం ప్రభుత్వ పోర్టల్ తరపున ఉపాధి టెక్నో సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్, హైదరాబాద్ వారిచే నిర్వహించబడును. (Phone No.7337318404/7337445545/7337445546). 1) కరీంనగర్ (KRMR) 30.11.2022. 2)ఉప్పల్ (HZ/UPL) 07.12.2022. రిజిస్ట్రేషన్, ఇతర వివరములకు https://auction.telangana.gov.in మరియు TSRTC యొక్క https://tsrtc.telangana.gov.in (Tenders) ను చూడగలరు.

సం/-.చీఫ్ కంట్రోలర్ ఆఫ్ స్టోర్స్

DIPR.No.8556-PP/CL/Advt/1/2022-23 తేదీ: 03.11.2022

వార్త

అవినీతి అనేది ఊబి వంటిది,
అంటుకుంటే వదలదు.

–ఛార్లెస్ కాలెబ్ కాల్టన్

# ప్రాణాలు తోడేస్తున్న కాలుష్యం!

కాలుష్య నివారణకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఆచరణయోగ్యంకాని విధానాలతో ప్రయోగాలు చేస్తూ రోజురోజుకూ సమస్యను మరింత జటిలం చేస్తున్నాయి. ఫలితంగా పర్యావరణం విషతుల్యంగా మారుతున్నది. దేశవ్యాప్తంగా కోట్లాది మంది ప్రజలు అనేక వ్యాధులకు లోనవుతున్నారు. మరెందరో దీర్ఘకాలిక వ్యాధులబారినపడి మంచానికే పరిమితమై అసువులు బాస్తున్నారు. కాలుష్య మేఘాలు అంతకంతకు కమ్ముకోవడంతో ఆందోళన కలిగించే అంశం. నగరాల పరిస్థితి రోజురోజుకు దారుణంగా తయారవుతున్నది. నీటి కాలుష్యం నగరజీవనాన్ని అతలాకుతలం చేస్తున్నాయి. మరొకపక్క రోజురోజుకు గ్రామాల నుండి నగరాలకు వచ్చేవారు ఎక్కువ కావడం సమస్యను మరింతగా పెంచుతున్నది. మురికివాడల నిర్మూలనకు పాలకులు ఎంత ప్రయత్నం చేస్తున్నా మరొకపక్క కొత్త కొత్తవి పుట్టుకొస్తున్నాయి. ప్రధానంగా మొన్నటి దీపావళి పండుగ సందర్భంగా వాయుకాలుష్య నియంత్రణకు అటు కేంద్రం, ఇటు రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు చేపట్టినా ఆశించిన ఫలితాలు ఇవ్వలేకపోయాయి. ఢిల్లీలో పరిస్థితి గత వారం పదిరోజుల్లో రోజురోజుకు విషమిస్తున్నది. దీపావళికి టపాసులు కాల్చడం నియంత్రించినా వాహనాలు, శివారులో ఉన్న పరిశ్రమలు వదిలే పొగ ఢిల్లీ ప్రజల చుట్టుముట్టింది. అత్యంత ప్రమాదకరస్థాయికి చేరుకున్నట్లు అధికార వర్గాలే వెల్లడిస్తున్నాయి. రాబోయే రోజుల్లో పరిస్థితి మరింతగా దిగజారితే పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు సెలవులు ప్రకటించాల్సిన పరిస్థితులు ఏర్పడే అవకాశాలున్నట్లు సమాచారం. దీపావళి తర్వాత ఆరంభమైన చలితోపాటు కాలుష్యం భారీగా పెరగడంతో హైదరాబాద్‌లో పరిస్థితి కూడా ప్రమాదకర స్థాయికి చేరుకున్నది. పొల్యూషన్ కంట్రోల్ బోర్డు నిబంధనల ప్రకారం పదిఘనపుటడుగుల గాలిలో యాభై మైక్రోగ్రాములకు మించి ఉద్గారాలు ఉండకూడదు. కానీ భాగ్యనగరంలో గతవారం రోజులుగా నూటయాభైకి మించి మైక్రోగ్రాములకు నమోదు అయింది. పెరుగుతున్న వాహనాలు ప్రధానంగా కాలం చెల్లిన వాహనాలు కూడా పరిమితికి మించి కాలుష్యాన్ని వెదజల్లుతున్నాయి. ఇక దేశవ్యాప్తంగా పరిశ్రమలు వదిలేపొగ కాలుష్యాన్ని మరింతగా పెంచుతున్నది. ఇక ఉత్తరభారత దేశంలో పంటల వ్యర్థాలను దహనం చేయడంతో కాలుష్యం అదుపులేకుండా పెరిగిపోతున్నది. పంజాబ్‌లో దాదాపు డెబ్బైలక్షల ఎకరాలకు పైగా వరిసాగు తర్వాత వ్యర్థాలను దహనం చేయడంతో కాలుష్యం పెరిగిపోతున్నది. కోతల తర్వాత వరిగడ్డి భారీ మొత్తంలో పొలాల్లో పేరుకుపోతుంది. దాన్ని తొలిగిస్తే తప్ప మళ్లీ పంటసాగు చేసుకోలేరు. దీంతో పొలాల్లోనే ఆ వ్యర్థాలను దహనం చేస్తున్నారు. ఈ మంటలతో భారీగా పొగతోపాటు అత్యంత హానికరమైన మిథేన్ కార్బన్ మోనాక్సైడ్ వంటి వాయువులు విడుదలవుతున్నాయి. ఉత్తరప్రదేశ్, రాజస్థాన్‌లోని పంటల వ్యర్థాలదహనం ఢిల్లీ కాలుష్యం పెరగడానికి కారణమవుతుంది. కాలుష్య భరిత వాయువులు ప్రపంచవ్యాప్తంగా జనాభా పెరుగుతున్న, అభివృద్ధి చెందుతున్నదేశాల్లో సమస్య అదుపు తప్పుతున్నది. కాలుష్యనియంత్రణకు రూపొందించినచట్టాలు, నిబంధనలు ఎంతో పకడ్బందీగాఉన్నా క్షేత్రస్థాయిలో వాటిని అమలు చేయడంలో విఫలమవుతున్నారనే చెప్పొచ్చు. నిబంధనలకు విరుద్ధంగా పొగ వదులుతున్న కాలం చెల్లిన వాహనాలను నియంత్రించడంలో కూడా విఫలమవుతున్నారు. పొల్యూషన్ సర్టిఫికేట్ నామమాత్రంగామిగిలిపోయింది. ఇంకొకపక్క నిర్మాణరంగం పనుల కారణంగా గాలిలోకి కాలుష్యధూళి భారీఎత్తున చేరిపోతున్నది. దేశంలోని ఆరు మెట్రోనగరాల్లో జరిపిన ఒకసర్వేలో విస్తుపోయే విషయాలు వెలుగుచూశాయి. పర్యావరణం నీటి, గాలినాణ్యత, వాతావరణంలో మార్పులు, అటవీ విస్తీర్ణం,చెత్తనిర్వహణ తదితర అంశాలపై జరిపినసర్వేలో వాయుకాలుష్యం నగరజీవి ఊపిరితిత్తులకు తూట్లుపొడుస్తుందనే విషయం వెలుగుచూసింది. కొన్ని నగరాల్లోవాయు కాలుష్యంతీవ్రంగా ఉన్నట్లు వెల్లడి అయితే మరికొన్ని నగరాల్లో పారిశ్రామిక కాలుష్యం పరిమితికి మించిఉంది. హైదరాబాద్ నగరాల్లో నీటికాలుష్యం, వాయుకాలుష్యంతోపాటు నిర్మాణరంగం వల్ల పీల్చేగాలిలో ధూళికణాలు అధికంగా ఉన్నట్లుబయట పడింది. పొరుగునున్న చైనా వంటి దేశాలు నిబంధనలను కఠినంగా అమలుచేస్తూ ముందుజాగ్రత్తలు తీసుకుంటున్నా మన దేశంలో ఆ పరిస్థితులు కన్పించడం లేదు. దాదాపు రెండు కోట్ల జనాభా ఉన్న దేశ రాజధాని ఢిల్లీనగరమే కాలుష్య కోరలో చిక్కుకొని ఉక్కిరి బిక్కిరి అవుతుందంటే పరిస్థితి అర్థంచేసుకోవచ్చు. దట్టంగా కమ్ముకున్న కాలుష్య మేఘాల కారణంగా ఢిల్లీ విమానసర్వీసులు నిలిపివేయాల్సిన సంఘటనలు కూడా గతంలో ఎన్నోచోటు చేసుకున్నాయి. మరొకపక్క రహదారి ప్రమాదాలు కూడా పెరిగిపోతున్నాయి. దేశంలో అనేక నగరాలు ఇదే పరిస్థితులను ఎదుర్కొంటున్నాయి. ఈ పరిస్థితులు రానురాను గ్రామీణ ప్రాంతాలకు కూడా విస్తరిస్తుండడం ఆందోళన కలిగించే అంశం. భారత్‌లో వాతావరణంలో ధూళికణాలుఉండాల్సిన స్థాయికన్నా ఐదారురెట్లు అధికంగా ఉండి శ్వాసకోశ సమస్యలనుంచి కేన్సర్ దాకా అనేక వ్యాధులకు కారణమవుతున్నట్లు అధ్యయనాలు వెల్లడించాయి. వాయుకాలుష్యం మంచి కొలెస్ట్రాల్‌ను చెడు కొలెస్ట్రాల్‌గా మారుస్తూగుండె జబ్బులతోపాటు పక్షవాతం, ఊపిరితిత్తుల కేన్సర్‌కుమూలం అవుతున్నాయని డాక్టర్లు వెల్లడిస్తున్నారు. ప్రజారోగ్యంపై తీవ్రప్రభావం చూపుతున్న ఈకాలుష్య భూతాన్ని నియంత్రించాల్సిన అవసరం ఎంతైనాఉంది. సమస్య తీవ్రతను గుర్తించి నివారణకు ఆచరణ యోగ్యమైన విధానాలను ప్రకటించి అమలు చేయాలి. అన్నింటికంటే ముఖ్యంగా పర్యావరణం పట్ల సాధారణ ప్రజల్లో అవగాహన పెంచేందుకు త్రికరణశుద్ధిగా కృషి చేయాలి.

ప్రపంచంలోని ప్రజలలో సగం మందికి ఏదో చెప్పాలన్న తపన ఉన్నప్పటికీ చెప్పరు. మిగిలిన వారు చెప్పగలిగింది ఏమీ లేనప్పటికీ ఏదో ఒకటి చెబుతూనే ఉంటారు.



రాబర్ట్ ఫ్రాస్ట్

రాజనీతిజ్ఞుడు తాను ప్రభుత్వానికి చెందిన వాడనని అనుకుంటే, రాజకీయవేత్త ప్రభుత్వమే తనది అని అనుకుంటాడు.



డబ్ల్యు.ఆర్. ఆల్జర్

# ప్రజావాక్కు

## ఉపాధ్యాయులకు బదలీ నిలిపివేయాలి

ఉపాధ్యాయులకు రాజకీయ నాయకుల సిఫార్సులతో బదలీలను చేపట్టాలనే నిర్ణయాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వెనక్కితీసుకోవాలి. గత ప్రభుత్వాల హయాంలో ఉపాధ్యాయ సంఘనాయకుల ఉద్యమఫలితంగా ఉపాధ్యాయులకు కౌన్సిలింగ్ ద్వారానే బదలీలు సాధించుకున్నారు. కానీ నేడు అక్రమ మార్గంలో కౌన్సిలింగ్‌కు సంబంధం లేకుండా అయిదు వందలకిపైగా ఉపాధ్యాయులకురాజకీయ నాయకుల సిఫార్సులతో, లేఖల ద్వారా కోరుకున్న స్థానంలో పోస్టింగ్ ఇప్పించేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రప్రభుత్వం ప్రయత్నం చేస్తుందనీ మీడియాలో కథనాలు వస్తున్నాయి. దీనిని తీవ్రంగా ఉపాధ్యాయ సంఘాలు వ్యతిరేకిస్తున్నాయి. ఇలాంటి ప్రయత్నాల వలన ఎప్పటి నుంచో ఉపాధ్యాయులకు ఉన్నకౌన్సిలింగ్ వ్యవస్థ దెబ్బతింటుంది. సీనియర్ ఉపాధ్యాయులు తీవ్రంగా నష్టపోవడానికి అవకాశం ఉంది. జిల్లాకేంద్రానికి దగ్గరలో పనిచేస్తున్న వారు సైతం దూరప్రాంతాలకు బదలీ అవుతున్నారు.

–వాసిలి సురేష్, కర్నూల్

## హింసలేని ఎన్నికలు జరిగేది ఎప్పుడు?

ప్రజాస్వామ్యంలో ఎన్నికలు జరుగుతున్నప్పుడు ప్రజల ఆమోదం కొరకు రాజకీయ నాయకులు హామీలు, వాగ్దానాలుచేయడం, ఒకరినొకరు విమర్శించుకోవడం సహజం. రానురాను వారుచేస్తే ఉత్తేజకర ప్రసంగాలకు ఆకర్షించబడి పార్టీ కార్యకర్తలు కొట్టుకోవడం జరుగుతుంది. ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంఅయిన మనదేశంలో ఎన్నికల్లో జరిగే హింసచూసి ఓటర్లు తలదించుకొనవలసిన పరిస్థితి నెలకొని ఉంది. కావున నాయకులు, కార్యకర్తలు సమన్వయంపాటించి శాంతియుత వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా కృషి చేయాలి.

–ఆళవందార్ వేణుమాధవ్, హైదరాబాద్

## ఎలా సాధ్యం?

రాష్ట్ర ప్రభుత్వం డి.ఎ, పి.ఎఫ్, ఎపిజిఎల్ఐ లోన్లు డిసెంబరు నెలాఖరులోగా చెల్లిస్తామని రాష్ట్ర ఆర్థిక మంత్రి హామీ ఇస్తున్నారు. వాస్తవానికి ఈ బకాయిలు రూ.ఆరువేల కోట్లపైమాటే! అంత పెద్ద మొత్తం ఒకేసారి ఎలా చెల్లించగలరు? ఈ రెండు నెలల్లో అంత అదనపు ఆదాయం ఎలా వస్తుంది? మంత్రి అసలు ఎంత మొత్తం చెల్లించాలి? ఎలా చెల్లిస్తారో వివరణ ఇవ్వాలి. ఉద్యోగులు ఇప్పటికే పెరిగిన ధరలతో కుటుంబాలను పోషించలేక దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. మరోసారి వారు మోసపోవడానికి సిద్ధంగా లేరు!

–జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

## ప్రజాస్వామ్యం ఖూనీ

రాష్ట్రంలో గత కొంత కాలంగా అనవసరంగా వస్తున్న ఉప ఎన్నికలు ప్రజాస్వామ్యాన్ని ఖూనీచేస్తున్నాయి. అన్ని రాజకీయ పార్టీలు ఆధిపత్యం కోసంయధేచ్ఛగా అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నాయి. తాజాగా ఉపఎన్నికలు జరిగిన మునుగోడు నియోజకవర్గంలో మద్యం,మాంసంతోపాటు డబ్బులు ఏరులై పారడం దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఓటర్లని అన్ని రాజకీయ పార్టీలు ప్రలోభాలకి గురి చేస్తున్నప్పటికీ ఎన్నికల అధికారులు మాత్రం ఎలాంటిచర్యలు తీసుకోకపోవడం శోచనీయం. ఇలాంటి ఎన్నికల్లో ఫలితాలు ఎలావచ్చినా చివరకు మునిగేది ప్రజాస్వామ్యం, ప్రజలు తప్ప మరేమీకాదు. యధారాజా తథాప్రజా అన్నట్లు ప్రజలుకూడా రాజకీయ పార్టీలకు వంత పాడడం, వారిప్రలోభాలకు కొట్టుకుపోవడం మంచి సంప్రదాయంకాదు. ఇప్పటికైనా అన్నిరాజకీయపార్టీలు కేవలం ఎన్నికల్లో గెలుపుపై దృష్టి పెట్టకుండా ప్రజాస్వామ్య విలువల్ని కాపాడాలి.

–పసునూరి శ్రీనివాస్, మెట్‌పల్లి, జగిత్యాలజిల్లా

## ఆక్రమణల్లో బస్సు షెల్టర్లు

రహదారుల వెంబడి ప్రయాణికుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన బస్సు షెల్టర్లు ఆక్రమణలకు గురై ప్రయాణికులకు ఏమాత్రం ఉపయోగపడడం లేదు. గ్రామీణ ప్రాంతాల్లో బస్సు షెల్టర్లను పలువురు తమ సొంత కార్యకలాపాలకు ఉపయోగించుకుంటున్నారు. ధాన్యంనిల్వ కేంద్రాలుగా, వివిధవ్యాపార కార్యకలాపాలకు వీటిని ఉపయోగించుకుంటున్నారు. పలుచోట్ల బస్సు షెల్టర్లు బైక్‌పార్కింగ్ కేంద్రాలుగా మారిపోయాయి. మందుబాబులచేష్టలతో బస్సుషెల్టర్ పరిసరాలు అపరిశుభ్రంగా కనిపిస్తున్నాయి. ప్రయాణికులు బస్సుల కోసం వేచి ఉండేందుకు ఎండలో రోడ్లపైనే నిలబడాల్సిన పరిస్థితి నెలకొంది. పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే విద్యార్థులు, గర్భిణీలు, ఆస్పత్రులకు వెళ్లే రోజులు నిలువ నీడలేక అవస్థలు పడుతున్నారు.

–చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

## కల్తీని అరికట్టాలి

నేడు ఏది చూసినా కల్తీమయమే. శీతలపానీయాలు, పచ్చళ్లు, పాలు, నీళ్లు,నెయ్యి, నూనెలు, సౌందర్య ఉత్పత్తులు, సుగంధ ద్రవ్యాలు, మిఠాయిలు, ఆహారపదార్థాలుఅన్నింటిలోనూ కల్తీయే. టిపొడి, కారప్పొడులలో రంపపుపొట్టు కలిపేస్తున్నారు. అధిక లాభాలకు ఆశపడిప్రజల ఆరోగ్యానికిహాని కలిగించే రసాయనాలు, నాసిరకం వస్తువులు కలిపి కొందరు వ్యాపారులు జేబులు నింపుకుంటున్నారు. అధికారులు వీటిపైమరింత దృష్టి సారించి, కఠినంగా వ్యవహరించి ఈ కల్తీని అరికట్టాలి.

–నిమ్మగడ్డ కృష్ణ, హైదరాబాద్

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ఫిరాయింపులను నిరోధించలేని చట్టం!

**ఎన్నికలలో ఓటు హక్కును వినియోగించుకునే ముందు ఓటర్లు సరైన నిర్ణయాన్ని తీసుకోవాలి. పార్టీ ఫిరాయింపులపై రాష్ట్రంలోని ప్రతి పౌరుడు ప్రశ్నించాలి. లేకపోతే రాజకీయాల్లో అస్థిరత పెరుగుతుంది. అవినీతి అక్రమార్జనే ధ్యేయంగా ప్రస్తుత రాజకీయాలు నడుపుతున్నారనే భావన ప్రజల్లో బలంగా ఉంది. దీనికి తగినట్టుగానే ప్రస్తుత పరిస్థితులు కూడా ఉన్నాయి. రాజకీయాల్లో అవినీతిని ప్రశ్నించనంతకాలం పరిస్థితులు ఇలాగే ఉంటాయి. కాబట్టి ప్రతి పౌరుడు అవినీతిని ప్రశ్నించడానికి ధైర్యంగా ముందుకు రావాలి. డబ్బు తీసుకుని ఓటు వేసే ప్రతి ఒక్కరూ ఒక్కక్షణం తమ భవిష్యత్ గురించిఆలోచించి నూతన ప్రజాస్వామికీకరణ ఆశయాల కోసం పాటుపడాల్సిన అవసరం ఉన్నది.**

**జటావత్ హానుము**

ప్రజాస్వామ్యంలో ప్రజలు తమ ఓటు హక్కు ద్వారా వివిధ స్థాయిల్లో ప్రజాప్రతినిధులను ఎన్నుకుంటారు. రాజకీయ పార్టీల ద్వారానే ఎన్నికల ప్రక్రియ, ప్రాతినిధ్యం, ప్రజాస్వామ్య మనుగడ సాధ్యమవుతుంది. అయితే ఒక రాజకీయ పార్టీ తరపున ఎన్నికైన సభ్యులు అధికారంకోసం తరచుగా మరో పార్టీలోకి మారుతున్నారు. విలువలకు తిలోదకాలిచ్చి అవకాశవాదంతో పార్టీలను ఫిరాయించడం వల్ల రాజకీయ అస్థిరత్వం ఏర్పడటంతోపాటు ప్రజాభిప్రాయానికి భంగం వాటిల్లుతోంది. నానాటికీ జఠిలమవుతున్న ఈ సమస్యను అరికట్టడానికి నిబంధనలను కఠినతరం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. భారత రాజకీయ వ్యవస్థ ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల్లో పార్టీ ఫిరాయింపులు ఒకటి. 1967 తర్వాత భారత రాజకీయాలలో ముఖ్యంగా రాష్ట్రాలలో పార్టీ ఫిరాయింపులు చాలా అధికమయ్యాయి. పార్టీ ఫిరాయింపులను నివారించడానికి కేంద్ర,రాష్ట్ర స్థాయిల్లో అనేక ప్రయత్నాలు జరిగాయి. తొలిసారిగా పశ్చిమ బెంగాల్ రాష్ట్రం 1979లో పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టాన్ని రూపొందించింది. దీనికి పరిష్కారంగా 1985లో 52వ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా కేంద్ర ప్రభుత్వం పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టాన్ని పదవ షెడ్యూల్‌లో చేర్చింది. ఈ చట్టంలోని లోపాలను సవరిస్తూ 2003లో 91వ రాజ్యాంగ సవరణ చట్టం చేసింది. అయినప్పటికీ దేశంలో అనేకరాష్ట్రాలలో పార్టీ ఫిరాయింపులు జరుగుతున్నాయి. దేశంలో ఏ రాష్ట్రం లేదా కేంద్ర పాలిత ప్రాంతం కూడా పార్టీ ఫిరాయింపులకు అతీతంగా లేదు. ఇక తెలంగాణ రాష్ట్రం విషయానికి వచ్చేసరికి ప్రస్తుత పరిస్థితులలో చట్టాలు ఎన్ని ఉన్నా అవి ప్రజలకు చెప్పడానికే కానీ నాయకులు పాటించడానికి కాదు అన్నట్లు ఉన్నది. ఇక ప్రజల పరిస్థితి చెప్పనక్కర్లేదు. కరెన్సీ నోటుకు విలువైన తమ ఓటు అమ్ముకొని తప్పు జరిగినా అడిగే హక్కు లేక మరో ఎన్నికల వ్యాపారం కోసం ఎదురు చూస్తున్నారు. ప్రతిపక్షాలు కూడా నోరు మెదపడం లేదు. అంటే పరిస్థితి ఎలా ఉంది అర్థమవుతుంది. ఫిరాయింపులు ప్రతిపక్ష, అధికార పక్షాలు ఇరువురికి అవసరమే. తెలంగాణ రాష్ట్రంలో 2018 శాసనసభ ఎన్నికల్లో రాష్ట్రంమొత్తం అధికారపార్టీ విజయపథంలో దూసుకుపోయింది. అయితే కొన్ని నియోజకవర్గాల్లో మాత్రం అధికార పార్టీకి ఎదురుగాలి వీచింది. ఇక గెలిచిన లీడర్లు అంతా తమను గెలిపించిన ప్రజలకు, పార్టీకి విధేయులై ఉంటారని అనుకున్నారు. కొన్ని రోజులు విధేయత డ్రామా బాగానే నడిచింది. ఇక ఆ తర్వాత ఎప్పుడెప్పుడు అధికార పార్టీలోకి వెళ్దామా అనే ఎదురుచూపులు ఎక్కువయ్యాయి. అభివృద్ధి జరగాలంటే అధికార పార్టీలోనే ఉండాలి అనే కుటీల రాజకీయ ఎత్తుగడను ప్రజల ముందుకు తెచ్చి మెల్లగా తమ అడుగులు అధికార పార్టీలోకి పరుగులు పెట్టించారు సదరు నాయకులు. ఏ పార్టీలో ఉన్నా కూడా అధికార పార్టీతో సంబంధం లేకుండా అభివృద్ధి వైపు మీతో కలిసి ప్రయాణం చేస్తామని గెలిచిన తర్వాత పార్టీ ఫిరాయింపులకు పాల్పడడం ఏరుదాటాక తెప్ప తగలబెట్టి



నట్టుగా ఉంది. అయితే ఈ విషయం ప్రజలకు గుర్తుంది అన్న విషయం నాయకులు మర్చిపోయినట్టున్నారు. ప్రజల ఓటుకు ఎంత మాత్రం విలువలేదని ఈ దేశంలోని ఏ చట్టమూ తమను శిక్షించలేదని ప్రజలు కూడా కొన్ని రోజులలో మర్చిపోతారని అనధికారికంగా ప్రకటించేశారు. పార్టీలు మారడంవల్ల రాజకీయాల్లో నైతిక విలువల పతనానికి దారితీస్తాయి. ఎన్నికలంటే ప్రజల్లో నిరాసక్తత పెరుగుతుంది. ప్రజాస్వామ్య విలువలు మట్టిగొట్టుకుపోతాయి. నాయకుల్లో జవాబుదారీతనం కొరవడుతుంది. కానీ ఈ చట్టం అమలులోకి వచ్చి 36సంవత్సరాలు అవుతున్నా కూడా ఈ చట్టం తన ప్రభావాన్ని చూపలేకపోయింది. అందుకు కారణం ప్రతి రాష్ట్రం, ప్రతి రాజకీయ పార్టీకూడా పార్టీ ఫిరాయింపులను తెరవెనుకగా ప్రోత్సహించడమే. ఇది బహిరంగ రహస్యం. అంతిమ నిర్ణయం సభాపతులకు వదిలిపెట్టడం అనే చట్టంలోని అతి ముఖ్యమైన లోపంవల్ల చట్టం ఉద్దేశం నెరవేరడం లేదు. ఇలాంటి లొసుగుల వల్ల ఈ చట్టం శిక్షించడానికి కాకుండా అవినీతి రాజకీయ నాయకులను రక్షించడానికి ఉపయోగపడుతుంది. పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం ప్రకారం తీసుకొనే నిర్ణయాల్లో కోర్టుల పాత్రను చట్టప్రకారమే నిరోధించడం జరిగింది. ఈ చట్టం అమలుకు కోర్టుల ప్రమేయం ప్రస్తుతానికి ఏమీలేదు. అయితే ఈ దేశంలో రూపొందించబడిన ఏ చట్టాలని అయిన సమీక్షించే అధికారం, అవకాశం భారత సర్వోన్నత న్యాయస్థానానికి ఉందన్న విషయం గుర్తుంచుకోవాలి. ఈ విషయంలో 1993వ సంవత్సరం కీమోట ఝులోహాన్ వర్సెస్ జాచిలు కేసులో స్పీకర్ నిర్ణయం అంతిమం కాదని అది న్యాయ సమీక్షకు లోబడి ఉంటుందని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. అలాగే 2017 సంవత్సరంలో మణిపూర్ రాష్ట్ర అసెంబ్లీలో జరిగిన పార్టీ ఫిరాయింపులపై వచ్చిన ఫిర్యాదులపై స్పీకర్ మూడు నెలల్లో తమ నిర్ణయాన్ని ప్రకటించాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. తమ పార్టీని ఆసరాగా చేసుకుని గెలిచి ఆ తర్వాత హాయిగా అధికార పార్టీలోకి మారిపోతుంటే మరి మాతృపార్టీలు ఏం చేస్తున్నాయి అన్న అనుమానం రాకపోదు. అయితే ఏ పార్టీ కూడా నోరు మెదపడం లేదు. పార్టీ మారినకొత్తల్లో కొన్ని రోజులు హంగామా చేసి ఆ తర్వాత మిన్నకుండిపోవడానికి కారణం ఏమిటని ఆలోచిస్తే అధికార పార్టీతో లోపాయికారీ ఒప్పందాలు జరగడం వల్లనో లేదా తదుపరి ఎన్నికల తర్వాత ఫిరాయింపుల వల్ల ఉపయోగం ఉంటుందని కావాలనే మిన్నకుంటున్నారు. అందుకే ఫిరాయింపుల చట్టం కింద ఫిర్యాదు వచ్చినా దాన్ని తొక్కిపెట్టే విచక్షణాధికారం స్పీకర్లకు చట్ట ప్రకారమే కల్పించారు. దాని గురించి ఇక అడిగేవారే లేరు. చట్టంలో ఉన్న ప్రధాన లోపం ఇది. అందుకే ఎన్నికలలో ఓటు హక్కును వినియోగించుకునే ముందు ఓటర్లు సరైన నిర్ణయాన్ని తీసుకోవాలి. పార్టీ ఫిరాయింపులపై రాష్ట్రంలోని ప్రతి పౌరుడు ప్రశ్నించాలి. లేకపోతే రాజకీయాల్లో అస్థిరత పెరుగుతుంది. అవినీతి అక్రమార్జనే ధ్యేయంగా ప్రస్తుత రాజకీయాలు నడుపుతున్నారనే భావన ప్రజల్లో బలంగా ఉంది. దీనికి తగినట్టుగానే ప్రస్తుత పరిస్థితులు కూడా ఉన్నాయి. రాజకీయాల్లో అవినీతిని ప్రశ్నించనంతకాలం పరిస్థితులు ఇలాగే ఉంటాయి. కాబట్టి ప్రతి పౌరుడు అవినీతిని ప్రశ్నించడానికి ధైర్యంగా ముందుకు రావాలి. డబ్బు తీసుకుని ఓటు వేసే ప్రతి ఒక్కరూ ఒక్కక్షణం తమ భవిష్యత్ గురించిఆలోచించి నూతన ప్రజాస్వామికీకరణ ఆశయాలకోసం పాటు పడాల్సిన అవసరం ఉన్నది. ●

# తయారీ రంగం అభివృద్ధికి పియల్ఐ పథకాలు!

**ఐ.ప్రసాదరావు**

గత ముప్పై సంవత్సరాలుగా భారత స్థూల జాతీయ ఉత్పత్తి (జి.డి.పి)లో తయారీ రంగం (మ్యానుఫాక్చరింగ్)భాగస్వామ్యం 25 శాతంఉండాలని కేంద్ర ప్రభుత్వం పరితపిస్తోంది. కానీ నేటికీ 17శాతంగా ఉన్నది. 2014లో 13-15 శాతంగా ఉన్న భాగస్వామ్యం నేడు కొంతమేర పుంజుకుని 17 శాతంగాఉన్నది. అదే చైనాలో 1992లో ఆదేశ జిడిపిలో తయారీ రంగం భాగస్వామ్యం 17శాతంగా ఉండగా, నేడు 2021 నాటికి 28శాతానికి పెంచుకోవడం జరిగింది. దీంతో ప్రపంచఆర్థికవ్యవస్థలో తయారీరంగంలో చైనా అతిపెద్ద వ్యవస్థగా ఆవిర్భవించింది. ఇదే సమయంలో ప్రపంచ తయారీ రంగంలో చైనా 1992లో నాలుగు శాతం ఉండగా నేడు 2021లో ముప్పైశాతానికి ఎగబాకింది. ఒకమాటలో చెప్పాలంటే జర్మనీ ఆర్థికవ్యవస్థనుతలదన్నే విధంగా చైనా ఎదిగింది. ఇదే విధంగా భారత్ కూడా అంతర్గతంగా, అంతర్జాతీయంగా తయారీ రంగంలో ఎదగాలనే లక్ష్యంతో పయనించడానికి కొన్ని నూతన పథకాలతో ముందుకుకదిలింది. ఇదే సమయంలో కొన్ని కారణాలవల్ల కొన్ని పరిశ్రమలు చైనాను విడిచి బయటకు వస్తున్న సమయంలో, వాటిని మనదేశంలో ఏర్పాటు చేసుకోవడానికి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రయత్నించాలి. స్థానికంగా వేతనాలు పెంపుదల తదితర కారణాల వలన చైనా తన పరిశ్రమలను ఇతర దేశాల్లో ఏర్పాటుకు సంసిద్ధంగా ఉంది. తక్కువ సాంకేతిక పరిజ్ఞానంతో నడిచే పరిశ్రమలను మాత్రం తన దేశంలోనే నడిపేవిధంగా చైనా ప్రయత్నం చేస్తుంది. ఇదే సమయంలో భారతదేశంలో పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన వాతావరణం, పారదర్శకమైన పరిపాలనా ఉండేటట్లు చూసుకోవాలి. మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలి. హీట్ స్పీచ్‌లతో ఉద్రిక్తత వాతావరణం ఉండకుండా చూడవలసిన బాధ్యత కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలపై ఉంది. 25 శాతం దేశ జిడిపిలో తయారీ రంగం భాగస్వామ్యం ఉండాలంటే అంతర్జాతీయ మార్కెట్‌లో గిరాకీ ఉన్న వస్తువులను ఉత్పత్తి చేసే సంస్థలను దేశంలో ఏర్పాటు చేయడానికి ప్రయత్నించాలి. తద్వారా అధిక ఆదాయం, లాభాలు ఆర్జించాలి. అవసరమైతే ప్రముఖ ఆర్థిక నిపుణులు డానీ రోడ్రిక్, అలైస్ ఆమ్‌డెన్ సలహాలు సూచనలుతీసుకోవాలి. గత కొంతకాలంగా తయారీరంగం భాగస్వా



మ్యం పెంచేవిధంగా భారత ప్రభుత్వం 'ప్రొడక్షన్ లింక్డ్ ఇన్సెంటివ్ (పి.యల్.ఐ)' పథకాలు అమలుచేస్తోంది. ఇందులో భాగంగానే 13 సెక్టార్‌లను ఇప్పటికే ఎన్నికచేసుకున్నారు. ఏ సంస్థలు అయితే నియమనిబంధనలు సంతృప్తికరంగా పూర్తి చేసినాయో, వాటికి డైరెక్ట్‌గా రెండు ట్రిలియన్ల రూపాయలు అందించుటకు సుమారు 27 బిలియన్ల అమెరికన్ డాలర్లు ఇవ్వడానికి కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉంది. 'నీతి ఆయోగ్' అంచనా ప్రకారం ఈ 'పి.యల్.ఐ' పథకాల ద్వారా 500బిలియన్ల ఉత్పత్తులు బయటకు వస్తాయి అని, రెండులక్షల మందికి ఉద్యోగాలు లభిస్తాయి అని తెలిపింది. స్ట్రాటజిక్ ఈక్విప్మెంట్, ఎలక్ట్రానిక్స్, ఫార్మాస్యూటికల్స్ రంగాల్లో సమస్యలు తొలగించుకొని 'సెల్‌ఫోన్' ఇతర తయారీ రంగంలో ముందుకు వెళ్లాలని నిర్ణయించుకుంది. పి.యల్.ఐ స్కీమ్ జయప్రదంగా అమలు జరగాలంటే నిరంతరం అజమాయిషీ/ మానిటరింగ్ ఉండాలి. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సయోధ్య ఉండాలి. ప్రపంచ ప్రజలకు అవసరమైన నాణ్యమైన, లేటెస్టు వస్తువులు, సరుకులు వేగవంతంగా ఉత్పత్తి చేయాలి. ప్రపంచస్థాయిలో పోటీని తట్టుకొని నిలబడే విధంగా ఉండాలి. 'ఎం.ఎస్.ఎం.ఇ' ఉత్పత్తులకు ధీటుగా నాణ్యమైన వస్తువులు తయారు చేయాలి. 'ఎం.ఎస్.ఎం.ఇ' వస్తువులు సాంకేతికంగా తక్కువ నాణ్యమైన వస్తువులు ఉత్పత్తి చేస్తున్నాయి. వీటి ద్వారా 80 శాతం ఉపాధి పొందుతుండగా, 35 వస్తువులు ఎగుమతి చేస్తున్నారు. 25శాతం 'ఎం.ఎస్.ఎం.ఇ ఉత్పత్తి చేస్తుంది. ఫార్మల్/ నాన్ ఫార్మల్ సెక్టార్ వైజ్ సరైన సమతౌల్యం పాటించాలి. 'ద్వ్యయలిజం'కు స్వస్తి చెప్పాలి. జిఎస్టీ ద్వారా కొంచెం ఊరట కలుగుతుంది. ప్రస్తుతం మనదేశం 'ఫారెన్ డైరెక్ట్ ఇన్వెస్టిమెంట్ (ఎఫ్.డి.ఐ) ద్వారా విదేశీ పెట్టుబడులు ఆకర్షించి, తయారీ రంగం బలోపేతం చేయాలని కృత నిశ్చయంతో ఉంది. అవసరమైతే రక్షణరంగ ఉత్పత్తులు కూడా విదేశీ సంస్థలకు ద్వారాలు తెరవడానికి సిద్ధంగా ఉంది. 2023 ఆర్థిక సంవత్సరంలో సుమారు 100బిలియన్ల అమెరికన్ డాలర్లు పెట్టుబడులు ఆకర్షించాలని నిర్ణయం తీసుకున్నారు. ఫారన్ ఇన్‌ఫ్లోపై దృష్టి పెట్టారు. అదే సమయంలో దేశీయ ఉత్పత్తులకు దెబ్బతగలకుండా కాపాడుకునే చర్యలు చేపట్టారు. ఈ విధంగా విదేశీ పెట్టుబడుల ద్వారా పి.యల్.ఐ. స్కీమ్ బలోపేతం చేయాలని, అంతర్జాతీయ స్థాయిలో తయారీ రంగంలో భారతదేశం 2047 శతాబ్ది సెంచ్యురీ సెలబ్రేషన్ నాటికి ప్రస్తుతం ఉన్న మూడు శాతం భాగస్వామ్యాన్ని 12 శాతానికి పెంచుకోవడం లక్ష్యంతో పనిచేయాలని నిర్ణయించడం ఆహ్వానించదగ్గ పరిణామం. ●

# అంపశయ్యపై 'స్థానిక సంస్థలు'

**వి.వి.వెంకటేశ్వరరావు**

దేశంలో 'గ్రామ స్వరాజ్యం' రూపుదిద్దుకోవాలన్న మహాత్మాగాంధీజీ కన్న కలలు కలగానే మిగిలిపోనున్నాయా? రాజ్యాంగంలోని 73,74 సవరణలు ప్రకారం స్థానికసంస్థలు స్వయంపాలన దిశగా ముందుకు సాగేందుకు వీలుందా?అనే అనుమానాలు ప్రస్తుతపరిస్థితుల్లో కనిపిస్తున్నాయి. ఇందుకోసం రాష్ట్రప్రభుత్వం స్థానికసంస్థల స్వయం పాలన దిశగా ముందుకు సాగాల్సిన ఆవశ్యకత ఎంతోఉంది. 1959లో తీసుకువచ్చిన 'ఆంధ్రప్రదేశ్ పంచాయతీ సమితి, జిల్లాపరిషత్ చట్టాలను' తొలగించి ఆంధ్రప్రదేశ్ మండల ప్రజాపరిషత్‌లు, జిల్లా ప్రజాపరిషత్‌లు, జిల్లాప్రణాళికా అభివృద్ధి సమీక్ష మండళ్ల చట్టం 1986లో ప్రవేశపెట్టారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని మూడంచెలపంచాయితీ రాజ్ నిర్మాణక్రమంలోని బ్లాకు పంచాయితీల స్థానంలో మండల ప్రజాపరిషత్‌లు, జిల్లాపరిషత్‌ల స్థానంలో జిల్లా ప్రజా పరిషత్‌లు ఏర్పాటు చేశారు. రుసుములు, జరిమానాలద్వారా లభించేవనరులు, స్టాంప్‌డ్యూటీపై సర్‌ఛార్జీలోవాటా, భూములపై గ్రామ పంచాయితీ విధించే సెస్సులపై లేవీ వసూళ్లు, కొన్ని ప్రత్యేకమైన పథకాల అమలుకు బ్లాకుబడ్జెట్ నుండి నిధులు, రాష్ట్ర ప్రభుత్వం నుండి వచ్చే కొన్నిసహాయక నిధులు మండల పరిషత్తుకు ఆదాయమార్గాలుగా ఉండేవి. అయితే గతమూడేళ్లుగా నిధులు లేక, వచ్చిననిధులు పక్కదారి పట్టినా అడిగే నాథుడే కరవైయ్యాడనే వాదనలు బలంగా వినిపిస్తున్నాయి. అభివృద్ధి ప్రణాళికల తయారీ, గ్రామపంచాయితీల పర్యవేక్షణ ఎక్కడా కనిపించడం లేదు. దేశంలో మూడంచెల ప్రభుత్వ వ్యవస్థల్లో కిందిస్థాయిలో కీలకంగా పాలన సాగించే పంచాయితీరాజ్ స్థానిక సంస్థలను రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయే విమర్శలు కూడా వస్తున్నాయి. స్థానిక పాలన వారి కనుసన్నల్లో, చెప్పుచేతల్లో ఉంచుకునే ప్రయత్నం చేస్తున్నాయి. దీంతో స్థానికసంస్థల ఆర్థికపరిస్థితిపై, లావాదేవాలపై లేని పెత్తనం చెలాయిస్తున్నాయి. ఈ చర్యల కారణంగానే స్థానికసంస్థలు ఆర్థిక, పాలనా స్వేచ్ఛను కోల్పోతున్నాయనే విషయం ఇప్పుడు తెరమీదికి వస్తోంది. వ్యవసాయరంగం అభివృద్ధి, గ్రామీణ అడవుల పెంపకం, ప్రాథమిక విద్య, ఆరోగ్యం, పారిశుద్ధ్యం, సమాచారం మొదలైన విషయాలకు సంబంధించి ప్రత్యేక పాలన బాధ్యతలు పూర్తిగా విస్మరణను గురవుతున్నాయి. 1992లో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన రాజ్యాంగ సవరణలు 73, 74 ప్రకారం పంచాయితీరాజ్ వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు పలు నిర్ణయాలను తీసుకుంది. వాటిలో ప్రతీఐదేళ్లకు ఒకసారి స్థానికసంస్థల ఎన్నికలు తప్పనిసరిగా నిర్వహించాలని, రాష్ట్రస్థాయి ఎన్నికల సంఘాన్ని ఏర్పాటు చేయాలని, విద్య, వైద్యం, సాగునీరు, తాగునీరు, రోడ్లు వంటి మొత్తం 29అంశాల్లో గ్రామ స్థాయిలో పంచాయితీలకు, మండల స్థాయిలో మండల పరిషత్‌లకు, జిల్లాస్థాయిలో జిల్లా పరిషత్‌లకు, మున్సిపాలిటీ, నగర పాలక సంస్థలకు బాధ్యతలను



రాజ్యాంగం ద్వారా సంక్రమించాయి. అయితే దురదృష్టవశాత్తు ఆ సవరణలకు సంబంధించిన ఫలితాలు ఆచరణలో నేటికీ అమలు కావడంలేదు. దశాబ్దాలుగా ప్రభుత్వాలు పంచాయితీరాజ్ వ్యవస్థను, స్థానిక సంస్థలను నిర్లక్ష్యంతో నిర్వీర్యం చేస్తున్నాయ నేందుకు ఇదే ఉదాహరణగా పేర్కొనవచ్చు. ఎంపీటీసీలు, జడ్పీటీసీలు కొంతకాలంగా అధికారాలు, నిధులు లేక ఉత్సవవిగ్రహాలుగా మిగిలిపోయారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విడిపోయిన తరువాత తెలంగాణా రాష్ట్రంలో నూతన పంచాయితీరాజ్ చట్టం 2018ను ఏర్పాటు చేయడం అత్యంత నాటకీయంగా జరిగిపోయింది. ప్రజాస్వామ్యంలో పరిపాలనా వికేంద్రీకరణకు నమూనాలుగా, ప్రజలకు చేరువగా ఉండే ప్రజాప్రతినిధుల వ్యవస్థకు జీవం పోసే స్థానిక సంస్థలను రాజ్యాంగంలో చెప్పినట్లుగా స్థానిక ప్రభుత్వాలుగా గుర్తించాల్సిన అవసరం ఎంతోఉంది. కేంద్ర ప్రభుత్వం ద్వారా రాష్ట్ర ప్రభు త్వాలు కూడా తన బడ్జెట్‌లో స్థానికసంస్థలకు వాటా నిధులు కేటాయించాలన్న స్థానిక సంస్థల డిమాండ్ దశాబ్దాలు గడిచినా నెరవేరడం లేదు. ప్రస్తుతం స్థానిక సంస్థలు ఆయా నియోజకవర్గ ఎమ్మెల్యేల పెత్తనంలో నలిగిపోతున్నాయి. దీన్ని రాష్ట్ర ప్రభుత్వం, అధికారులు నిరంతరం ప్రోత్సహిస్తున్నారనే విమర్శలూ వస్తున్నా యి.రాజ్యాంగ సవరణలు 73,74కు అనుగుణంగా దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాలలో తప్పనిసరిగా అమలు జరగాలన్న విధి విధా నాలు రావాలి. ఇందుకోసం అవసరమైతే మరో రాజ్యాంగ సవరణ జరగాల్సిన అవసరం ఎంతోఉంది. తద్వారా జాతీయ పంచాయితీ రాజ్ చట్టం ఏర్పాటు జరిగి దేశవ్యాప్తంగా ఒకే పంచాయితీరాజ్ చట్టం అమలుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాల్సిన అవశ్యకత ఎంతో ఉందన్న అభిప్రాయం సర్వత్రా వ్యక్తం అవుతోంది. ఇటువంటి చర్యల మూలంగా జాతీయ పంచాయితీరాజ్ చట్టం ఏర్పాటు జరిగి, దేశవ్యాప్తంగా ఒకే పంచాయితీరాజ్ చట్టం అమలుకు కేంద్రం చర్యలుతీసుకోవాల్సిన ఆవశ్యకత ఉందని భావిస్తు న్నారు. స్థానిక సంస్థలకు కనీసం ఐదేండ్లకు ఒకసారి ఎన్నికలు నిర్వహించడానికి రాష్ట్ర ప్రభుత్వాలు ఇష్టపడటం లేదు. గత్యంతరం లేక న్యాయస్థానాల్లో కేసులువేసి ఎన్నికలు జరుపుకోవాల్సిన దుస్థితికొనసాగుతోంది. రాష్ట్ర ప్రభుత్వాల దయాదాక్షిణ్యాలతో మాత్రమే మనుగడ సాగిస్తున్నాయి. ప్రభుత్వాలు తమబడ్జెట్‌లో ఒక్క రూపాయి కూడా స్థానిక సంస్థలకు కేటాయించకపోవడం బాధాకరం. కేంద్రప్రభుత్వం విడుదలచేస్తున్న ఆర్థికసంఘం నిధులను నిలువునా దోపిడీ చేస్తున్నారన్న ఆరోపణలకు ఇది సాక్షిగా నిలిచిపోతోంది. తెలంగాణ పంచాయితీరాజ్ చట్టం 2018ప్రకారం ఆయా ప్రజాప్రతినిధులు పూర్తిగా కలెక్టర్ ఆధీనంలోకి వెళ్లిపోయారు. స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులను కలెక్టర్‌తన కింది ఉద్యోగులుగా పరిగణించే పరిస్థితి నెలకొని ఉంది. వారిని సస్పెండ్, రిమూవల్ చేసే అధికారాన్ని ఈ నూతన చట్టం కలెక్టర్లకు కట్టబెట్టింది. అంతేకాకుండా నిరంతర రాజకీయాలతో సతమతమయ్యే గ్రామాల్లో నేరుగా ప్రజల ద్వారా ఎన్నికలైన సర్పంచ్ అధికారాలకు కత్తెరవేస్తూ, ఉప సర్పంచ్‌లకు చెక్‌పవర్‌లో జాయింట్ సంతకం ఉండేలా అధికారాలు కల్పించి, రాజకీయ వివాదాలకు తెరతీసినట్లు అయ్యింది. సకాలంలో పనులు నిర్వహించాలని అధికారుల ఒత్తిడి, గ్రామంలో ఒక్క మొక్క చనిపోయినా సర్పంచ్‌దే బాధ్యత అని ప్రభుత్వం... ఇలా ప్రజా ప్రతినిధులపై వేధింపులు కొనసాగిస్తోంది. దీనికి రాజకీయంతోడై అనేక మంది సర్పంచులు నేడు తెలంగాణ రాష్ట్రంలో సస్పెన్షన్‌కు గురై మానసిక వేదన అనుభవిస్తున్నవారు ఎంతో మంది ఉన్నారని స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు చెబుతున్నారు. ●

# గుజరాత్ ఎన్నికల షెడ్యూల్ ప్రకటనలో ఎలాంటి పక్షపాతం లేదు : కేంద్ర ఎన్నికల సంఘం



**న్యూఢిల్లీ, నవంబరు3:** గుజరాత్ ఎన్నికల ప్రకటనలో ఎలాంటి పక్షపాతం చూపలేదని కేంద్ర ఎన్నికల సంఘం తెలిపింది. ఉద్దేశపూర్వకంగానే ఎన్నికల తేదీలను ఆలస్యంగా ప్రకటించారన్న ఆరోపణలను ఇసి తోసిపుచ్చింది. షెడ్యూల్ ఆలస్యానికి కారణాలను చీఫ్ ఎలక్షన్ కమిషనర్(సిఇసి) రాజీవ్‌కుమార్ గురువారం వివరించారు. గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ ప్రకటన విషయంలో కొందరు కావాలనే అపోహలు సృష్టిస్తున్నారని ఆయన అన్నారు. గుజరాత్ అసెంబ్లీ గడువు 2023 ఫిబ్రవరి 18తో ముగియనున్నది. అందువల్ల ఎన్నికలు నిర్వహించేందుకు తగినంత సమయమున్నదని ఆయన అన్నారు. అసెంబ్లీ గడువు ముగిసే తేదీకీ, ఎన్నికల కౌంటింగ్ తేదీకీ మధ్య 72 రోజుల వ్యవధి ఉన్నదని గుర్తు చేశారు. షెడ్యూల్ ప్రకటనకు ముందు తాము పలు అంశాలను పరిగణనలోకి తీసుకుంటామన్నారు. గుజరాత్ ఎన్నికలకు గురువారం నుంచి 38 రోజులపాటు ఎన్నికల కోడ్ అమలులో ఉంటుందన్నారు. ఇది తక్కువ సమయమే అయినా, ఢిల్లీ ఎన్నికల విషయంలోనూ ఇలాగే జరిగిందన్నారు.

షెడ్యూల్ ప్రకటన విషయంలో 100 శాతం నిష్పక్షపాతంగా వ్యవహరించామన్నారు. ఒకటి, రెండు రోజులముందే ప్రకటన చేయాలనుకున్నామని, మోర్బీ విషాద ఘటన వల్ల కాస్త ఆలస్యమైందని రాజీవ్‌కుమార్ వివరణ ఇచ్చారు. బుధవారం వరకూ గుజరాత్‌లో సంతాపదినాలు పాటించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. గుజరాత్ ఎన్నికల ప్రకటనను ఉద్దేశపూర్వకంగానే ఆలస్యం చేశారని ప్రతిపక్షాలు విమర్శించాయి. ఆ నేపథ్యంలోనే ఇసి వివరణ ఇచ్చింది.

# భద్రతా మండలిలో రష్యా తీర్మానంపై ఓటింగ్‌కు భారత్ దూరం



## బ్రిటన్, అమెరికా, ఫ్రాన్స్‌లదీ అదే దారి

**ఐక్యరాజ్యసమితి, నవంబరు 3:** రష్యాప్రాయోజిత తీర్మానంపై ప్రవేశపెట్టిన ఓటింగ్‌కు ఈసారి భద్రతా మండలిలో భారత్ గైర్హాజరయింది. ఓటింగ్‌కు దూరంగా ఉంది. ఉక్రెయిన్ జీవా యుధాల ప్రయోగానికి కృషిచేస్తోందని వెంటనే చర్యలు తీసుకోవాలని రష్యాప్రవేశపెట్టిన తీర్మానంపై భద్రతా మండలి ఓటింగ్‌కు ప్రతిపాదించింది. అయితే ఈ ఓటింగ్‌లోసభ్యదేశంగా ఉన్న భారత్ ఓటింగ్‌కు పాల్గొనకుండా దూరంగా ఉంది. సైనిక చర్యల్లోభాగంగానే ఉక్రెయిన్ జీవాయు ధాలను ప్రయోగించేందుకు ప్రయోగ శాలల్లో ముమ్మరంగా పనిచేస్తోందని, అయితే ఈ చర్యలు జీవాయుధాల వినియోగంపై ఉన్న నిషేధ ఒప్పందాన్ని ఉల్లంఘించడమేనని రష్యా వాదించింది. కేవలం రష్యా, చైనాలు మాత్రమే ఇందుకు అనుకూలంగా ఓటువేయగా అమెరికా, బ్రిటన్; ఫ్రాన్స్ వ్యతిరేకంగా ఓటువేసాయి. ఇతర మండలిసభ్యులు భారత్‌తో సహా అందరూ ఓటింగ్‌కు హాజరు కాలేదు. భద్రతామండలిలో భారత్‌తరపున కౌన్సెలర్ అమర్‌నాథ్ మాట్లాడుతూ ఎలాంటి వివక్షలేని నిరాయుధీకరణ ఒప్పందం జరిగిందని, సామూహిక విధ్వంసానికి వినియోగించే ఎలాంటి జీవాయుధాలనయినా వినియోగించకూడదన్న ఒప్పందంకు అనుగుణంగా ఆధారాలు లేవని వెల్లడించింది. భద్రతా మండలికి ఘనా అధ్యక్ష స్థానంలో ఉంది. జీవాయుధాలు వినియోగించకుండా సభ్యదేశాలు ఆనాటి ఒప్పందంపై విశేష కృషిచేయాల్సినఅవసరం ఉందని భారత్ అభిప్రాయపడింది. అమెరికా రాయబారి లిండా థామస్ గ్రీన్‌ఫీల్డ్ తన ప్రకటనలో రష్యా ఆరోపిస్తున్న ఉక్రెయిన్‌లో అలాంటి ఆయుధాలు ఎక్కడా ఉన్నట్లు ఆధారాలు చూపించ లేకపోయిందని, అందువల్లనే ఈ తీర్మానానికి వ్యతిరేకంగా ఓటు వేస్తున్నట్లు వెల్లడించింది. అపనమ్మకం, అగౌరవం, ఎలాంటి నిర్ధారిత సమాచారం లేకుండా రష్యా ఈ తీర్మానం ప్రతిపాదించిందని ఆమె పేర్కొన్నారు. అయితే మండలిపై ఉన్న అపార గౌరవంతోనే ఈ తీర్మానాన్ని వ్యతిరేకిస్తున్నట్లు లిండాథామస్ వెల్లడించింది. రష్యాకు చెందిన తొలి డిప్యూటి శాశ్వతప్రతినిది దిమిత్రి పోల్యాన్స్కీ మాట్లాడుతూ ఈ తీర్మానం భద్రతా మండలిచరిత్రలోనే కీలకమైలురాయి వంటిదని పేర్కొన్నారు. తీర్మానం విఫలం అయినా కూడా రష్యా బయలాజికల్ టాక్సిన్ ఆయుధ అంతర్జాతీయ సదస్సు ఒప్పందాలను గౌరవిస్తుందని అన్నారు. ఇకపై ఉక్రెయిన్ ప్రాదేశిక ప్రాంతంలోనే ఈ ఆయుధాలను తయారుచేస్తున్నారన్న ఆధారాలను మరింతగా సాధిస్తామని ఆయన చెప్పారు. ఇందుకు సంబంధించిన కుట్రదారులు ఉక్రెయిన్‌కు మద్దతిస్తే అంతర్జాతీయ సమాజానికి ఎంతో ప్రమాదకరమని డిమిత్రి వ్యాఖ్యానించారు. అయితే వీటిపై అమెరికా రాయబారి ఘాటుగా స్పందిస్తూ రష్యా అవాస్తవాలు, వక్రభాష్యాలకు మైలురాయి వంటిదని ప్రస్తుతంప్రపంచం మొత్తం పరిశీలిస్తోందని వెల్లడించారు. జెనీవాసదస్సులోనే రష్యా లేవనెత్తిన అంశాలు నిరాధారమైనవని మెజార్టీ దేశాలు వెల్లడించిన అంశాన్ని ఆమె గుర్తుచేసారు. ఆనాటి జీవాయుధ నిషేధ ఒప్పంద సదస్సులో జరిగిన చర్చలు, తీర్మానాలకు అనుగుణంగానే చర్చలు కొనసాగాల్సిన అవసరం ఉందని, అంతేఆకుండాశాస్త్రీయ,సాంకేతిక సమాచారం మార్పిడిపైనా దృష్టిపెట్టాల్సిన అవసరం ఉందన్నారు. సదస్సులోని 10వ అధికరణం పూర్తిగా అమలుకావాల్సిన అవసరం ఉందన్నారు. జీవాయుధ సంబంధిత చర్యలు శాంతియుత వాతావరణానికి విఘ్నం కలిగిస్తాయన్నారు. ఉక్రెయిన్‌లో జరుగుతున్న ప్రత్యేక సైనిక చర్యలలో భాగంగానే రష్యా సమాఖ్య కీలక సమాచారం సేకరించిందని, మిలిటరీ జీవాయుధ తయారీకి సంబంధించిన పత్రాలు, సాక్ష్యాలను కూడా సేకరించినట్లు రష్యా ప్రతినిది నెబెంజియా ఆరోపించారు. ఈ తయారీ అమెరికా మద్దతుతో ఉక్రెయిన్ మిలిటరీ బయ లాజికల్ ప్రాంతంలోనే జరుగుతోందనిడా నెబెంజియా ఆరోపించారు.

# ఒక్కరోజులో కరోనా కేసులు 1316, మృతులు 4

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,57,149

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,నవంబర్3:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 1316 కేసులు నమోదయ్యాయి. నలుగురు మరణించారు.ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,57,149కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,10,590మంది కోలుకోగా 16,098మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,461కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.78 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది.మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,32,465కి చేరగా, 79,82,418 మంది వరకు కోలుకున్నారు.1,48,389మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,22,408కి చేరింది.అందులో 67,47,899మంది కోలుకున్నారు.71,393మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,69,207కి చేరింది. అందులో 40,26,734మంది కోలుకున్నారు. 40,299మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య 35,92,326కి చేరింది. అందులో 35,52,883మంది కోలుకున్నారు.38,048మంది మరణించారు.

# దేశంలో తొలి ఓటరు

## 106 యేళ్ల వయసులో ఓటు హక్కు వినియోగం



**సిమ్లా, నవంబరు 3:** ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించేందుకు బద్ధకిస్తున్న అక్షరాస్యుల, యువతకు 106 యేళ్ల వృద్ధుడు ఆదర్శంగా నిలిచాడు. హిమాచల్ ప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకున్నారు. హిమాచల్ అసెంబ్లీకి ఈ నెల 12వ తేదీన ఎన్నికలు జరుగుతాయి. ఈ క్రమంలో వృద్ధుల కోసం ఎన్నికల సంఘం పోస్టల్ బ్యాలెట్ ఏర్పాటు చేసింది. దీనికి కిన్నౌర్ జిల్లాకు చెందిన 106 ఏళ్ల శ్యామ్ శరణ్ నేగికి రెడ్ కార్పెట్ పరిచి ఆయనకు స్వాగతం పలికింది. వయసులో మాత్రమే కాకుండా నేగికి మరో ప్రత్యేక కూడా ఉంది. ఆయన స్వతంత్ర భారతదేశ మొదటి ఓటరు కావడం విశేషం. అందుకే ఆయన ఓటును నమోదు చేసుకోవడానికి ప్రత్యేక ఏర్పాటు చేసినట్లు కిన్నౌర్ డిప్యూటీ కమిషనర్ అబిద్ హుస్సేన్ తెలిపారు. నేగి పోలింగ్ స్టేషన్‌కు వచ్చి ఓటు వేసేందుకు ఆసక్తి చూపించినా అనారోగ్యం కారణంగా పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకున్నారని చెప్పారు. తన తండ్రి 1951లో ఓటు వేసి మొదటి ఓటరు అయ్యారని శ్యామ్ శరన్ నేగి చిన్న కుమారుడు చందన్ ప్రకాష్ తెలిపారు. ఇప్పటికీ ఎన్నికల ప్రక్రియకు సహకరిస్తూ ప్రజల్లో స్ఫూర్తిని నింపుతున్నారని తెలిపారు. ఈ వయసులో కూడా ఓటు వేయడం ద్వారా పౌరుడిగా తన కర్తవ్యాన్ని కొనసాగిస్తున్నారని అన్నారు. నేగి హిమాచల్ ప్రదేశ్‌కు జరిగిన ప్రతి అసెంబ్లీ ఎన్నికల్లో ఓటు వేశారు. ఆయన ఓటు హక్కు వినియోగించుకోవడం ఇది 34వ సారి కావడం విశేషం.

# ప్రశాంతంగా ఆరు రాష్ట్రాల్లో ఉప ఎన్నికల పోలింగ్



**న్యూఢిల్లీ, నవంబరు 3:** దేశంలోని ఆరురాష్ట్రాల్లోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు జరిగిన ఉప ఎన్నికలో గురువారం పోలింగ్ ముగిసింది. బిజెపి ఇతర ప్రాంతీయ పార్టీలమధ్య హోరాహోరీ పోరుకు ప్రతీకగా నిలిచింది. బీహార్‌లోని మొకామా, గోపాల్‌గంజ్ నియోజకవర్గాలు, మహారాష్ట్రలోని అంధేరి తూర్పు హర్యానాలోని అడంపూర్, తెలంగాణలోని మునుగోడు, ఉత్తరప్రదేశ్‌లోని గోలా గోరఖ్‌నాథ్, ఒడిశాలోని థామ్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గాల్లో పోలింగ్ జరిగింది. ఉప ఎన్నికలు జరిగిన ఏడుస్థానాల్లో బిజెపికి మూడు కాంగ్రెస్‌కు రెండు శివసేన ఆర్జెడిలకు ఒక్కోసీటు చొప్పున వచ్చాయి. ఉప ఎన్నికల్లో గెలుపు అసెంబ్లీల్లో తమస్థానానికి అసంభవం అయినప్పటికీ పార్టీలు పోటీని తేలికగా తీసుకోకుండా హైపిచ్‌ప్రచారంనిర్వహించాయి. ఉదయం ఏడు గంటలకు ప్రారంభం అయిన పోలింగ్ సాయంత్రం ఆరుగంటలకు ముగిసింది. ఉత్తరప్రదేశ్‌లోని గోలా గోరఖ్‌నాథ్‌సీటును బజిఎపి పాలిత ఒడిశాలోని థామ్‌నగర్‌లోను బిజెపి నిలుపు కునేందుకు యత్నిస్తోంది. సాను భూతి ఓట్లను ఆసరా చేసుకుని మరణించిన సిట్టింగ్ ఎమ్మెల్యేల కుమారులను ఉప ఎన్నికల్లో నిలిపింది. అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద వెబ్‌కాస్టింగ్ చేసినట్లు పోలింగ్ అధికారులు తెలిపారు. మధ్యాహ్నం మూడు గంటలు దాటే సమ యానికి 45 శాతానికిపైగా ఓటింగ్ నమోదయింది. హర్యా నాలోని ఆదంపూర్ అసెంబ్లీసెగ్మెంట్‌లో గుడువుకు గంటముందు సుమారు 70శాతం పోలింగ్‌ణ మోదయినట్లు తెలుస్తోంది.ఐదు దశాబ్దాల కుటుంబకోటను భజన్‌లాల్‌కుటుంబం నిలబెట్టు కుంటుందా అనేది ఉప ఎన్నికల ఫలితం తెలుస్తుంది. 1.71 లక్షలమంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారు.

ఆరవ తేదీ ఓట్లలెక్కింపుజరుగుతుంది. మధ్యాహ్నం మూడు గంటల సమయానికి యుపిలోని గోలా గోరక్‌నాథ్ నియోజకవర్గంలో 55.05శాతం, ఒడిశాలోని ధామ్‌నగర్ నియోజకవర్గంలో 66.63శాతం, తెలంగాణలోని మునుగోడులో 77.55 శాతం, బీహార్‌లోని మ ఒకామా, గోపాల్‌గంజ్ నియోజక వర్గాల్లో మోకామా 52.47శాతం, గోపాల్‌గంజ్ 48.35శాతంగా సాయంత్రం ఐదుగంటల సమయానికి నమోదయ్యాయి. హర్యానాలో 75.25శాతం, మహారాష్ట్రలోని అంధేరి ఈస్ట్‌లో 31.74శాతం చొప్పున సాయంత్రి ఐదుగంటల సమయానికి నమోదయినట్లు ఎన్నికల అదికారులు తెలిపారు.

# ఒక్క ఉదాహరణ చూపితే రాజీనామా చేస్తా మీరు సిద్ధమా?: కేరళ సిఎంకు గవర్నర్ సవాల్



**తిరువనంతపురం, నవంబర్ 3:** కేరళ ముఖ్యమంత్రి, ఆ రాష్ట్ర గవర్నర్ మధ్య వివాదం మరింత ముదురుతోంది. ఇటీవలే విశ్వవిద్యాలయాల విసిల రాజీనామాలపై వివాదం తలెత్తిన విషయం విదితమే. సిఎం, గవర్నర్‌ల మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది. తాజాగా ముఖ్యమంత్రి పినరయి విజయన్‌కు సవాల్ విసిరారు గవర్నర్ ఆరిఫ్ మహ్మద్ ఖాన్. యూనివర్సిటీల వైస్ ఛాన్సలర్ల నియామకంలో రాజకీయ జోక్యం ఉందని ముఖ్యమంత్రి సిఎం చేసిన ఆరోపణలను తోసిపుచ్చారు. ఆర్‌ఎస్‌ఎస్‌కు చెందిన వారిని తీసుకొచ్చేందుకే ఈ పని చేస్తున్నానని వారు తరచుగా చెబుతున్నారు. ఆర్‌ఎస్‌ఎస్ కాకుండా, ఏ వ్యక్తినైనా నా అధికారంతో నామినేట్ చేసినట్లయితే నేను రాజీనామా చేస్తా. దానిని నిరూపించకపోతే ఆయన రాజీనామా చేసేందుకు సిద్ధమేనా? నేను సమాంతర ప్రభుత్వాన్ని నడుపుతున్నానని సిఎం చెబుతున్నారు. వారు విద్యారంగాన్ని మెరుగుపరుస్తున్నట్లు చెబుతున్నారు. సరైన అర్హత లేని, అనర్హులైన సిపిఎం లీడర్ల బంధువులతో నియామకాలు చేపట్టి ఎలా సాధిస్తారు?' అని సిఎంపై విమర్శలు గుప్పించారు గవర్నర్ ఆరిఫ్ ఖాన్. కొద్ది రోజుల క్రితం సంచలనంగా మారిన బంగారం స్మగ్లింగ్ కుంభకోణంపైనా విమర్శలు గుప్పించారు గవర్నర్. స్మగ్లింగ్ కార్యకలాపాలను ముఖ్యమంత్రి కార్యాలయం ప్రోత్సహిస్తున్నట్లు గమనిస్తున్నానని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి కార్యాలయం, సిఎంకి సన్నిహితులైన వారు స్మగ్లింగ్ చేస్తే తాను జోక్యం చేసుకునేందుకు కారణాలు ఉన్నాయని స్పష్టం చేశారు.

# పట్టాలపైకి 25 వందేభారత్ హైస్పీడు రైళ్లు

న్యూఢిల్లీ, నవంబరు 3: భారత్‌లో దేశవ్యాప్తంగా ప్రస్తుత ఒమూడు వందేభారత్ సెమీ హైస్పీడ్ రైళ్లు నడుస్తున్నాయి. త్వరలోనే మరో 25 వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లనుప్రవేశపెట్టేందుకు కేంద్రం సిద్ధం అవుతోంది. వచ్చే ఏడాది మార్చినాటికి కొత్త వందేభారత్‌రైళ్లను రుగులు తీయించేలక్ష్యంతో భారత్ రైల్వేశాఖప్రణాళికలు అమలుచేస్తోంది. వందేభారత్ 2.0 రైళ్లను చెన్నైలోని ఇంటిగ్రల్ కోచ్‌ఫ్యాక్టరీలో తయారుచేస్తున్నారు. ఈ ఆర్థిక సంవత్సరానికి 27 వందేభారత్ రైళ్లను తయారుచేయాలని కోచ్‌ఫ్యాక్టరీ లక్ష్యంగా ఉంది. 2019లో దేశంలో తొలి వందేభారత్‌రైలు అందుబాటులోకి వచ్చింది. ఇది న్యూఢిల్లీ వారణాసి మధ్య ప్రయాణిస్తుంది. రెండో వందేభారత్ రైలును న్యూఢిల్లీ శ్రీమాతా వైష్ణోదేవి మార్గంలో ప్రవేశపెట్టారు. ఇటీవల ప్రధానిమోడీ మూడో వందేభారత్ రైలును ప్రారంభించారు. ఇది గాంధీనగర్ ముంబయి మార్గంల ోప్రయాణిస్తోంది.

# 63.66 కోట్లకుపెరిగిన ప్రపంచ వైరస్‌కేసులు 65.99 లక్షలకు చేరుకున్న మరణాలు

**జెనీవా, నవంబరు 3:** ప్రపంచదేశాల్లోకరోనా కేసులు విజృంభిస్తున్నాయి. చిన్నదేశాలు వైరస్ తాకిడికి మరింతగా సతమతం అవుతున్నాయి. గురువారం నాటికి ప్రపంచదేశాల్లో మొత్తం 63.66 కోట్లమందికికరోనాసోకి వారిలో 65.99 లక్షలమంది చనిపోయారు. మరో 36,216 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 61.59 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.40 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుత ోపోరాటం చేస్తున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 23.46 కోట్లమందికి కరోనాసోకి వారిలో 19.43 లక్షల మంది చనిపోయారు. మరో 7692 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 22.78 కోట్లకు పైగా నమోదుకాగా మరో 48.50 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాడుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.79 కోట్లమందికి కరోనాసోకి వారిలో 15.53 లక్షలమంది చనిపోయారు. మరో 7842 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.34కోట్లకుపైగా నమోదుకాగా మరో 29.83 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాడుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం కరోనా కేసులు 19.42కోట్లకుపైగా నమోదయి వారిలో 14.89 లక్షల మంది చనిపోయారు. రికవరీలు 18.75 లక్షలకుపైగా నమోదుకాగా మరో 51.80 లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. దక్షిణఅమెరికా దేశాల్లో మొత్తం 6.44 కోట్లకుపైగా కరోనా కేసులునమోదుకాగా వారిలో 13.33 లక్షల మంది చనిపోయారు. మరో 10,131 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.28లక్షలకుపైగా నమోదుకాగా 3,17,546 మంది పరిస్థితి మరింతగా ఆందోళనగా ఉంది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.26కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 2,57,879 మంది చనిపోయారు. రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,13,506 మంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటం చేస్తున్నారు. 19 ద్వీపకల్పదేశాల పరంగాచూస్తే మొత్తం 1.26 కోట్లకుపైగా కరోనా కేసులునమోదుకాగా వారిలో 21,599 మందిచనిపోయారు. రికవరీలు 1.23 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2,57,566 మంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే వైరస్‌తో సతమతం అవుతున్నట్లు ప్రపంచ ఆరోగ్యసంస్థకు నివేదికలందాయి.

# రెండు రోజుల చైనా పర్యటనలో పాక్ ప్రధాని షెహాబాజ్ షరీఫ్

**బీజింగ్, నవంబరు 3:** పాకిస్థాన్‌లో పనిచేసే తమ దేశ పౌరుల భద్రత గురించి చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ ఆందోళన వ్యక్తం చేశారు. వారికి సురక్షిత వాతావరణం కల్పిస్తారనే ఆశాభావం వ్యక్తం చేశారు. చైనా,పాకిస్థాన్ ఆర్థిక నడవాకు చెందిన పలు ప్రాజెక్టుల్లో చైనా వాసులు పనిచేస్తున్నారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ చైనా వెళ్లారు. రెండు దేశాల మధ్య స్నేహాన్ని బలోపేతం చేసుకోవడంపై, 6,000 కోట్ల డాలర్ల సిపెక్‌ను వేగంగా ముందుకు తీసుకెళ్లడం గురించి చర్చించారు. ప్రధాని హోదాలో షెహబాజ్ బీజింగ్ వచ్చి జిన్‌పింగ్‌తో సమావేశమవడం ఇదే ప్రథమం. పాకిస్థాన్‌లో ఉన్న చైనా ప్రజల భద్రతపై తీవ్ర ఆందోళన చెందుతున్నారు. చైనా సంస్థలు, ప్రజలకు మెరుగైన, సురక్షితమైన వాతావరణాన్ని పాక్ కల్పిస్తుందని భావిస్తున్నాం అని ఈ సమావేశంలో జిన్‌పింగ్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఇదిలా ఉంటే శ్రీలంకలా తాము ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోకుండా సాయం చేయాల్సిందిగా పాక్ ప్రధాని షెహబాజ్ ఈ పర్యటనలో చైనాకు విజ్ఞప్తి చేశారు.

# అవినీతి ఏరూపంలో ఉన్నా నిర్మూలించాల్సిందే విజిలెన్స్ వారోత్సవాల్లో ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ, నవంబరు 3:** అవినీతిని ఎట్టిపరిస్థితుల్లోను ఉపేక్షించేదిలేదని ప్రధానిమోడీ స్పష్టంచేసారు. ఢిల్లీలోని విజ్ఞాన్‌భవన్‌లోజరిగిన విజిలెన్స్ వారోత్సవాలనుద్దేశించి గురువారం ప్రధాని కీలక ఉపన్యాసంచేసారు. అవినీతి, అవినీతిపరులకు వ్యతిరేకంగా వ్యవహరించే విషయంలో ఏజెన్సీలు, అధికారులు భయపడాల్సిన అవసరం కానీ, రక్షణాత్మకంగా వ్యవహరించాల్సిన అవసరం కానీ లేవన్నారు. అవినీతిపరులు ఎట్టిపరిస్థితుల్లోనూ తప్పించుకోకూడదన్నారు. అటువంటి వారికి రాజకీయ సామాజిక రక్షణ కూడా లభించకూడదన్న అభిప్రాయాన్ని వ్యక్తంచేసారు. అవినీతి అన్నది ఒక దెయ్యం లాంటిదని, అలాంటివాటికి దూరంగా ఉండాలని, గడచిన ఎనిమిదేళ్లనుంచి వ్యవస్థను మార్చేందుకు కృషిచేస్తున్నామని, చాలా సందర్భాల్లో అవినీతికి పాల్పడిన వారు, అభియోగాలు రుజువై జైలుకు వెళ్లొచ్చినాకానీ కీర్తించబడుతున్నారని అన్నారు. భారత సమాజానికి ఇదేమీ మంచి పరిస్థితి కాదని నేడుకూడా అవినీతిపరుగలను సమర్థిస్తూ కొందరుమాట్లాడుతున్నారని, సమాజం పట్ల వారికున్న బాధ్యత కర్తవ్యాన్ని తెలియజేయాల్సిన అవసరం ఉందని ప్రధానిమోడీ తెలిపారు. అవినీతిపరుగులు ఎంతటి శక్తివంతులైనా వారిపై చర్యలు తీసుకునే విషయంలో ఎలాంటి ఒత్తిళ్లకు లొంగిపోకుండా ధృఢంగా వ్యవహరించాలని దర్యాప్తు ఏజెన్సీలకు ప్రధానిసూచించారు. అవినీతిపరుగులు తప్పించుకోకుండాచూడాలనికోరారు.



# మళ్లీ క్షిపణులను ప్రయోగించిన ఉత్తర కొరియా

## జపాన్, దక్షిణ కొరియా ఆగ్రహం

**ప్యాంగ్యాంగ్, నవంబరు 3:** నార్త్ కొరియా మరోసారి బాలిస్టిక్ క్షిపణులను ప్రయోగించింది. కాగా జపాన్‌లోని సముద్రం మీదుగా రాడర్‌లో ఈ దృశ్యాలు నమోదవడంతో జపాన్ ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు. ఇప్పటి వరకు ఎలాంటి నష్టం జరగలేదని జపాన్ ప్రభుత్వం తెలిపింది. నార్త్ ఈస్టర్న్ ప్రాంతంలో నివసించే తమ దేశ ప్రజలను అప్రమత్తం చేసింది. ఇళ్లలోనే ఉండాలని ప్రజలకు సూచించింది. జపాన్ రక్షణ శాఖ మంత్రి యసుకజు హమదా మాట్లాడుతూ, తొలి మిసైల్ గురువారం ఉదయం 7.40 నిమిషాలకు ప్రయోగించినట్లు తెలిపారు. జపాన్ మీదుగా ఈ మిసైల్ ప్రయోగం జరిగిందని రాడర్‌లో ఈ విషయం స్పష్టమైనట్లు తెలిపారు. ఈ విషయమై దర్యాప్తు చేపట్టామన్నారు. 1953 తర్వాత వరుసగా 23 స్వల్ప శ్రేణి బాలిస్టిక్ క్షిపణులను నార్త్ కొరియా జపాన్ సముద్రం, యెల్లో సముద్రంలోకి ప్రయోగించిన మరుసటి రోజే ఈ చర్యకు నార్త్ కొరియా పాల్పడింది. జపాన్ ప్రధాని కార్యాలయం ఈ సందర్భంగా పలు సూచనలు చేసింది. కచ్చితమైన సమాచారాన్ని తమ దేశ ప్రజలకు అందించాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించింది. విమానాల భద్రతను పెంచాలని తెలిపింది. అధికారులు ఇచ్చే సూచనలను తప్పకుండా పాటించాలని ప్రజలను కోరింది. సౌత్ కొరియా రిజియన్‌లో మూడు క్షిపణులను ప్రయోగించిన అనంతరం జపాన్ ప్రభుత్వం అప్రమత్తమైంది.

# ఎర్రకోటపై దాడి కేసులో ఆరిఫ్ మరణశిక్షను సమర్థించిన సుప్రీంకోర్టు



**న్యూఢిల్లీ, నవంబరు3:** ఎర్రకోటపై దాడికి పాల్పడిన కేసులో లష్కరే తోయిబా ఉగ్రవాది మహ్మద్ ఆరిఫ్ అలియాస్ అష్ఫాక్‌కు విధించిన మరణశిక్షను సుప్రీంకోర్టు ధ్రువీకరించింది. మరణశిక్షను సవాల్ చేస్తూ ఆరిఫ్ వేసిన రివ్యూ పిటిషన్‌ను తిరస్కరిస్తూ గురువారం తీర్పు వెల్లడించింది. నిందితుడు నేరం చేసినట్లు రుజువైనందున రివ్యూ పిటిషన్‌ను తిరస్కరిస్తున్నట్లు చీఫ్ జస్టిస్ యుయు లలిత్ నేతృత్వంలోని ధర్మాసనం స్పష్టం చేసింది. 2000 సంవత్సరం డిసెంబర్ 22న ఢిల్లీలోని ఎర్రకోటపై ఎల్‌ఇటి ఉగ్రవాదులు జరిపిన దాడిలో ఇద్దరు సైనికులుసహా ముగ్గురు మరణించారు. ఈ కేసులో అరెస్టయిన ఆరిఫ్‌నకు 2005లో ట్రయల్ కోర్టు ఉరిశిక్ష విధించింది. ట్రయల్ కోర్టు తీర్పును సమర్థిస్తూ ఢిల్లీ హైకోర్టు 2007లో ఆదేశాలు జారీ చేసింది. ఆ తర్వాత దీనిపై వేసిన రివ్యూ పిటిషన్‌ను 2011లో ఓసారి సుప్రీంకోర్టు కొట్టివేసింది. అయితే, రివ్యూ పిటిషన్‌పై మరోసారి విచారించాలని 2016లో సుప్రీంకోర్టు నిర్ణయించింది. ఆమేరకు ఇప్పుడు విచారణ అనంతరం మరణశిక్షను సమర్థిస్తూ తీర్పు వెల్లడించింది.

# బీహార్ మహాఘట్‌బంధన్ కూటమిలో ఉప ఎన్నికల చిచ్చు జోస్యం చెప్పిన ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్



**పాట్నా, నవంబరు3:** బీహార్ జెడియు, ఆర్జెడీ సంకీర్ణ ప్రభుత్వం నేడు తొలి పరీక్షను ఎదుర్కొంటోంది. ఈ రాష్ట్రంలో రెండు నియోజకవర్గాలకు నేడు ఉప ఎన్నిక జరుగుతోంది. మోకమా, గోపాల్‌గంజ్ నియోజకవర్గాల్లో గురువారం ఉదయం పోలింగ్ మొదలైంది. ఈ ఎన్నికలపై ప్రముఖ ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఉప ఎన్నికల ఫలితాలు మహాగట్‌బంధన్ కూటమిలో చిచ్చురేపుతాయని జోస్యం చెప్పారు. జెడియుపై ప్రజల్లో విశ్వాసం తగ్గింది. గత ఆరేళ్లుగా నితీష్ కూటములతో 10 ప్రయోగాలు చేశారు. ఇప్పుడు ఆర్జెడి, జెడియు చేతులు కలిపి బిజెపికి గట్టి పోటీ ఇస్తున్నానని భావిస్తున్నారు. కానీ ఆ కూటమిలో అంతర్గత విభేదాలు తప్పవు. ఈ ఉప ఎన్నికల ఫలితాల తర్వాత అవన్నీ బయటకు వస్తాయి అని పికె వ్యాఖ్యానించారు. గోపాల్‌గంజ్‌లో సిట్టింగ్ ఎమ్మెల్యే సుభాష్‌సింగ్ మరణంతో ఇక్కడ ఉప ఎన్నిక అనివార్యమైంది. ఈ ఎన్నికల్లో బిజెపి నుంచి సుభాష్ భార్య కుసుమా దేవి పోటీ చేస్తుండగా మహాఘట్‌బంధన్ తరపున ఆర్జెడీ నేత మోహన్ గుప్తాబరిలో ఉన్నారు. మోకమాలో సిట్టింగ్ ఎమ్మెల్యే అనంత్‌సింగ్‌పై అనర్హత వేటు పడటంతో ఉప ఎన్నిక నిర్వహించాల్సి వచ్చింది. ఇక్కడ నుంచి ఆర్జెడి తరపున అనంత్ భార్య నీలామాదేవి, బిజెపి నుంచి సోనమ్ దేవీ పోటీ చేస్తున్నారు. బీహార్‌తో సహా మొత్తం ఆరు రాష్ట్రాల్లోని ఏడు శాసనసభ నియోజకవర్గాలకు నేడు ఉప ఎన్నికల పోలింగ్ జరుగుతోంది. తెలంగాణలోని మునుగోడు, మహారాష్ట్రలోని అంధేరీ, హరియాణాలోని అదంపూర్, ఉత్తరప్రదేశ్‌లోని గోలా గోరఖ్‌నాథ్, ఒడిశాలోని ధామ్‌నగర్‌లో ఓటింగ్ కొనసాగుతోంది. నవంబరు 6న ఈ ఎన్నికల ఫలితాలు వెలువడనున్నాయి.

# ఢిల్లీలో భారీగా పెరిగిన వాయుకాలుష్యం

**న్యూఢిల్లీ, నవంబరు 3:** మా పిల్లలు శ్వాస పీల్చుకోవడానికి కష్టపడుతున్నారని ఢిల్లీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చలికాలం, పొరుగు రాష్ట్రాల్లో పంట వ్యర్థాల దహనం, వాహనాల నుంచి వచ్చే పొగతో దేశ రాజధానిలో గాలి నాణ్యత దారుణంగా పడిపోయింది. ఫలితంగా గురువారం ఉదయం వాయు నాణ్యత సూచి 408గా నమోదైంది. ఈ సూచీలో 401 నుంచి 500 మధ్య ఉంటే దానిని తీవ్రస్థాయిగా పరిగణిస్తారు. వాయు నాణ్యత దారునంగా పడిపోవడంతో ఢిల్లీవాసులు ఆ విషపూరితమైన గాలినే పీల్చుకోవాల్సిన పరిస్థితి తలెత్తింది. ఇది వృద్ధులు, పాఠశాలలకు వెళ్లే పిల్లలపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ఈ గాలిని ఇలాగే పీలిస్తే, తీవ్రమైన ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని వైద్యులు హెచ్చరిస్తున్నారు. బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ దీనిపై ప్రభుత్వానికి ఓ విజ్ఞప్తి చేసింది. గాలి నాణ్యత మెరుగుపడే వరకు పాఠశాలలు మూసివేయాలని కోరింది. ప్రస్తుతం ప్రభుత్వం ఈ ప్రతిపాదనను పరిశీలిస్తోంది. తల్లిదండ్రులు మాత్రం పాఠశాలలు మూసివేయడం వంటి తాత్కాలిక చర్యలు కాకుండా సమస్యను పరిష్కరించాలన్నారు.

## పాలకొల్లులో నల్లజెండాలతో ప్రదర్శన




**నరసాపురం (పాలకొల్లు) - ప్రభాతవార్త :** వాణిజ్యకేంద్రమైన పాలకొల్లులో వైఎస్సార్ పార్టీ అప్రజాస్వామిక విధానాలను ఎండగడుతూ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు ఆధ్వర్యంలో దేశం శ్రేణులు బిసి నాయకులు ప్రదర్శన జరిపారు. గురువారం 160 అడుగుల భారీ నల్ల జెండాతో మెయిన్‌రోడ్డులో అటు ఇటు శ్రేణులు పట్టుకుని అయ్యన్న అరెస్టును తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో రామానాయుడు జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలనపై విరుచుకుపడ్డారు. పోలీస్ రాజ్యంగా రాక్షస పాలనగా ముఖ్యమంత్రి రాష్ట్రాన్ని మార్చివేసి తెలుగుదేశం పార్టీ వారిని దారుణంగా హింసిస్తున్నారన్నారు. అయ్యన్నపాత్రుడు ఆయన కుమారుడు రాజేష్ అరెస్టుకు కారణంగా చెప్పగలరాని ప్రశ్నించారు. తొలుత జాతీయ నాయకుల విగ్రహాలకు పూలమాలలు వేసి వినతిపత్రాలు ఇచ్చారు.

## ఏలూరులో ఐదు టన్నుల బియ్యం స్వాధీనం

**ఏలూరు అర్బన్ - ప్రభాతవార్త :** రూపాయికే ఇస్తున్న కిలోబియ్యం. రోజూ ఏదో ఒకచోట నుండి రొక్కలొచ్చి ఎగిరిపోతున్నాయి. దొరికితే దొరికినట్టు. ఉమ్మడి పశ్చిమగోదావరిజిల్లాలో ప్రతిరోజూ ఏదో మూల పి.డి.ఎస్. బియ్యం పట్టివేత సమాచారం వెలుగుచూస్తూనేవుంది. గురువారం తెల్లవారుజామున 4.30ని.లకు అగిరిపల్లి-గన్నవరం రోడ్డులో విజిలెన్స్, పౌరసరఫరాలు, రెవెన్యూ శాఖాధికారులు నిఘా పెట్టడంతో ఎపి.38టిటి 0243 నంబరు గల వాహనంలో అక్రమంగా తరలిస్తున్న ఐదు టన్నుల పి.డి.ఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకుని వాహనదారులపై కేసు నమోదుచేసారు. బియ్యం అక్రమ రవాణాపై విచారణ జరుగుతోందని జిబిఎ జి. వెంకటేశ్వరరావు, విజిలెన్స్ అధికారి వి. శివరామకృష్ణ తెలిపారు.

## తిరుమల ఘాట్‌లో రాజమండ్రివాసుల హాల్‌చల్ వాహనం వదలి లోయవైపు పరుగులు తీసిన యువకులు

**తిరుమల,నవంబర్ 3ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల రెండోఘాట్‌లో రాజమండ్రివాసులు అర్ధాంతరంగా కారును ఆపి హాల్‌చల్ చేశారు. వారిలో ఇద్దరు యువకులు ఉన్నారు. గురువారం ఉదయం రాజమండ్రి వాసులు కారులో తిరుమలకు చేరుకోవడానికి ముందు అలిపిరి టోల్‌గేట్‌లో తనిఖీ పూర్తిచేసుకుని ఘాట్‌లో ప్రయాణించారు. కొంతదూరం వచ్చిన తరువాత అందులో ఒక యువకుడు, యువతిని వదలి మరో ఇద్దరు యువకులు మధ్యలోనే కారుదిగి లోయవైపు పరుగులు తీశారు. ఈ సంఘటన తిరుమల ,తిరుపతి వాసుల్లో కలవరపెట్టింది. పోలీసులు, విజిలెన్స్ సిబ్బందిని పరుగులు తీయించింది. అయితే కారులో ఉన్న యువతీయువకులను కిడ్నాప్ చేసే ప్రయత్నం చేశారనే పుకార్లు హాల్‌చల్ చేశాయి. ఇదీ అతిప్రవర్తన కావడంతో చివరక పోలీసులు యువకులనను అదుపులోకి తీసుకుని కౌన్సిలింగ్ చేసి పంపారు.

# ప్రపంచం దృష్టిని ఆకర్షించిన శ్రీకాళహస్తి కలంకారి

## రాష్ట్ర హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ చైర్‌పర్సన్

**శ్రీకాళహస్తి, నవంబర్ 3 ప్రభాతవార్త:** నేడు ప్రపంచం మొత్తం కలంకారి మరియు హస్తకళల వైపు చూస్తోందని రాష్ట్ర హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ బడిగించలవిజయలక్ష్మి అన్నారు. గురువారం తిరుపతి జిల్లా పర్యటనలో భాగంగా శ్రీకాళహస్తి విచ్చేసిన ఆమె పాత్రికేయులతో మాట్లాడారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ నేడు ప్రపంచం మొత్తం కలంకారి, హస్తకళలవైపు చూస్తోందని కళాకారులను ఆదుకుంటామన్నారు. క్షేత్రస్థాయిలో కళాకారులు పడుతున్న ఇబ్బందులును ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. రాష్ట్రంలో మొత్తం 10లక్షలమంది హస్తకళాకారులు ఉన్నారని చేనేత కార్మికులకు 50ఏళ్ళకే ఫించను వస్తున్నారని అయితే ఎంతో కష్టమైన హస్తకళల కళాకారులకు కూడా ఫించను ఇప్పించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తున్నట్లు తెలిపారు. కళాకారులు వారి సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి తెలుసుకునేందుకే వచ్చామని ఇందులో భాగంగా శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని తొట్టంబేడు మండలంలో ఉన్న బోనుపల్లి, కంచనపల్లి, కెవిబిపురం మండలంలో ఉన్న పవనవారికండ్రిగలో ఉన్న హస్తకళాకారులతో ముఖాముః కార్యక్రమంలో పాల్గొని వారి వివరాలు తెలుసుకున్నారు. అయితే కొందరు హస్తకళాకారులు మాట్లాడుతూ తాము తయారుచేసిన బొమ్మలకు గిరాకీలేకుండా పోతోందని ఆవేదన వ్యక్తం చేయగా ప్రస్తుతం మార్కెట్‌లో గిరాకీ ఉన్న బొమ్మలను తయారుచేస్తే ఎంతో లాభాలు పొందవచ్చని వారికి సూచించారు. ఎక్కువగా కలియుగదైవం వెంకటేశ్వరస్వామి ప్రతిమను తయారుచేస్తే మంచిలాభాలు పొందవచ్చన్నారు. అంతేకాకుండా బోనుపల్లి గ్రామంలో సుమారు 70మంది కళాకారుల వరకు ఉన్నారని అయితే వారు తయారుచేసే బొమ్మలకు గిరాకీ లేకపోవడంతో ఇతర వృత్తులను ఎంచుకుంటున్నారని ఛైర్‌పర్సన్‌కు తెలిపారు. అందరు కలసి ఒకేచోట బొమ్మలు తయారుచేసుకునేందుకు కమ్యూనిటీ భవనాన్ని నిర్మించాలని కోరగా ఇందుకు కేంద్రం 75శాతం, రాష్ట్రం 25శాతం నిధులు ఇస్తుందని త్వరలోనే భవనాన్ని నిర్మించేందుకు చర్యలుతీసుకుంటామన్నారు. ముఖ్యంగా హస్తకళాకారులకు 50సంవత్సరాలకు ఫించను ఇప్పించాలని కోరారని ఆమె తెలిపారు. మారుమూల ప్రాంతాల్లో ఉన్న కళాకారులను సైతం వారు తయారుచేసే ఉత్పత్తులను ఆన్‌లైన్‌ద్వారా విక్రమించే వెసులుబాటును త్వరలోనే చేపట్టనున్నట్లు తెలిపారు. త్వరలోనే ప్రతి జిల్లా కేంద్రంలో వైఎస్ఆర్ విలేజ్‌క్రాఫ్ట్ బజార్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రతి 20మంది కళాకారులను బృందాలుగా చేసి వృత్తి నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తామని ఇందుకోసం జిల్లాకు రూ.17లక్షలో చొప్పున ఖర్చు చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్ర మాజీ చేనేత సమస్యల పరిష్కార కమిటీ సభ్యులు చంద్రమౌళి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు కలంకారి, హస్తకళాకారులు సమస్యలను క్షేత్రస్థాయిలో పరిష్కరించేందుకు తిరుపతిజిల్లా శ్రీకాళహస్తి పర్యటనకు వచ్చామన్నారు. శ్రీకాళహస్తిపుణ్యక్షేత్రమే కాకుండా కలంకారి కళలకు పుట్టినిళ్ళుగా మారిందన్నారు. రాష్ట్రం మొత్తం పర్యటిస్తు హస్తకళాకారులు సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని నమోదు చేసుంటున్నామన్నారు. అయితేనవరత్నాల పధకాలైన చేనేత, చేదోడు వల్ల హస్తకళాకారులు మేలుజరుగుతోందన్నారు. కళాకారులకు ఎంతో కష్టమైన పని హస్తకళలే అని వికోట, మాధవమాల, ఎండిపుత్తూరు, తొట్టంబేడు మండలంలోని కంచనపల్లి, బోనుపల్లి, కెవిబిపురం మండలంలోని పవనవారికండ్రిగ, పాపానాయుడుపేటలో ఉన్న కళాకారులను ఆదుకుంటామని హామీ ఇచ్చారు. మంత్రులు, ఎంపిలు, ఎంఎల్‌ఏలు కూడా ఏదైనా ఫంక్షన్లకు వెళ్ళేటపుడు వారికి హస్తకళలను అందిస్తే తయారుచేసిన వారికి ఉపాధిగా ఉంటుందన్నారు. రాష్ట్రంలో 14 లేపాక్షి ఎంపోరియంలు ఉన్నాయని, ఇవికాకుండా డిల్లీ, కలకత్తా, హైదరాబాదులోను ఉన్నాయన్నారు. ఇక చెన్నైలో మూతపడిన లేపాక్షి ఎంపోరియంను తిరిగి పునఃప్రారంభిస్తామన్నారు. గత ప్రభుత్వ హయాంలో లేపాక్షి ఎంపోరియంను మూసివేయాలని చూశారన్నారు. ముఖ్యంగా గిరిజన ప్రాంతాలపై దృష్టిసారించామన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ చైర్‌పర్సన్ విజయలక్ష్మి

రాయచోటి మండలంలో చాపల తయారీ, పాపానాయుడుపేటలో పూసల తయారీదార్లు ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. కళాకారుల సంక్షేమమే ముఖ్యమంత్రి ధ్యేయమని ఇందులో భాగంగానే గత 85సంవత్సరాలుగా వీణలు తయారుచేస్తున్న అచ్యుత నారాయణకు పద్మశ్రీ, కాకినాడ ప్రాంతానికిచెందిన దాల్వాయి చలపతిరావుకు పద్మశ్రీ అవార్డులు అందించారని గుర్తుచేశారు. సమావేశంలో లేపాక్షి ఎంపోరియం మేనేజర్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# నేడు జగ్గయ్యపేట, నందిగామల్లో చంద్రబాబు బాదుడే బాదుడు

## భారీ ఏర్పాట్లు చేసిన టిడిపి - సీనియర్ నాయకులు

## అయ్యన్నపాత్రుడు అక్రమ అరెస్ట్‌కు వ్యతిరేకంగా ధర్నా



జగ్గయ్యపేటలో మాజీమంత్రి, ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు నెట్టెం రఘురామ్, టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్ టిడిపి నాయకులు.

**జగ్గయ్యపేట, నవంబర్ 3, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పార్టీ సీనియర్ నాయకులు అయ్యన్నపాత్రడును అక్రమంగా అరెస్ట్‌చేసిన ప్రభుత్వ తీరుపై ఆగ్రహం వ్యక్తంచేశారు. గోడలు దూకింది పోలీసులా వైఎస్ఆర్‌సిపి కార్యకర్తలా అంటూ మండిపడ్డారు. అయ్యన్నపాత్రడు అరెస్ట్‌కు నిరసనగా పట్టణంలోని ఎన్‌టిఆర్ విగ్రహ సర్కిల్ వద్ద గురువారం మాజీమంత్రి, ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు నెట్టెం రఘురామ్, టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా నాయకులు రఘురామ్, రాజగోపాల్ మాట్లాడుతూ ఉత్తరాంధ్రలో ఏ-1, ఏ-2 విజయసాయిరెడ్డి చేస్తున్న భూదోపిడీ గురించి, అవినీతి అక్రమాల గురించి ప్రశ్నించినందుకు అర్ధరాత్రి ఇలాంటి నీచపు చర్యలకు తెగబడటం దుర్మార్గమన్నారు. ప్రజల పక్షాన పోరాడే నేతలపై కక్షకట్టి నిరంకుశంగా వ్యవహరిస్తున్న జగన్మోహనరెడ్డికి పుట్టగతులు లేకుండా చేస్తామని హెచ్చరించారు. అరెస్టులకు భయపడేది లేదని, ఈ ప్రభుత్వ అరాచకాల్ని పెద్ద ఎత్తున ప్రజల్లోకి తీసుకువెళ్తామన్నారు. జగ్గయ్యపేట, నందిగామల్లో ఈనెల 4వ తేదీన తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు బాదుడే బాదుడు కార్యక్రమాల్లో పాల్గొంటారని నాయకులు నెట్టెం రఘురామ్, శ్రీరాం రాజగోపాల్ వెల్లడించారు. గురువారం రఘురామ్ నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమవేశంలో చంద్రబాబు పర్యటన వివరాల గురించి తెలిపారు. నందిగామలో సభాకార్యక్రమాలను పూర్తిచేసుకున్న అనంతరం రోడ్‌మార్గంలో జగ్గయ్యపేటకు సాయంత్రం గం.6ల కల్లా చేరుకుంటారన్నారు. రోడ్‌షోతోపాటు ఎన్‌టిఆర్ విగ్రహ కూడలిలో ఏర్పాటుచేస్తున్న బహిరంగ సభలో చంద్రబాబు ప్రసంగిస్తారన్నారు. వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వం చేస్తున్న అరాచకాలు, నాశనం చేస్తున్న వ్యవస్థలు, ప్రజల మధ్య, ప్రాంతాల మధ్య చిచ్చుపెడుతున్న రాజకీయాలు, రాజధాని విషయంలో వ్యవహరిస్తున్న నీతి మాలిన కుట్రల గురించి చంద్రబాబు ప్రజలకు నిజాలు తెలియజేస్తారన్నారు. అన్నిరంగాలను నష్టపరుస్తూ, అసమర్ధ పరిపాలనతో ప్రజావ్యతిరేక విధానాలతో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న జగన్మోహనరెడ్డికి త్వరలోనే తగిన గుణపాఠాన్ని ప్రజలు చెపుతారని ధీమా వ్యక్తంచేశారు. చంద్రబాబు పర్యటనను విజయవంతం చెయ్యాలని విజ్ఞప్తిచేశారు. కాగా కార్యక్రమాల్లో తెలుగుదేశం పార్టీ నాయకులు శ్రీరాం సుబ్బారావు, శ్రీరాం చినబాబు, మేకా వెంకటేశ్వర్లు, కట్టా వెంకటనరసింహారావు, ముల్లంగి రామకృష్ణారెడ్డి, గడ్డం హుస్సేన్, గట్టిడి దుర్గాప్రసాదు, గింజుపల్లి రమేష్, యలమంచిలి రాఘవ, జగ్గయ్యపేట నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు కన్నెబోయిన రామలక్ష్మి, గెల్లా సంధ్యారాణి, కంచేటి గీతారాణి, సంగెపు బుజ్జిబాబు, గొట్టి నాగరాజు, సామినేని మనోహర్, పేరం సైదేశ్వరరావు, కంచేటి గీతారాణి, వేదులాపురి సైదా, కర్ల జోజి, సూర్యదేవర రాంప్రసాదు, ఇర్రి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు. పార్టీ నాయకులు వార్డుల్లో ఇంటింటికి తిరిగి చంద్రబాబు పర్యటన కరపత్రాలను అందజేసి బహిరంగ సభకు హాజరు కావాలని ఆహ్వానించారు. మహిళా నేత రామలక్ష్మి ఆధ్వర్యంలో మహిళలు పర్యటిస్తూ బొట్టుపెట్టి చంద్రబాబు పర్యటనను విజయవంతం చెయ్యాలని కోరారు. పట్టణంలో పసుపు తోరణాలు, బ్యానర్లు, పార్టీ జెండాలు, విద్యుదీపాల ఏర్పాట్లతో పట్టణాన్ని పసుపుమయం చేశారు. కాగా అలాగే రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి బొల్లా రామకృష్ణ గురువారం పలువురు టిడిపి నాయకులతో కలిసి ప్రభుత్వ వైఖరిపై నిరసన వ్యక్తంచేస్తూ పట్టణంలో ఆందోళన నిర్వహించారు. అక్రమ అరెస్ట్‌లతో రాజకీయ లబ్ధిపొందాలనుకునే పాలకులకు రోజులు దగ్గరపడ్డాయని హెచ్చరించారు.



సహస్ర దీపాలంకరణ సేవ

## నేటి నుండి 8 వరకు భవానీ దీక్ష ధారణలు

### 8న చంద్రగ్రహణం సందర్భంగా ఆలయ కవాట బంధనము

**ఇంద్రకీలాద్రి, నవంబర్ 3, ప్రభాతవార్త:** ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం కార్తీక శుద్ద ఏకాదశి శుక్రవారం నుండి భవానీ దీక్ష స్వీకరణలు ఆరంభమై 8న దీక్షధారణలు సమాప్తము, అలాగే 24న శ్రీ భవానీ అర్ధమండల దీక్షధారణ మొదలై 28 వరకు కొనసాగి, డిసెంబర్ 19న పూర్ణాహుతితో మాలవిరమణ పరిసమాప్తమవుతాయి. డిసెంబర్ 7న కలశ జ్యోతి, శ్రీ శృంగేరి శారదాపీఠం పరిపాలిత శ్రీ శివరామకృష్ణ క్షేత్రం (రామకోటి) నుండి సాయంత్రం 6.30 లకు బయలుదేరి నగరోత్సవంగా అమ్మవారి దేవస్థానమునకు చేరుకుంటుంది. డిసెంబర్ 15న అగ్ని ప్రతిష్టాపన శత చండీయాగం, 19న గిరి ప్రదక్షిణలు, భవానీ దీక్షల విరమణలు ఉదయం 10 గంటలకు మహా పూర్ణాహుతితో భవానీదీక్షలు సమాప్తమవుతాయని ఆలయ ఇవో దర్భముళ్ల భ్రమరాంభ తెలిపారు.

**- చంద్రగ్రహణం సందర్భంగా ఆలయ కవాట బంధనము :** శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానంలో ఈ నెల 8న చంద్రగ్రహణం సందర్భంగా ఉదయం 8 నుండి సాయంత్రం 6.30 వరకు ఉపాలయాలతో సహా ఆలయ కవాట బంధనము గ్రహణ మోక్షకాల అనంతరం ఆలయ కవాట ఉద్ఘాటన చేసి దేవతా మూర్తులకు స్నపనాబిషేకములు, అర్చన, మహానివేదన, హారతి అనంతరం ఆలయ కవాట బంధనము నిర్వర్తించబడుతుంది. 8న గ్రహణం సందర్భంగా ఉదయం 8 గంటల లోపు పూర్తిఅయ్యే ఆర్జిత సేవలు అనగా సుప్రభాత సేవ, ఖడ్గమాలార్చన, గణపతి హోమం, నవగ్రహ శాంతి హోమం, రుద్రహోమం మాత్రమే నిర్వహించబడతాయి. ఉదయం 7 గంటల తరువాత నిర్వర్తించే ఆర్జిత సేవలైన లక్ష కుంకుమార్చన, శాంతికళ్యాణం, శ్రీ చక్ర నవావరణార్చన, చండీహోమం, పంచహారతులు, పల్లకీ సేవ మొదలైన సేవలు అన్నియు నిలుపుదల చేయబడతాయని, 9న ప్రతి నిత్యము లాగానే యధావిధిగా ఆలయ దర్శనాలు ఆర్జిత సేవలు కొనసాగుతాయని ఆలయ ఇవో దర్భముళ్ల భ్రమరాంభ తెలిపారు.

## జగ్గయ్యపేట నియోజకవర్గ స్థానాన్ని బిసిలకు కేటాయించాలి

### చంద్రబాబుకు దళిత బహుజన ఫ్రంట్ వినతి

**జగ్గయ్యపేట, నవంబర్ 3, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట అసెంబ్లీ స్థానాన్ని బిసిలకు కేటాయించాలని దళిత బహుజన ఫ్రంట్ నాయకులు తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడుకు విజ్ఞప్తిచేశారు. ఈనెల 4వ తేదీన చంద్రబాబు జగ్గయ్యపేట పర్యటనకు విచ్చేస్తున్న సందర్భంగా వారు ఒక ప్రకటన విడుదలచేస్తూ నియోజకవర్గంలో 2,13,00 జనాభా ఉండగా వారిలో ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీల జనాభా దాదాపు 1,60,000 ఓట్లు కలిగివున్నారని బిసిలకు ఇంత వరకు పార్టీ టిక్కెట్టును జగ్గయ్యపేటలో కల్పించలేదని పేర్కొన్నారు. బిసిలకు సీటు కేటాయిస్తే గెలిపించుకుంటామని, అవకాశం కల్పించాలని కోరుతున్నట్లు వివరించారు.

## గరగపర్రులో అంబేద్కర్ కాంస్య విగ్రహం ఏర్పాటు

**నరసాపురం (పాలకోడేరు) - ప్రభాతవార్త :** పశ్చిమగోదావరిజిల్లా, పాలకోడేరు మండలం గరగపర్రు గ్రామంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కాంస్య విగ్రహం ఏర్పాటుకు శాసన మండలి చైర్మన్ కొయ్యే మోషేన్ రాజు, జిల్లాకలెక్టర్ పి.ప్రశాంతి గురువారం శంకుస్థాపన చేసారు. ఈ కార్యక్రమంలో మోషేన్ రాజు మాట్లాడుతూ రూ.23 లక్షల వ్యయంతో గరగపర్రు గ్రామంలో కాంస్య విగ్రహాన్ని మంజూరుచేసామని వీలైనంత త్వరగా దీనిని పూర్తిచేయాలని ఆయన కోరారు. జిల్లాకలెక్టర్ పి.ప్రశాంతి మాట్లాడుతూ గ్రామంలో శాంతి స్నేహపూరిత వాతావరణంలో గ్రామాల అభివృద్ధివైపు అడుగులు వేయాలన్నారు. ప్రతి గ్రామంలోనూ అభివృద్ధి సంక్షేమంపై సమీక్ష జరగాలన్నారు. అటువంటి వాతావరణంలోనే ఆదర్శగ్రామాలు రూపుదిద్దుకుంటాయన్నారు. జిల్లా ఎస్పీ యు.రవి ప్రకాష్, మాజీ మంత్రి చెరుకువాడ శ్రీరంగనాధరాజు, మంతెన రామరాజు, పి.వి.ఎల్. నరసింహారాజు, గొల్లమూడి రాజా, అద్దంకి సురేష్‌బాబు, కటికెల యోహాన్‌లు పాల్గొన్నారు.

## అయ్యన్నపాత్రుడి అరెస్టును ఖండించిన గంటా శ్రీనివాసరావు

**ప్రభాతవార్త - విశాఖపట్నం:** గంటా శ్రీనివాసరావు రాజకీయమే వేరబ్బా అనిపిస్తుంటుంది ఆయన రాజకీయ ఎత్తులు, వ్యూహాలు పరిశీలించినప్పుడు 2019 ఎన్నికల్లో విశాఖపట్నం దక్షిణ నియోజకవర్గం నుంచి తెలుగుదేశం పార్టీ తరుపున విజయం సాధించిన గంటా ఈ మూడున్నర సం.ల్లో ఎక్కడా వార్తల్లో నిలవలేదు. విశాఖ ఉక్కు కర్మాగారం ప్రైవేటీకరణను నిరసిస్తూ ఆయన స్పీకర్‌కు రాజనీమా లేఖను పంపించారు. ప్రస్తుతం అది పెండింగ్‌లో ఉంది. తెలుగుదేశం పార్టీ నేత, మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడిని ఏపీ సిఐడి పోలీసులు తమ అదుపులోకి తీసుకున్నారు. ఇంటిగోడ కూల్చివేత అంశంలో ఫోర్జరీ పత్రాలు సమర్పించారనేది సిఐడి ఆరోపణ. పోలీసులు గోడ దూకి వెళ్లి మరీ అయ్యన్నను అరెస్ట్ చేశారు. పార్టీలో గంటా శ్రీనివాసరావుకు అయ్యన్నపాత్రుడి మధ్య విభేదాలున్నాయి. కానీ గంటా వార్తల్లోకి వచ్చారు. అయ్యన్న పాత్రుడి అరెస్ట్‌ను ఖండిస్తూ ట్వీట్ చేశారు.

## ఎన్‌ఇపితో సరికొత్త భారతం

≫పాలసీ సరికొత్త భారతావనికి పునాది వేసిందన్నారు.దేశాన్ని ఎన్‌ఈపి సూపర్ పవర్‌గా మార చ్చనుందన్నారు.కేంద్రం ఆత్మనిర భర్ భారత్ ద్వారా స్వయం సమృద్ధి దిశగా ముందుకు వెళ్తుందని గవర్నర్ హరిచందన్ పేర్కొన్నారు.కోవిడ్ విపత్తు మనకి అభివృద్ధి ఎలా సాధించాలో పాఠాలు నేరి ్చందన్నారు.దేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా నడిపిస్తున్న ప్రధాని మోడీ పనితీరును ప్రపంచ దేశాలు సైతం కొనియాడుతున్నాయన్నారు.ఏపి ఎస్ఆర్ఎం విశ్వవిద్యాలయం ఏర్పాటు చేసిన శాస్త్ర సాంకేతిక రంగ ప్రదర్శన ద్వారా విద్యార్థులకు ఎంతో ప్రయోజనం ఒనగూరుతుందన్నారు.

ఎస్ఆర్ఎం యూనివర్సిటీ ప్రెసిడెంట్ మరియు ప్రొఫెసర్ చాన ్సలర్ డాక్టర్ పి.సత్యనారాయణన్ మాట్లాడుతూ కేవలం ఐదేళ్ల కిందట స్థాపించిన ఎపి ఎస్ఆర్ఎం యూనివర్సిటీ ఎంతో ప్రతిష్టాత్మకమైన ఇండియన్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ 88వ వార్షిక సమావేశాలకు వేదిక కావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.తొలి నుంచి బోధన పరిశోధనలకు పెద్దపీట వేసే ప్రణాళికలతో ముందుకు సాగుతూన్నయన్నారు.సైంటిఫిక్ రంగంలో అనూహ్య పురోగతి సాధిస్తున్న భారత్ వచ్చే ఏళ్ళలో అగ్రరాజ్యాలకు దీటుగా ఎదుగుతుందన్నారు.యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొ మనోజ్ కె అరోరా యూనివర్సిటీ ప్రగతిని వివరించి సైన్స్ అండ టెక్నాలజీ రంగాల ప్రాధాన్యతలను పేర్కొన్నారు. ప్రొ వైస్ చాన్సలర్ ఆచార్య నారాయణరావు మాట్లాడుతూ స్పేస్,మెడికల్,కమ్యూనికేషన్ రంగాల్లో ఎంతో పురోగతి సాధించిన భారత్ కోవిడ్ విపత్తు సమయంలో పరిశోధనా సామర్థ్యాన్ని రెట్టింపు చేసుకొని నేడు వ్యాక్సిన్ తయారీ ఫ్యాక్టరీగా మారిందన్నారు.పరిశోధనల పురోగతి కారణంగా భారత్ జిడిపి రేటు 7శాతానికి చేరిందన్నారు.ఇండియన్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ ప్రెసిడెంట్ డాక్టర్ యూవి వాగ్మారే కూడా ప్రసంగించారు.అనంతరం గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన ఎస్ఆర్ఎం యూనివర్సిటీ ప్రెసిడెంట్ డాక్టర్ సత్యనారాయణన్ శాలువా కప్పి జ్ఞాపికను అందజేశారు.కార్యక్రమంలో ఏపి కళాశాల ఎడ్యుకేషన్ కమీషనర్ పోలా భాస్కర్,జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాలరెడ్డి,యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ప్రేమ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర గవర్నర్ హరిచందన్ ఎస్ఆర్ఎం ఆవరణలో ఏర్పాటు చేసిన ఇస్రో,డిపార్ట్‌మెంట్ ఆఫ్ అటమిక్ ఎనర్జీ వారి ఎగ్జిబిషన్లు ప్రారంభించారు.

## విద్యుత్ ఉద్యోగులకు ప్రాణ సంకటంగా మారిన వేటగాళ్ల అక్రమ విద్యుత్ ఉచ్చులు



నారికంపాడు, చీమలపాడు అడవుల్లో విద్యుత్ ఉద్యోలు స్వాధీనం చేసుకున్న అటవీ ప్రాంతాల్లో వేటగాళ్లు అమర్చిన విద్యుత్ వైర్లు

**ఎ కొండూరు, నవంబరు 3, ప్రభాతవార్త:** ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం ఎ కొండూరు, గంపలగూడెం, నారికంపాడు అడవుల్లో అడవి జంతువుల వేటగాళ్లు విద్యుత్ స్థంబాల తీగల నుండి అక్రమ విద్యుత్ సరఫరాతో బైండింగ్ వైర్లకు ఉచ్చు పెట్టి వన్య ప్రాణులను వేటాడే వేటగాళ్ల వినోదం ఈ ప్రాంతంలోని విద్యుత్ ఉద్యోగులకు ప్రాణ సంకటంగా మారింది. ఈ అడవి ప్రాంతంలోని 11 కెవి విద్యుత్ స్థంబాల తీగల ద్వారా విద్యుత్‌ను అక్రమంగా వాడుకుంటూ అడవి జంతువులు ఉచ్చులో పడి విలవిలలాడుతూ మృతిచెందిన సమయంలో ఈ వేటగాళ్ల ఉచ్చుల వద్దకు వెళ్లి ఆ అడవి జంతువుల మాంసాన్ని భుజించడం అలవాటుగా మారింది.

ఈ అడవి ప్రాంతంలో ఉన్న విద్యుత్ స్థంబాల వద్దకు రాత్రి సమయాల్లో విద్యుత్ సరఫరా ఫీడర్లు ట్రిప్ అయినపుడు విద్యుత్ సిబ్బంది రాత్రి సమయాల్లో పెట్రోలింగ్ నిర్వహిస్తుంటారు. అదే క్రమంలో ఇటీవల చీమలపాడు - నారికంపాడు అడవి ప్రాంతంలో వేటగాళ్లు 11 కెవి విద్యుత్ స్థంబాలకు అమర్చిన బైండింగ్ వైర్లను డ్రిప్ పైపులను స్వాధీనం చేసుకున్నారు. ఈ వేటగాళ్ల అడవి జంతువుల ఈ వేటగాళ్ల అడవి జంతువుల వినోదానికి 11 కెవి విద్యుత్ స్థంబాలపై తీగల ద్వారా పెట్టే ఉచ్చు బైండింగ్ వైర్లు, డ్రిప్ పైప్‌లు విద్యుత్ సరఫరా షాక్ కొడితే ఉద్యోగుల ప్రాణాలు గాలిలో కలిసిపోయి, విద్యుత్ ఉద్యోగుల కుటుంబాలు అనాదలుగా మారే ప్రమాదం ఉంది.

ఇకనైనా ఈ అడవి జంతువుల వేటగాళ్లను పట్టుకొని, వేటను నిషేదించి ఈ ప్రాంత విద్యుత్ ఉద్యోగుల ప్రాణాలకు రక్షణ కల్పించాలని పలువురు ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్‌కు ఫారెస్ట్, విద్యుత్ శాఖల ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

## బలహీన వర్గాలకు పెద్దపీట వేస్తున్న సిఎం జగన్: ఎమ్మెల్యే ఉదయభాను



జగ్గయ్యపేటలో ఎమ్మెల్యే సామినేని ఉదయభానును సత్కరిస్తున్న వడ్డెర సంఘ నాయకులు

**జగ్గయ్యపేట, నవంబర్ 3, ప్రభాతవార్త :** బడుగు బలహీన వర్గాలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అత్యధిక ప్రాధాన్యతనిస్తున్నారని, వడ్డెరల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారని ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట ఎంఎల్ఏ సామినేని ఉదయభాను అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని 12వ వార్డు విద్యానగర్‌లో గురువారం జరిగిన కార్యక్రమంలో పలువురు వడ్డెర సంఘ నాయకులు ఉదయభానును, యువనేత సామినేని వెంకటకృష్ణప్రసాదును ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గెలుపులో బిసిలు కీలకమైన పాత్ర పోషిస్తున్నారన్నారు. బిసిల అభ్యున్నతికోసం ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలుఏస్తుందన్నారు. చంద్రబాబు పాలనలో బిసిలను వెనుకబడిన వారిగానే గుర్తించారేతప్ప వారికి ఎలాంటి ప్రాధాన్యత ఇవ్వలేదని విమర్శించారు. నేడు సిఎం జగన్మోహనరెడ్డి మేయర్, జిల్లా పరిషత్ చైర్మన్లు, డైరెక్టర్ల వంటి పదవులు కల్పించి సముచిత గౌరవాన్ని అందించారని ప్రశంశించారు. కాగా కార్యక్రమంలో రాష్ట్రమైనింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ బత్తుల రామారావు, కెడిసిసి చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, నాయకులు పఠాన్ ఫిరోజ్‌ఖాన్, తన్నీరు నాగేంద్రం, నంబూరి రవి తదితరులు పాల్గొన్నారు.

# మునుగోడు ఎన్నికలు సిసిటీవిల ద్వారా పరిశీలన

- డిజిపి కార్యాలయం, కమాండ్ కంట్రోల్, రాచకొండ కంట్రోల్, నల్లగొండ కంట్రోల్‌ల నుంచి నేరుగా పోలీసు ఉన్నతాధికారుల పర్యవేక్షణ

**హైదరాబాద్, నవంబరు 3, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రధాన రాజకీయ పార్టీల మధ్య హోరాహోరీ పోరుకు దారితీసిన మునుగోడు అసెంబ్లీ స్థానానికి గురువారం జరిగిన ఉపఎన్నికల బందోబస్తును పోలీసు ఉన్నతాధికారులు హైదరాబాద్ డిజిపి కార్యాలయం, కొత్తగా ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రాచకొండ, నల్లగొండ కమాండ్ కంట్రోల్ కేంద్రాల నుంచి నేరుగా పర్య వేక్షించారు. ఒక్క అసెంబ్లీ స్థానానికి జరిగిన ఉప ఎన్నిక సవ్యంగా సాగేందుకు పోలీసు శాఖ భారీ ఏర్పాట్లు చేయగా ఇదే సమయ ంలో క్షేత్రస్థాయిలో పరిస్థితులను సుదూరంగా వున్న కమాండ్ కంట్రోల్‌ల నుంచి నిరంతరం పరిశీలించడం కీలక పరిణామంగా చెప్పాలి. మునుగోడు ఎన్నికలు సాఫీగా సాగేందుకు రాచకొండ పోలీసులతో పాటు నల్లగొండ జిల్లా పోలీసులు భారీ ఏర్పాట్లు చేయడంతో పాటు ఐదు వేల మందికి పైగా పోలీసు బలగాలను రంగంలో దించడ ం తెలిసిందే. ఈ బలగాలతో పాటు కీలక ప్రాంతాలలో కేంద్ర బలగాలు సైతం పహారా కాయడంతో ఎక్కడా అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ఓటింగ్ ప్రశాంతం గా ముగిసిందని డిజిపి కార్యాలయానికి గురువారం రాత్రి సమాచారం అందింది. కాగా పోలింగ్ కోసం ఏర్పాటు చేసిన భద్రత కౌంటింగ్ పూర్తయ్యే వరకు కొనసాగను ంది. ఆదివారం నాడు కౌంటింగ్ జరగనుండడంతో అప్పటి వరకు కౌంటింగ్ కేంద్రం వద్ద సాయుధ బలగాలను మొహరించారు.

ఉమ్మడి నల్లగొండ జిల్లా మునుగోడు అసెంబ్లీ స్థానానికి గురువారం జరిగిన ఉప ఎన్నిక కోసం భద్రతా ఏర్పాట్ల విషయంలో పోలీసు శాఖ హైటెక్ పద్ధతిని ఎంచుకుని దానిని పక్కాగా అమలు చేయడంలో విజయం సాధించింది. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలు, కమిషనరేట్ల పరిధుల్లో ఏర్పాటైన లక్షలాది కెమెరాలు పోలీసులకు ఈ సం దర్భంగా ఎంతగానో ఉపకరించాయి. ఇంతకు ముందు ఎన్నికలంటే పోలీసుల మొహరింపు, వైర్‌లెస్ సెట్లలో ఆదేశాలు, ఉన్నతాధికారులు నేరుగా రంగంలో దిగి పరిస్థి తులను చూడాల్సి రావడం వుండేవి. కానీ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యాక సిసి కెమెరాల ఏర్పాటు ఒక విప్లవంగా సాగుతుండడంతో రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడ ఏం జ రిగినా క్షణాల్లో హైదరాబాద్‌లో వుండే ఉన్నతాధికారులు తెలుసుకునేందుకు ఆస్కారం ఏర్పడింది. ముఖ్యంగా ప్రజానికం ఎక్కువగా వుండే పట్టణ ప్రాంతాలలో భారీగా ఏర్పాటైన సిసి కెమెరాలు పోలీసుల విధి నిర్వహణకు మరింద దోహదం చేస్తున్నాయనడంలో ఎలాంటి అతిశయోక్తిలేదు. శాంతిభద్రతల సమస్యలు తలెత్తినప్పుడు, ఎన్నికలు వచ్చినపుడు క్షేత్రస్థాయిలో పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించేందుకు ఈ కెమెరాలు పోలీసులకు ఎంతగానో సహకారం అందిస్తున్నాయి.

గత అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలతో పాటు ఆ తరువాత వచ్చిన మూడు ఉప ఎన్నికల సమయంలో సిసి కెమెరాల సహాయంతో పోలీసులు ఏర్పాట్లను సవ్యంగా చేయగలిగారు. తాజాగా గురు వారం మునుగోడు స్థానానికి జరిగిన ఉప ఎన్నికను సైతం ప్రశాంతంగా నిర్వహించడంలో పోలీసులు విజయం సాధించడానికి ఇవే సిసి కెమెరాలు సహకరించాయి. ఈ ఎన్నికలను అధికార టిఆర్‌ఎస్, ప్రతిపక్ష కాంగ్రెస్, కేంద్రంలో అధికారంలో వున్న బిజెపిలు ప్రతిష్ఠాత్మంగా తీసుకోవడంతో ఎన్నికల ప్రచార సరళి సాధారణ ఎన్నికలను మించిపోయాయి. మూడు పార్టీల తరపున ప్రధాన నేతలు పాల్గొని అనేక సభల్లో ప్రసంగించారు. ఈ సమావేశాలకు పోలీసులు భారీగానే బందోబస్తు ఏర్పాటు చేసి ఎ క్కడా చిన్నపాటి ఘటనలకు తావులేకుండా చూడగలిగారు. ఇదంతా ఒక ఎత్తయితే గురువారం నాటి పోలింగ్ ప్రక్రియ సాఫీగా సాగేలా చూడడంలో పోలీసులు పూర్తిగా సఫలమయ్యారు. పోలింగ్ ప్రక్రియను ఎన్నికల సంఘం నేరుగా తమకు అందుబాటులో వున్న సిసి కెమెరాల ద్వారా పరిశీలించగా పోలీసు శాఖ హైదరాబాద్ డిజిపి కా ర్యాలయంలో వున్న కమాండ్ కంట్రోల్, బంజారాహిల్స్ లో కొత్తగా ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్, శివార్లలోని నేరెడ్‌మెట్‌లో గల రాచకొండ పోలీసు కమిషనరేట్ కంట్రోల్, నల్లగొండ పట్టణంలో వున్న నల్లగొండ జిల్లా పోలీసు కమాండ్ కంట్రోల్ కేంద్రాల నుంచి అధికారులు, ఉన్నతాధికారులు నిరంతరం పర్యవేక్షించారు. ఉప ఎ న్నికలకు షెడ్యూల్ మొదలవగానే పోలీసులు భద్రతా ఏర్పాట్లను చేయడంతో పాటు సిసి కెమెరాల ద్వారా అన్నింటిని పరిశీలించసాగారు. ఇదే సమయంలో ఆయా ప్రాం తాలలోని పోలీసు స్టేషన్లు, ఎసిపి, డిఎస్‌పి కార్యాలయాలు, డిసిపి కార్యాలయాలలో గల కమాండ్ కంట్రోల్ కేంద్రాల నుంచి కూడా పర్యవేక్షణ కొనసాగింది. లక్షల సం ఖ్యలో గల సిసి కెమెరాలలోని దృశ్యాలను కమాండ్ కంట్రోల్‌లలోని సిబ్బంది నిరంతరం పరిశీలిస్తూ క్షేత్రస్థాయిలోని సిబ్బందికి సూచనలు చేశారు. ఈ క్రమంలోనే చ ండూరు, చౌటుప్పల్ సహా కొన్నిచోట్ల చెదురుముదురుగా జరిగిన ఘటనలపై ఆయా ప్రాంతాల అధికారులు నిమిషాల వ్యవధిలోనే సమాచారం తెలుసుకుని, అదనపు బలగాలను రంగంలో దింపి పరిస్థితులను అదుపు చేయగలిగారు.

# 25 భారీ యూనిట్లు ఉత్పత్తికి సిద్ధం

## - మరో 20 భారీ ప్రాజక్టులకు త్వరలో శంకుస్థాపన

### ఎంపి విజయసాయిరెడ్డి

**ఆరిలోవ (విశాఖపట్నం), నవంబర్ 3, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వ ప్రోత్సాహంతో 25 భారీ యూనిట్లు ఉత్పత్తి ప్రారంభించేందుకు సిద్ధమయ్యాయని వీటి ద్వారా రూ.16,148 కోట్ల విలువైన పెట్టుబడులు వాస్తవరూపంలోకి రానున్నాయని రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయ సాయిరెడ్డి పేర్కొన్నారు. ఈమేరకు ట్విట్టర్ వేదికగా గురువారం పలు అంశాలు వెల్లడించారు. ఈ యూనిట్లు ద్వారా 19,475 మందికి ప్రత్యక్షంగా ఉపాధి లభించనుందని అలాగే వచ్చే మూడు నెలల్లో రూ. 64,555 కోట్ల విలువైన భారీ ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసే విధంగా పరిశ్రమల శాఖ ప్రణాళికను సిద్ధం చేసిందని అన్నారు. జైలుకు వెళ్ళే వారంతా నేరస్తులు కాదని అలా అయితే గాంధీజీ నుంచి చిదంబరం వరకు అందరూ నేరస్తులే అవుతారని ఎల్లో బ్యాచ్ తెలుసుకోవాలని అన్నారు. కోర్టులో నేర నిరూపణ జరిగి శిక్ష పడితేనే నేరస్తుడిగా పరిగణింపబడతాడని, ఇంత చిన్న లాజిక్ పచ్చకుల మీడియా ఎలా మిస్ అవుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన గణాంకాల ప్రకారం 2022 సంవత్సరంలో భారతదేశానికి వచ్చిన మొత్తం పెట్టుబడులలో 23 శాతం ఆంధ్రప్రదేశ్‌కు వచ్చినవేనని విజయసాయిరెడ్డి తెలిపారు. రాష్ట్రానికి వచ్చిన పెట్టుబడులు తరలిపోతున్నాయని నిరాధార ఆరోపణలు చేస్తున్న తెదేపా నేత యనమల రామకృష్ణుడు వాస్త వాలు తెలుసుకోవాలని అన్నారు. సన్ రైజ్ ఏపీ సమ్మిట్‌లో చంద్రబాబు రాష్ట్రానికి పది లక్షల కోట్లు పెట్టుబడులు తెచ్చా రన్నది ఎంత నిజమో, యన మల రామకృష్ణుడు ఆరోపణలు కూడా అంతే నిజమన్నారు. చంద్రబాబు తెచ్చిన పెట్టుబడులు కేవలం తెదేపా మాత్రమే తెలుసని, అవి వారికే కనిపిస్తాయని అన్నారు.

# సీనియర్ జర్నలిస్ట్ జిఎస్ వరదాచారి కన్నుమూత

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,నవంబర్3:** సీనియర్ జర్నలిస్ట్ జిఎస్ వరదాచారి గురువారం ఆసుపత్రికి తరలిస్తుండగా కన్నుమూశారు. గత కొన్ని రోజులుగా వయోభారంతో బాధపడుతున్న ఆయన ప్రశాంతంగా కన్నుమూశారు. శుక్రవారం ఉదయం 10 గంటలకు పంజాగుట్ట స్మశాన వాటికలో ఆయన అంత్యక్రియలు జరుగనున్నాయి. జిఎస్ వరదాచారి 1932 అక్టోబర్ 15న నిజామాబాద్‌లోని ఆర్మూర్‌లో జన్మించారు. 1954లో ఉస్మానియా విశ్వవిద్యాలయంలో బ్యాచిలర్ ఆఫ్ ఆర్ట్స్ చదివారు. అదే యూనివర్సిటీ నుంచి 1956లో జర్నలిజంలో పీజీ డిప్లమా చేశారు. 1959లో అదే యూనివర్సిటీ నుంచి ఎల్ఎల్‌బి చేశారు. 1948లో ఆంధ్ర జనతాలో తన జర్నలిజం జీవితాన్ని ప్రారంభించారు. తెలుగు భాషా సినీ విమర్శకుడిగా, పాత్రికేయుడుగా ఆయన 1988లో పదవీ విరమణ చేశారు. ఆయన ఈనాడులో, ఆంధ్రభూమిలో పనిచేశారు.తెలుగు విశ్వవిద్యాలయంలో విజిటింగ్ ప్రొఫెసర్‌గా పనిచేశారు. తెలుగు భాషోద్యమ సమాఖ్యకు అధ్యక్షుడిగా పనిచేశారు. తెలుగు విశ్వవిద్యాలయం నుంచి గౌరవ డాక్టరేట్ అందుకున్నారు. వెటరన్ జర్నలిస్టు అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా పనిచేశారు. వరదాచారి మృతి పట్ల సిఎం కెసిఆర్ సంతాపం తెలిపారు. నాలుగు దశాబ్దాల పాటు జర్నలిజం రంగానికి సేవలందించారని సిఎం అన్నారు. వారి కుటుంబ సభ్యులకు సిఎం కెసిఆర్ తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# సోషల్ మీడియాలో బరితెగించిన బిజెపి

### పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, నవంబరు 3, ప్రభాతవార్త:** రాష్ట్రంలో గతంలో దుబ్బాక తరహా లోనే మునుగోడులో ఫేక్ పార్టీ బిజెపి సోషల్ మీడియాలో బరితెగించిందని పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు ఆయన ట్వీట్ చేశారు. కాంగ్రెస్ అభ్యర్థి మునుగోడు ఆడబిడ్డ స్రవంతిపై మార్ఫింగ్ ఫొటోలతో తప్పుడు ప్రచారం చేస్తుందన్నారు. తమ ఓటమి ఖాయం అన్న భయం ఉన్న వాళ్లే ఇలాంటి నీచానికి దిగజారుతున్నారన్నారు.

# సోషల్ వెల్ఫేర్ గురుకులంలోని 94 మంది విద్యార్థులకు ఎంబిబిఎస్‌లో సీట్లు

- గత యేడాది 236 మందికి సీట్లు
- విద్యార్థులను అభినందించిన మంత్రి కొప్పుల ఈశ్వర్

**హైదరాబాద్, నవంబరు 3, ప్రభాతవార్త:** తెలంగాణ స్టేట్ సోషల్ వెల్ఫేర్ గురుకుల సొసైటీ అధ్వర్యంలో కొనసాగుతున్న గురుకుల కాలేజీల్లో చదివే 94 మంది విద్యార్థులు ఎంబిబిఎస్ సీట్లు పొందినట్టు సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ తెలిపారు. మొదటి ఫేజ్‌లో ఎంబిబిఎస్ సీట్లు పొందిన విద్యార్థులను మంత్రి కొప్పుల ఈశ్వర్ అభినందించి.. శుభాకాంక్షలు తెలిపారు. కాళోజీ నారాయణరావు హెల్త్ యూనివర్సిటీ బుధవారం ప్రకటించిన మొదటి విడత ఎంబిబిఎస్ సీట్ల కేటాయింపులో 94 మంది సోషల్ వెల్ఫేర్ గురుకుల విద్యార్థులు సీట్లు పొందారు. రెండో ఫేజ్‌లో మరికొంతమంది ఎంబిబిఎస్ సీట్లు సాధించే అవకాశం ఉంటుందని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు.

గత యేడాది 236 మంది ఎంబిబిఎస్ సీట్లు పొందినట్టు చెప్పారు. సోషల్ వెల్ఫేర్ గురుకుల కాలేజీల్లో చదివే విద్యార్థుల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచే వారికి ప్రత్యేకంగా నీట్ పరీక్ష కోసం ఆపరేషన్ బ్లూ క్రిస్టల్ ప్రోగ్రామ్ (ఓపీబీసీ)ని నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఎంబిబిఎస్ సీట్లు పొందిన వారిలో పి సాయి కుమార్ ఉస్మానియా మెడికల్ కాలేజీలో, జి అభిషేక్ గాంధీ మెడికల్ కాలేజీలో, ఏ వంశీకృష్ణ ఆదిలాబాద్ రిమ్స్ లో, సీహెచ్ మోహన్, కె మనోజ్ కుమార్ గాంధీ మెడికల్ కాలేజీలో, దెంకల ఉమా మహేశ్వరి భద్రాద్రి కొత్తగూడెం మెడికల్ కాలేజీలో సీట్లు పొందినట్టు తెలంగాణ సోషల్ వెల్ఫేర్ గురుకుల సొసైటీ కార్యదర్శి రోనాల్డ్‌రాస్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

### మైనారిటీ గురుకుల విద్యార్థులు నలుగురికి ఎంబిబిఎస్ సీట్లు

తెలంగాణ మైనారిటీ గురుకుల సొసైటీ అధ్వర్యంలో కొనసాగుతున్న కాలేజీల్లో చదివిన వారిలో నలుగురికి ఎంబిబిఎస్ సీట్లు వచ్చిన సొసైటీ కార్యదర్శి షఫీయుల్లా గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

# రూ. 35 వేల కోట్లతో ఇళ్లు

≫ ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్ విలేఖరుల సమావేశంలో వివరించారు. దీంతో పాటు మన రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గడప గడపకు మన ప్రభుత్వంలో భాగంగా పనుల నిర్వహణకు ఒక్కొక్క సచివాలయానికి 20 లక్షలు మంజూరు చేస్తూ, 15 వేల సచివాలయాలు ఉంటే 3వేల కోట్ల రూపాయలు ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. రాష్ట్రంలో 15 వేల సచివాలయాలు ఉంటే వాటిల్లో 3647 సచివాలయాలను ప్రజా ప్రతినిధుల ద్వారా విజిట్ చేశారని, 3344 పనులకు కలెక్టర్ల ద్వారా పనులు మంజూరు కాగా, వీటిల్లో 2317 సచివాలయాల్లో పనులు కూడా మొదలు కావడం జరిగిందన్నారు. ఈ పనులను కూడా రాష్ట్ర ముఖ్యమంత్రి గారి ఆదేశాల మేరకు త్వరిగతిన పూర్తి చేయాలనే ఉద్దేశంతో సిమెంట్ కూడా మార్కెట్ ధరకంటే తక్కువ ధరకే ఇవ్వడం వల్ల ఎక్కువ పనులు త్వరగా పూర్తి చేస్తారన్నారు. అలాగే విద్యుత్ పనులకు సంబంధించి ఎటువంటి డిపాజిట్ లేకుండా పనులు చేస్తున్నామని, పని పూర్తి అయిన తరువాత సంబంధిత బిల్లులు అప్లోడ్ చేసిన తర్వాత వాటిని క్లియర్ చేయడం జరుగుతుందన్నారు. జగనన్న ఇళ్ళ కాలనీల్లో మౌలిక సదుపాయాల కొసం 34 వేల కోట్ల రూపాయలతో డిపిఆర్ ఆమోదించడం జరిగిందన్నారు. వీటిల్లో విద్యుత్ కు సంబంధించి 7వేల కోట్ల రూపాయలకు అనమతులు మంజూరుతో పాటు పనులు కూడా జరుగుతున్నాయన్నారు. కర్నూలు జిల్లాలో 2500 ఇళ్లకు నీటి సౌకర్యం కల్పించారన్నారు. అలాగే 3500 ఇళ్లు రూఫ్ కాస్ట్ స్థాయిలో ఉన్నాయని, 6800 ఇళ్లు బేస్మెంట్ లెవెల్ స్థాయికి వచ్చాయన్నారు. హౌసింగ్ సిబ్బంది ఇళ్ళ నిర్మాణానికి సంబంధించిన బిల్లుల మంజూరుకు లబ్దిదారులను కమిషన్లు తీసుకుంటున్నారని పాత్రికేయులు స్పెషల్ సి ఎస్ దృష్టికి తీసుకు రాగా పేదల కోసం ముఖ్యమంత్రి ఇళ్లు నిర్మిస్తుంటే, లబ్ది దారులను డబ్బు అడగడం చాలా తప్పు అని, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పెషల్ సి ఎస్ హెచ్చరించారు. అనంతరం విలేఖరులు అడిగిన ప్రశ్నలకు జిల్లా కలెక్టర్ వివరణ ఇస్తూ ఆప్షన్ 3 ద్వారా ఇళ్లు కట్టించడానికి ప్రభుత్వం అన్ని విధాలా సహాయ సహకారాలు ఇస్తోందని, ప్రజలు ముందుకు వచ్చేలా వారికి అవగాహన కల్పించాలని మీడియా వారికి సూచించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎస్.రామ్ సుందర్ రెడ్డి, హౌసింగ్ పిడి వెంకట నారాయణ, హౌసింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో తాజా కేసులు 66

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 3:** రాష్ట్రంలో కరోనా పాజిటివ్ కేసులు మెల్లగా తగ్గుతున్నాయి. గురువారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 66 కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది. ఇప్పటివరకు రాష్ట్రంలో 8,40,411 పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు.రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది. ఒక్క రోజులో 6844 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటివరకు రాష్ట్రంలో 3,79,50,478 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు కరోనా నుంచి 8,35,806 మంది కోలుకోగా (99.45 శాతం) గురువారం 81 మంది కోలుకున్నారు,మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 494 కు చేరింది.

# కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను సందర్శించిన యువ ఐఎఎస్ అధికారులు

**హైదరాబాద్, నవంబరు 3, ప్రభాతవార్త:** తెలంగాణ కేడర్‌కు కేటాయించబడిన ఎని మిది మంది యువ ఐఎఎస్ అధికారులు గురువారం బంజారాహిల్స్ లోని కమాండ్ కంట్రోల్ కేంద్రాన్ని సందర్శించారు.

2020 బ్యాచ్ అధికారులయిన వీరు శిక్షణలో భాగంగా కమాండ్ కంట్రోల్‌ను సందర్శించగా వీరికి ఈ సందర్భంగా కొత్వాల్ ఆనంద్ సహా ఇంఛార్జి ఉప కొత్వాల్ (శాంతి భద్రతలు) విక్రం సింగ్ మాన్, సంయుక్త కొత్వాల్ రమేష్ (పరిపాలన) సహా ఇతర అధికారులు స్వాగతం పలికారు. ఈ సం దర్భంగా కొత్వాల్ ఆనంద్ కమాండ్ కంట్రోల్ నిర్మాణంతో పాటు ఇక్కడ ఏర్పాటైన కమి షనర్ కార్యాలయం

ప్రత్యేకత గురించి వివరించారు.కమాండ్ కంట్రోల్‌లో వు న్న మౌలిక వసతులతో పా టు ఇక్కడ వున్న అధునాతన టెక్నాలజి గురించి, దీనివల్ల సర్కారీ విభాగాలకు, ముఖ్యంగా పోలీసు శాఖ కు శాంతి భద్రతల నిర్వహణలో కలుగుతున్న ప్రయోజనాల గురించి ఆయన యువ ఐఎఎస్‌లకు వివరించారు.

# సీనియర్ జర్నలిస్టు కెఎల్‌రెడ్డి కన్నుమూత

**హైదరాబాద్, నవంబరు 3, ప్రభాతవార్త :** సీనియర్ జర్నలిస్ట్ కెఎల్ రెడ్డి గురువారం తెల్లవారుజామున వరంగల్‌లో కన్నుమూశారు. ఆయన వయస్సు 92 సంవత్సరాలు. నల్లగొండ జిల్లా పరసాయపల్లెకు చెందిన కంచర్ల లక్ష్మారెడ్డి (కెఎల్ రెడ్డి) కొంతకాలంగా ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారు. వరంగల్‌లో ఉంటూ చికిత్స పొందుతున్నారు. 1950లో ఉస్మానియా యూనివర్సిటీలో డిగ్రీ పూర్తిచేసిన రెడ్డి సూర్యదేవర రాజ్యలక్ష్మి నిర్వహించిన తెలుగుదేశం రాజకీయ వారపత్రికలో తన సుదీర్ఘ జర్నలిజం ప్రస్థానానికి శ్రీకారం చుట్టారు. ఆ తర్వాత ఈనాడు, ఆంధ్రప్రభ, ఆంధ్రపత్రిక, తదితర పత్రికల్లో పనిచేశారు. 1969నాటి తెలంగాణ ఉద్యమంలో 'నేడు' పేరుతో మూడు నెలలపాటు ఒక కరపత్రాన్ని వెలువరించారు. తెలంగాణ ఉద్యమ వార్తలను ఇందులో ప్రముఖంగా ప్రచురించారు. అనుమతి లేకుండా 'నేడు'ను వెలువరించడంతో నెల రోజులపాటు కఠిన కారాగార శిక్ష ముషీరాబాద్‌లో అనుభవించవల్సి వచ్చింది. తెలంగాణ కోసం అక్షరాలనే ఆయుధాలుగా చేసుకున్న రెడ్డి జైలుశిక్ష విధించినా భయపడలేదు. అక్షరయోధుడు పేరిట కెఎల్ రెడ్డి గురించి గోవిందరాజు చక్రధర్ ఆంధ్రభూమిలో రాసిన ప్రత్యేక కథనం ముఖ్యమంత్రి కెసిఆర్ దృష్టిని ఆకర్షించింది. రెడ్డి ఆర్థిక ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని సిఎం సహాయ నిధి నుంచి రూ. 15 లక్షలు ఆర్థిక సహాయాన్ని అందించారు. ముక్కుసూటిగా ఆయన మాట్లాడేవారు. కెఎల్ రెడ్డి మృతి పట్ల ప్రముఖ సంపాదకుడు ఎంవిఆర్ శాస్త్రి, సీనియర్ జర్నలిస్టు డాక్టర్ మాడభూషి శ్రీధర్, ప్రగాఢ సంతాపాన్ని తెలియ జేశారు. కెఎల్‌రెడ్డితో తమకు ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. వయోధిక పాత్రికేయ సంఘం అధ్యక్షుడు దాసు కేశవరావు, ఉపాధ్యక్షుడు ఉడయవర్లు, కార్యదర్శి కొండా లక్ష్మణ్‌రావు ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు.

# పోలింగ్ వేళ ఇసికి ప్రధాన పార్టీల పరస్పర ఫిర్యాదులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 3:** మునుగోడులో ఓవైపు పోలింగ్ కొనసా గుతుండగా.... ప్రధాన పార్టీల నేతలు పోటాపోటీగా ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు. ప్రత్యర్థి పార్టీ నేతలు నిబంధనలు ఉల్లంఘిస్తున్నా రంటూ టిఆర్‌ఎస్, బిజెపి నాయకులు రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రధాన అధికారికి ఫిర్యాదు చేసుకున్నారు. సీఈవో వికాస్‌రాజ్‌తో మాట్లాడిన మంత్రి జగదీశ్‌రెడ్డి... బిజెపి మద్యం, నగదు పంపిణీ చేస్తోందని వివరించారు. చౌటుప్పల్, జనగామ, చండూరు, తుమ్మలపల్లిలో పంపిణీ జరుగుతున్నట్లు ఆయన... నిబంధనలకు విరు ద్ధంగా పోలింగ్‌కు ముందు రోజు నుంచి ధర్నాలు చేస్తున్నట్లు తెలిపారు. మరోవైపు బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్... సీఈవో వికాస్‌రాజ్‌కు ఫోన్ చేశారు. మునుగోడులో టిఆర్‌ఎస్ నాయకులు డబ్బులు పంచుతున్నారంటూ ఆయన ఫిర్యాదు చేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులపై బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటి వరకు ఎన్నికల కమిషన్ దృష్టికి 28 ఫిర్యాదులు రాగా, మునుగోడు కాంగ్రెస్ అభ్యర్థి ప్వాయి స్రవంతి సైతం ఈసీని ఆశ్రయించారు. తన ఫోటో మార్ఫింగ్ చేసే సోషల్ మీడియాలో తనపై దుష్ప్రచారం చేస్తున్నారని ఈసీకి ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్‌రాజ్ వారిపై చట్టపరంగా తగు చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. మునుగోడు నియోజకవర్గంలోని మర్రిగూడలో రెండు వర్గాల మధ్య చిన్న ఘర్షణ జరిగింది. టిఆర్‌ఎస్ శ్రేణులు ఓటర్లను మభ్యపెడుతున్నారని ఆరోపిస్తూ బిజెపి నాయకులు ఆందోళన చేపట్టారు. గజ్వేల్ టిఆర్‌ఎస్ నాయకులు ఇక్కడ ఉన్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే సిద్దిపేటకు చెందిన వ్యక్తులను పోలీసులకు బిజెపి కార్యకర్తలు అప్పగించారు. దీంతో ఇరు వర్గాల మధ్య గొడవ జరిగింది. పోలింగ్ నిలిపేయాలంటూ పోలీసులతో బిజెపి నాయకులు వాగ్వాదానికి దిగారు. వీడియోలు తీస్తున్నామనే నెపంతో బిజెపి శ్రేణులు పోలీసులు అదుపులోకి తీసుకున్నారని అన్నారు. బిజెపి శ్రేణులు అరెస్టును నిరసిస్తూ కార్యకర్తలు ఆందోళనకు దిగారు. నాంపల్లి మండలం మల్లప్పరాజుపల్లిలో రూ.10 లక్షల నగదు పట్టుబడింది. నగదు తరలిస్తున్న కారును బిజెపి శ్రేణులు పట్టుకున్నాయి.

# రాష్ట్రంలోనే తొలిసారి ముఖర పంచాయతీలో సౌర విద్యుత్

**హైదరాబాద్, నవంబరు 3, ప్రభాతవార్త :** తెలంగాణలో సౌరవిద్యుత్‌ను ఏర్పాటు చేసుకున్న పంచాయతీగా ముఖర (కె) రికార్డుకెక్కింది. వీధిదీపాలు, రక్షిత మంచినీటి ట్యాంకులు వంటి వాటికి వినియోగించే విద్యుత్ ఖర్చులు భారంగా మారడంతో సౌరవిద్యుత్ వైపు దృష్టిసారించింది. ఆదిలాబాద్ జిల్లాలోని ముఖర పంచాయతీ సొంత నిధులతో సౌర విద్యుత్‌ను ఏర్పాటు చేసుకుని మిగిలిన వాటికి ఆదర్శంగా నిలిచింది.

# 11 నుంచి డిపార్ట్‌మెంటల్ పరీక్షలు

## నేటి నుంచి హాల్‌టిక్కెట్ల డౌన్‌లోడ్

## 20 వరకు కొనసాగనున్న పరీక్షలు

**హైదరాబాద్, నవంబరు 3, ప్రభాతవార్త:** తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీఎస్‌పీఎస్‌సీ) నిర్వహించే డిపార్ట్‌మెంటల్ పరీక్షలను ఈ నెల 11 నుంచి ప్రారంభించనున్నట్టు కమిషన్ కార్యదర్శి అనితా రామచంద్రన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందుకు సంబంధించిన హాల్ టికెట్లను నేటి(శుక్రవారం) నుంచి డౌన్‌లోడ్ చేసుకోవడానికి అవకాశం కల్పించినట్టు తెలిపారు. పరీక్షలు ఈ నెల 20 వరకు కొనసాగనున్నాయి. పరీక్షలను 9 జిల్లా కేంద్రాల్లో నిర్వహిస్తున్నట్టు తెలిపారు. హైదరాబాద్ కూడా రంగారెడ్డి జిల్లాలు హెచ్‌ఎండీఏ పరిధిగా పరిగణించి పరీక్షలను నిర్వహిస్తున్నారు. పరీక్షలను కంప్యూటర్ బేస్డ్ టెస్ట్(సీబీటీ) విధానంలో అబ్జెక్టివ్ టైప్‌లో నిర్వహించనున్నారు. సర్వే మరియు లాంగ్వేజ్ పరీక్షలను మాత్ర వ్యాసరూపంలో నిర్వహిస్తున్నారు. డిపార్ట్‌మెంటల్ పరీక్షల కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు నేటి నుంచి కమిషన్ వెబ్‌సైట్ నుంచి సాయంత్రం 5 గంటల నుంచి హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవడానికి అవకాశం కల్పించినట్టు ప్రకటనలో స్పష్టం చేశారు. ఇతర వివరాల కోసం కమిషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన 040- 22445566 హెల్ప్ డెస్క్‌కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చని పేర్కొన్నారు.

# మహిళా భద్రత విభాగం ఆధ్వర్యంలో ఘనంగా సైబర్ సెక్యూరిటీ అవగాహన కార్యక్రమం

**హైదరాబాద్, నవంబరు 3, ప్రభాతవార్త:** సైబర్ సెక్యూరిటీపై ప్రజల్లో మరింత అవగాహన కలిగించేందుకు మహిళా భద్రతా విభాగం (డబ్ల్యుఎస్‌డబ్ల్యు) అక్టోబర్ నెలలో రాష్ట్ర వ్యాప్తంగా ప్రత్యేక కార్యక్రమాలను ఘనంగా నిర్వహించింది. ప్రపంచ వ్యాప్తంగా ప్రతి ఏడాది అక్టోబర్ నెలలో సైబర్ సెక్యూరిటీపై ప్రజల్లో అవగాహన కలిగించే కార్యక్రమాలు అన్ని దేశాలు నిర్వహిస్తుంటాయి. ఇందులో భాగంగా గత నెల డబ్ల్యుఎస్‌డబ్ల్యు ఆధ్వర్యంలో రాష్ట్రంలోని అన్ని జిల్లాలు, కమిషనరేట్లలో ఈ కార్యక్రమా లు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా లక్‌డికాపూల్‌లోని డబ్ల్యు ఎస్‌డబ్ల్యు కార్యాలయంలో గురువారం జరిగిన ఓ కార్యక్రమంలో ఆ విభాగం అదనపు డిజి స్వాతి లక్రా, డిఐజి సుమతితో పాటు ఇతర అధికారులు పాల్గొన్ని సైబర్ సెక్యూరిటీపై అవగాహన కలిగించేందుకు సంబంధించిన గోడ పత్రికలను విడుదల చేశారు. ఈ సం దర్భంగా స్వాతి లక్రా మాట్లాడుతూ డబ్ల్యుఎస్‌డబ్ల్యు ఆధ్వర్యంలో సైబర్ సెక్యూరిటీపై ప్రజల్లో అవగాహన కలిగించేం దుకు తమ వంతుగా కృషి చేశామని తెలిపారు. ఇందుకోసం డిజిటల్ వ్యూహంతో సమగ్ర షెడ్యూల్‌ను రూపొందించి వాటిని పక్కాగా అమలు చేశామని ఆమె తెలిపారు.

సైబర్ నేరాల నిరోధానికి ప్రజల్లో క్షేత్రస్థాయిలో అవగాహన కోసం షీ బృందాలు ఎంతగానో కృషి చేశాయని ఆమె కొనియాడారు. ఇదే సమయంలో మనుషుల అక్రమ రవాణా నివారణకు యాంటీ హ్యూమన్ ట్రాఫి కింగ్ యూనిట్లను కూడా నియమించామని ఆమె వెల్లడించారు. ఇదే సమయంలో ఆయా ప్రాంతాల విద్యార్థుల కోసం అనేక అంశాలపై పోటీలు నిర్వహించామని, దీం తో పాటు రెండు లక్షలకు పైగా కరపత్రాలను తెలుగు, ఆంగ్ల భాషల్లో సైబర్ నేరాల అవగాహనకు సంబంధించి ముద్రించి ప్రజలకు పంపిణీ చేశామని స్వాతి లక్రా తె లిపారు. ఇదే సమయంలో డబ్ల్యుఎస్‌డబ్ల్యు విభాగం బృందాలు 200పైగా గ్రామాలలో పాటు 150కి పైగా పాఠశాలు, కాలేజీలు, బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, నివాస ప్రాంతాలు, కోచింగ్ కేంద్రాలు, మార్కెట్లు, షాపింగ్ మాల్స్‌లలో సైబర్ నేరాల నివారణపై ప్రజల్లో అవగాహన కోసం ప్రచారం చేయడం జరిగిందని ఆమె తెలిపారు. డ బ్ల్యుఎస్‌డబ్ల్యు విభాగం నిర్వహించిన కార్యక్రమాల్లో లక్షా పది వేల మందికి పైగా విద్యార్థులు పాల్గొన్నారని ఆమె తెలిపారు. సైబర్ బెదిరింపులు, సైబర్ మోసాలు, లో న్ యాప్‌లు, ఓఎల్ ఎక్స్ మోసాలు, ఓటిపి మోసాలు, సోషల్ మీడియా భద్రతత, గోప్యత సెట్టింగ్‌లు, చిన్న పిల్లలు ఇంటర్నెట్ బ్రౌజ్ చేసే సమయంలో తీసుకోవాల్సి న జాగ్రత్తలు, గేమింగ్ యాప్‌లను ఉపయోగించే సమయంలో తీసుకోవాల్సి న జాగ్రత్తలు వంటి అంశాలపై బ్యానర్లు, పోస్టర్ల ద్వారా చైతన్యం కలిగించామని ఆమె వెల్ల డించారు. దీంతో పాటు డబ్ల్యుఎస్‌డబ్ల్యు వెబ్‌సైట్ ద్వారా ప్రత్యేకంగా నేరుగా డిజిటల్ క్విచ్ నిర్వహించ డం, షీ బృందాలు, యాంటి హ్యూమన్ ట్రాఫికింగ్ బృందాలు నేరుగా పాఠశాలలు, కాలేజిలకు వెళ్లి సైబర్ నేరాలపై క్విజ్ పోటీలను



సైబర్ నేరాలపై అవగాహనకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను విడుదల చేస్తున్న డబ్ల్యుఎస్‌డబ్ల్యు చీఫ్ స్వాతి లక్రా. చిత్రంలో డిఐజి సుమతి తదితరులున్నారు

నిర్వహించడం జరిగిందని, ఈ కార్యక్రమాలు విద్యార్థుల్లో ఉత్సాహాన్ని ఇచ్చాయని స్వాతి లక్రా తెలిపారు. ఈ క్విజ్ పోటీలలో 30 వేల మందికి పైగా విద్యార్థులు, ఆయా ప్రాంతాల పౌరులు పాల్గొన్నారని ఆమె తెలిపారు. సైబర్ నేరాల నివారణతో పాటు మను షుల అక్రమ రవాణా నిరోధానికి డబ్ల్యుఎస్‌డబ్ల్యు నిరంతరం కృషి చేస్తూనే వుంటుందని ఆమె తెలిపారు.

# కేంద్రంలో ఎస్టీ రిజర్వేషన్ల చట్టబద్ధతకు కృషి చేయాలి

### రాహుల్‌గాంధీకి ఎరుకుల సంఘం నేత రఘు విజ్ఞప్తి

**హైదరాబాద్ (సైఫాబాద్), నవంబరు 3, ప్రభాతవార్త :** ఎస్టీలకు రాష్ట్ర ప్రభుత్వం 10 శాతం రిజర్వేషన్లు కల్పించిన నేపథ్యంలో జాతీయస్థాయిలో కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో 9వ షెడ్యూల్‌లో బిల్లు పెట్టి చట్టం చేయాలని తెలంగాణ ప్రదేశ్ ఎరు కుల సంఘం రాష్ట్ర కార్యదర్శి బదనాపురం రఘు, రాంపల్లి నర్సింహ, తెలంగాణ ఏకలవ్య ఎరుకుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వనం రమేష్, వనం అశోక్ ఎఐటియుసి నేత రాహుల్‌గాంధీకి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు రాహుల్‌గాంధీ తెలంగాణ రాష్ట్రంలో జోడోయాత్ర తలపెట్టిన సందర్భంలో వారు రాహుల్‌గాంధీకి వినతిపత్రం సమర్పించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 8 సంవత్సరాలు గడిచినప్పటికి ఆదివాసి గిరిజనులు వారి తెగల భాషా సంస్కృతి స్వయం పరిపాలన ఉండే విధంగా అన్ని రాష్ట్రాలలో ఎస్టీ కమిషన్‌లు ఏర్పడ్డాయని, అదేవిధంగా తెలంగాణలో ఏర్పాటు చేయడం జరిగిందని వారు వివరించారు. ఆదివాసి గిరిజనులు దశాబ్దాల తరబడి పోడు భూములను సాగుచేసుకుని జీవనం గడుపుతున్నారని, వారికి అటవీ ప్రాంతంలో పట్టాలు పంపిణీ చేయాలని కోరారు.

# బొమ్మ బ్లాక్‌బస్టర్ హిట్ అవ్వాలి

**హీరో నాగశౌర్య**

విజయీభవ ఆర్ట్స్ పతాకంపై నందు విజయ్‌కృష్ణ హీరోగా, యాంకర్‌గా రెండు తెలుగు రాష్ట్రాల్లో స్పెషల్ ఇమేజ్‌ను సొంతం చేసుకున్న రష్మిగౌతమ్ హీరోయిన్‌గా రాజ్‌విరాట్‌ను దర్శకుడిగా పరిచయంచేస్తూ ప్రవీణ్ పగడాల, బోసుబాబు నిడుమోలు, ఆనంద్‌రెడ్డిమద్ది, మనోహర్‌ఎడ్డి యెడ



సంయుక్తంగా నిర్మించిన చిత్రం బొమ్మ బ్లాక్‌బస్టర్... ఈసినిమాలోని పాటలకు, టీజర్‌కు మంచి స్పందన వచ్చింది.. అన్ని కార్యక్రమాలు పూర్తిచేసుకుని విడుదలకు సిద్ధమైంది. ఈసందర్భంగా ప్రీరిలీజ్ వేడుకను నిర్వహించారు.. ముఖ్యఅతిథిగా ప్రముఖ హీరో నాగశౌర్య మాట్లాడారు.. మంచి కథతో వస్తున్న ఈసినిమా ట్రైలర్, పాటలుచూస్తుంటే ఈసినిమా చూడాలనిపిస్తోందన్నారు. థియేటర్ల నుంచి వచ్చిన ఆర్టిస్టులు అందరినీ, ఈసినిమాకు తీసుకువచ్చి వారికి అవకాశం కల్పించటం చాలాగ్రేట్ అన్నారు. హీరోహీరోయిన్లు అందరూ చాలా బాగా నటించారన్నారు..మంచి కంటెంట్‌ను నమ్ముకుని తీసిన దర్శక, నిర్మాతలకు యూనిట్‌కు అందరినీ ఈసినిమా టైటిల్ మాదిరే ఈసినిమా బిగ్ బ్లాక్‌బస్టర్ అవ్వాలని మనస్ఫూర్తిగా కోరుతున్నానని అన్నారు. కార్యక్రమంలో ప్రముఖ దర్శకుడు విమల్‌కృష్ణ, సుడిగాలి సుధీర్, చిత్ర హీరోనందు, చిత్ర నిర్మాతలు బోసుబాబు నిడుమోలు, ప్రవీణ్ రెడ్డి, ఆనంద్‌రెడ్డి, మనోహర్‌రెడ్డి, హీరోయిన్ రష్మీగౌతమ్, చిత్ర దర్శకుడు రాజ్ విరాట్, సంగీత దర్శకుడు ప్రశాంత్ ఆర్ విహారి తదితరులు మాట్లాడారు.




# జెట్టి లో విజువల్స్ ఆశ్చర్యపరిచాయి: దర్శకుడు మలినేని గోపీచంద్

వర్ధిన్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై వేణు మాధవ్ కోనిర్మాతగా, సుబ్రహ్మణ్యం పిచ్చుక దర్శకత్వంలో రూపొందిన చిత్రం జెట్టి.. మాన్యం కృష్ణ, నందితా శ్వేత జంటగా, శివాజీరాజా, కన్నడ కిషోర్ తదితరులు కీలకపాత్రల్లోనటించిన ఈసినిమా నవంబర్ 4న రిలీజ్ కానుంది.. జెట్టి మూవీ ట్రైలర్‌ను సక్సెస్‌ఫుల్ దర్శకుడు మలినేని గోపీచంద్ వీరసింహారెడ్డి సెట్స్‌లో లాంచ్ చేశారు.. ఈసందర్భంగా దర్శకుడు గోపీచంద్ మలినేని మాట్లాడారు. జెట్టిట్రైలర్‌లో కొన్ని విజువల్స్ నన్ను ఆశ్చర్యపరిచాయని



అన్నారు. చాలా రియలిస్టిక్ అప్రోచ్‌తో మత్స్యకారుల జీవితాలను తెరమీదకు తెచ్చిన విధానం బాగుం దన్నారు. ఈ కథలో మట్టివాసనలు తెలుస్తున్నాయి. వీరి ప్రయత్నం విజయవంతం కావాలని కోరుకుంటున్నానని అన్నారు. ఈసినిమాతో హీరోగా పరిచయం అవుతున్న కృష్ణకు దర్శకుడు సుబ్రహ్మణ్యం పిచ్చుకకు అభినందనలు అన్నారు. కార్యక్రమంలో హీరో మాన్యం కృష్ణ, దర్శకుడు సుబ్రహ్మణ్యం తదితరులు మాట్లాడారు.

# 'దోస్తాన్' టీజర్ రిలీజ్



శ్రీ సూర్యమూవీస్ క్రియేషన్స్ పతాకంపై సిద్ స్వరూప్, ఆర్ కార్తికేయ, ఇందు ప్రియ , ప్రియ పల్లవి నటీనటులుగా సూర్యనారాయణ అక్కమ్మగారి స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం దోస్తాన్.. ఈచిత్రం టీజర్‌ను విడుదల చేశారు. ముఖ్యఅతిథిగా ఫిల్మ్ ఛాంబర్ అధ్యక్షుడు బసిరెడ్డి టీజర్‌ను విడుదల చేశారు. వీరితోపాటు నిర్మాత పద్మిని నాగులప్లి, తుమ్మలపల్లి రామసత్య నారాయణ, మూసా ఆలీఖాన్‌తోపాటు చిత్రయూనిట్ సభ్యులు పాల్గొన్నారు.. బసిరెడ్డి మాట్లాడుతూ, దోస్తాన్ పేరుతో వస్తున్న ఈచిత్రం టీజర్ బాగుందన్నారు. మంచి కథను ఎంచుకుని తెరకెక్కించిన దర్శక, నిర్మాత సూర్యనారాయణకు ఈసినిమా బిగ్ హిట్ అవ్వాలన్నారు. అలాగే ఈసినిమాకు పనిచేసిన టీం అందరికీ మంచి పేరు రావాలని కోరుతూ ఆల్‌దిబెస్ట్ అని తెలిపారు. దర్శక, నిర్మాత సూర్యనారాయణ అక్కమ్మ మాట్లాడుతూ, సిద్ స్వరూప్ అందించిన కథ నచ్చటంతోఈచిత్రం చేయటం జరిగిందన్నారు.. అన్నివర్గాలను ఆకట్టుకునే ఈసినిమా పూర్తిచేయ టానికి 96 రోజులు పట్టిందన్నారు. త్వరలో విడుదల చేయటానికి సన్నాహాలు చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో చిత్ర హీరోసిద్ స్వరూప్, ఆర్‌కార్తికేయ, హీరోయిన్ ప్రియ వల్లబి మాట్లాడారు.

# డిసెంబర్ 2న రానున్న 'హిట్ 2'




క్షణం , గూఢచారి, ఎవరు వంటి వైవిధ్యమైన చిత్రాల్లో హీోగా మెప్పించి మేజర్ చిత్రంతోపాన్‌ఇండియా రేంజ్‌లోతనదైన గుర్తింపు సంపాదించుకున్న వెర్సటైల్ హీరో అడివి శేష్, ఆయన కథనాయకుడిగా శైలేష్‌కలను దర్శ కత్వంలో రూపొందుతున్న క్రైమ్ ఇన్వెస్టిగేషన్ థ్రిల్లర్ హిట్ 2.. ఈచిత్రా నికి మొదటి భాగంగా వచ్చిన హిట్ సినిమా ప్రేక్షకులను మెస్మరైజ్ చేసిన సంగతి తెలిసిందే.. ఇపుడు హిట్ 2 డిసెంబర్ 2న రాబోతోంది... గురువారం ఈసినిమా టీజర్‌ను విడుదల చేశారు.. హీరో అడివి శేష్ మాట్లాడుతూ, చాలా ఎగ్జయి టింగ్‌గా అన్పిస్తోందన్నారు. .నా జర్నీ గురించి ఆలోచిస్తున్నాను.. హీరోలందరికీ నచ్చే హీరో నేను.. క్షణం సినిమాకు ఎవరు సపోర్ట్ చేయ నపుడు బన్నీ ఇంత పెద్ద లెటర్ రాసి బ్యూటిఫుల్ సపోర్ట్ ఇచ్చారు. మహేష్‌సార్ నా క్షణం టీజర్ రిలీజ్ చేయటమే కాదు.. నాతో మేజర్ సినిమా చేసి పాన్ ఇండియా రేంజ్‌కు తీసుకెళ్లారని అన్నారు.చాలా హ్యాపీగా ఉంద న్నారు. నా ఫేవరేట్ హీరో నాని గూఢచారి, ఎవరు సినిమాల ట్రైలర్‌ను తనే లాంచ్ చేశార న్నారు. హిట్ వర్సెలోడిఫరెంట్ విజన్స్ ఉన్నాయని, అందుకనే హిట్2ను నేనుయాక్ట్ చేశానని అన్నారు. హిట్2 డిసెంబర్ 2న రానుందని చాలా ఎగ్జయిటింగ్‌గా ఉందన్నారు. కార్యక్రమంలో ఎడిటర్ గ్యారీ బిహెచ్, శ్రీనాధ్ మాగంటి, సినిమాటో గ్రాఫర్ మణికందన్, కోమలి ప్రసాద్, నిర్మాత ప్రశాంతి త్రిపురనేని, డైరెక్టర్ శేలేష్‌కొలను, మీనాక్షి చౌదరి, తదితరులు మాట్లాడారు.

# మట్టి కుస్తీ సెకండ్ లుక్ విడుదల

హీరో విష్ణువిశాల్ హీరోగా చెల్లా అయ్యావు దర్శకత్వంలోతెరకెక్కిన స్పోర్ట్స్ డ్రామా మట్టి కుస్తీ.. విడుదలకు సిద్ధమవుతోంది.. ఆర్‌టీ టీమ్ వర్క్స్, విష్ణువిశాల్ స్టూడియోస్ బ్యానర్లపై మాస్ మహారాజా రవితేజతో కలిసి విష్ణువిశాల్ ఈచిత్రాన్నినిర్మిస్తున్నారు.. విష్ణువిశాల్‌కు జోడీగా



ఐశ్వర్యలక్ష్మి హీరోయిన్‌గా నటిస్తోంది. రవితేజ ఫస్ట్‌లుక్‌ను విడుదల చేయగా, కాజల్ అగర్వాల్ సెకండ్ లుక్ పోస్టర్‌ను విడుదలచేశారు.. ఫస్ట్‌లుక్‌లో విష్ణు విశాల్ రెజ్లర్‌గా కన్పించగా,, సెకండ్ పోస్టర్‌లో సినిమాలోని రొమాంటిక్ సైడ్‌ను చూపించారు.. నూతన వధూవరుల దుస్తులోల విష్ణువిశాల్, ఐశ్వర్యలక్ష్మిలను రొమాంటిక్ కుస్తీలో ప్రజంట్ చేయటం ఆకట్టుకుంది. ఈచిత్రానికి జస్టిస్ ప్రభాకరన్ సంగీతం అందించారు.. షూటింగ్‌పార్ట్‌ను పూర్తిచేసుకుంది.. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి.. డిసెంబర్‌లో సినిమాను విడుదలచేసేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు.

# నేను గర్వపడే సినిమా: సంతోష్ శోభన్



ప్రామిసింగ్ హీరో సంతోష్ శివన్, దర్శకుడు మేర్లపాక గాంధీ తాజా చిత్రం లైక్‌షేర్ సబ్‌స్క్రైబ్. వెంకట్‌బోయనపల్లి నిహారిక ఎంటర్‌టైన మెంట్‌తో కలిసి అముక్త క్రియేషన్స్ నిర్మిస్తున్న ఈచిత్రంలో సంతోష్ శోభన్ సరసన ఫరియా అబ్దుల్లా నటిస్తోంది.. నవంబర్ 4న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది..ఈసందర్భంగా హీరో సంతోష్ శోభన్ మీడియాతో మాట్లాడారు. ఆయన మాటల్లోనే.. ఈచిత్రం కథ చాలా బాగా నచ్చింది.. అలాగే దర్శకుడు మేర్లపాక అంటే ఇష్టం. ఆయన కథతో ఏక్ మినీ కథ చేశాను.. ఆయనతో ఒక బాండింగ్ ఉంది.. ఆయన టైమింగ్ నాకు తెలుసు.. ఏక్ మినీ కథ తర్వాతే మళ్లీమళ్లీ వర్క్ చేయాలని అనుకున్నాం.. లక్కీగా తొందరగా అయిపోయింది.. కథ చెప్పిన నెల రోజుల తర్వాత షూటింగ్‌కు వెళ్లిపోయాం.. ఆయన కూడ నన్ను నమ్మారు.. ఈ విషయంలో చాలా ఆనందంగా ఉంది.. మనస్ఫూర్తిగా నవ్వుకుని నవ్విస్తూ చేసిన సినిమా ఇది.. ఈచిత్రానికి నేనే ఫస్ట్‌చాయిస్ అని దర్శకుడు చెప్పారు.. ఆయన మాటను నమ్ముతున్నాను..ఇందులో యూటూ ్యబర్ విప్లవ్ పాత్ర నాకు చాలా హైప్ ఇచ్చింది.. కెరీర్‌లో మొదటిసారి నా ఏజ్ పాత్రలో చేస్తున్నా. నా మనసు కు చాలా నచ్చింది.. ఎక్స్‌ప్రెస్ రాజా లా హైపర్ ఎనర్జిటిక్ క్యారెక్టర్ . చాలా ఇంటరెస్టింగ్‌గా ఉంది.. క్యారెక్టర్ మెయిన్ చాలా ఎంజాయ్ చేస్తూ చేశా.. యాక్టర్ జాబ్‌ను దర్శకుడు గాంధీ చాలా ఈజీగా చేసేస్తారు.. డైలాగ్‌ను పర్ఫెక్ట్‌గా రాస్తారు.. ఆయన రాసింది ఆయనలా చెబితేనే కుదురు తుంది.. ఫరియాతోపనిచేయటంచాలా మంచి అనుభవం. చాలా ఎనర్జిటిక్. తను ఒక సూపర్ డూపర్ తర్వాత చేసిన సినిమా ఇది.. ఎలాంటి లెక్కలు వేసుకోలేదు. .కథను నమ్మి చేసింది ఇది చాలా గొప్ప విషయం... ఫరియా నుంచి చాలా నేర్చుకున్నాను.. డిసెంబర్ 21న నందినిరెడ్డి గారి సినిమా అన్నిమంచి శకునములే వస్తోంది.. అలాగే యూవీ క్రియేషన్స్‌లోకళ్యాణం కమనీయం ఉంది. సమయం కుదిరితే ఓటిటిలను కూడ చేయాలని ఉంది.. నాకు యాక్షన్ కామెడీలు ఎక్కువ ఇష్టం..

# 'తలకోన' షూటింగ్ ప్రారంభం

మంత్ర ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై పల్లా కుమార్ యాదవ్ సమర్పణలో నగేష్ నారదాసి దర్శకత్వంలో అప్సర రాణి ప్రధాన పాత్రలోతలకొన చిత్రం పూజా కార్యక్రమాలతో ప్రారంభమైంది.. ఈ నూతన చిత్ర ప్రారం భోత్సవం గురువారం ప్రసాద్ ల్యాబ్స్‌లో



జరిగింది.. ప్రముఖ నిర్మాత రామారావు కెమెరా స్విచ్చాన్ చేయగా, ప్రముఖ నిర్మాత సి.కల్యాణ్ తొలి సన్నివేశానికి క్లాప్ ఇచ్చారు.. దర్శకుడు నగేష్ నాదాసి మాట్లాడుతూ, క్రైమ్‌థ్రిల్లర్‌గా ఈచిత్రం ప్రేక్షకులముందుకు రాబోతోందన్నారు. మొత్తం ఫారెస్ట్ బ్యాక్ డ్రాప్‌లో ఉండనుందని అన్నారు. కేవలం ప్రకృతి అందాలే కాదున అందులోఇంకో కోణం ఉంటుందన్నారు. అదేవిధంగా పాలి టిక్స్, మీడియాను సైతం మిక్స్‌చేసి చూపిం చటం జరుగుతుందన్నారు. అంతేకాకుండా ప్రకృతిలోఏం జరుగుతుందో తెలిపే ప్రయత్నం కూడ చేశామన్నారు.. కార్యక్రమం లో నిర్మాతల్లో ఒకరైన డి. శ్రీధర్‌రెడ్డి, సుభాష్ , హీరోయిన్ అప్సర రాణి, ప్రముఖ నిర్మాత రాహుల్ యాదవ్ నక్కా, ప్రముఖ దర్శకుడు వేగేశ్న సతీష్ పాల్గొన్నారు.







# పెరుగుతో మెరిసే జుట్టు!



ఎన్ని కండిషనర్లు రాసుకున్నా జుట్టు మళ్లీ పొడిగానే తయారవుతోంది? జుట్టు చివర్లు చిట్లిపోయి.. జుట్టంతా డ్యామజ్ అవుతోంది? చుండ్రతో వెంట్రెకలు బలహీనమై ఎక్కువగా రాలిపోతున్నాయా? అయితే వీటన్నింటినీ పరిష్కరించడానికి ఓ సహజసిద్ధమై మార్గం ఉంది. అందేంటంటే.. 'పెరుగుతో హెయిర్ ప్యాక్స్' పెరుగులో ఉండే పోషకాలు జుట్టుకు మంచి కండిషనర్‌గా పనిచేసి వెంట్రుకలకు బలాన్ని, మెరుపునూ ఇస్తాయి. అలాగే ఈ ప్యాక్స్ ఎండ, కాలుష్యాల నుంచి కూడ ఆజుట్టును కాపాడడంలో సహాయపడతాయి. ఈ క్రమంలో పెరుగుతో ఇంట్లోనే సులభంగా తయారు చేసుకునే హెయిర్ ప్యాక్స్ ఏటో చూసేద్దామా?

**తేనె పెరుగుతో షైనీగా..**



జుట్టు ఆరోగ్యంగా, మెరుస్తూ ఉండాలంటే ఈ ప్యాక్ వేసుకోవడం మంచిది.

**కావాల్సినవి...** గడ్డ పెరుగు–ఒక కప్పు, నిమ్మరసం–ఒక చెంచా , తేనె – ఒక చెంచా.

ప్యాక్ ఇలా! ముందుగా గడ్డ పెరుగులో నిమ్మరసం, తేనె వేసి పేస్ట్‌లాగా అయ్యేంత వరకూ కలుపుకోవాలి. ఈ మిశ్రమాన్ని జుట్టుకుదుళ్ల నుంచి చివర్ల వరకూ అప్లై చేసుకోవాలి. అరగంట తర్వాత షాంపూతో తలస్నానం చేసి కండిషనర్ రాసుకోవాలి. ఫలితంగా జుట్టుకు మెరుపు రావడంతో పాటు ఆరోగ్యంగా తయారవుతుంది. వారానికి రెండు సారు లీ ప్యాక్ వేసుకోవచ్చు.

**ఆలివ్ ఆయిల్ పెరుగుతో...** మాడంతా పొడిగా అయిపోయి.. చుండ్రు సమస్యతో బాధపడుతున్నారా? అయితే డోంట్‌వర్రీ.. ఈ ప్యాక్ ఓసారి ప్రయత్నిస్తే సరిపోతుంది.



కావాల్సినవి.. గడ్డ పెరుగు– ఒక కప్పు, ఆలివ్ ఆయిల్ – మూడు చెంచాలు

**ప్యాక్ ఇలా...**

ముందుగా ఒక కప్పు పెరుగు తీసుకొని అందులో ఆలివ్ నూనెవేసి బాగా కలుపుకోవాలి. దీనిలోంచి కాస్త మిశ్రమాన్ని మాడుపై వేసి ఓ పది నిమిషాల పాటు గుండ్రంగా మసాజ్ చేసుకోవాలి. తర్వాత మిగిలిన పేస్ట్‌తో జుట్టుమొత్తం కింది వరకూ ప్యాక్ లాగా వేసుకోవాలి. అరగంట తర్వాత షాంపూతో శుభ్రంగా తలస్నానం చేస్తే మంచి ఫలితం ఉంటుంది. వారానికి రెండు సార్లు ఈ ప్యాక్ వేసుకుంటే మరింత మెరుగైన ఫలితం ఉంటుంది.

**మృదువైన కురుల కోసం....**

జుట్టు పొడిగా ఉంటే ఎంత అసౌకర్యంగా ఉంటుందో కదూ! మరి ఇలాంటి కురులను మృదువుగా,



తేమ నిలిచి ఉండేలా తయారు చేసుకోవాలంటే ఈ ప్యాక్ ప్రయత్నించచ్చు.

**కావాల్సినవి...** గడ్డ పెరుగు– ఒక కప్పు.

**ప్యాక్ ఇలా !....**

గడ్డ పెరుగు తీసుకుని పేస్ట్ లాగా అయ్యేంత వరకు కలుపుతూనే ఉండాలి. ఇలా తయారైన పేస్ట్‌ను జుట్టుకు, మాడుకు పట్టించి ఒక మాస్క్‌లాగా వేసుకోవాలి. తర్వాత తల చుట్టూ కాటన్ టవల్ చుట్టుకొని అరగంట పాటు అలాగే ఉంచుకోవాలి. తర్వాత షాంపూతో తలస్నానం చేసి కండిషనర్ రాసుకోవాలి. దీనివల్ల జుట్టు మృదువుగా తయారవడంతో పాటు మెరుపు కూడా వస్తుంది.

నార్మల్ హెయిర్ ఉన్న వారు వారానికోసారి, పొడి, జుట్టు ఉన్న వారు వారానికి రెండుసార్లు ఈ ప్యాక్ ట్రై చేయడం మంచిది. ❑

# సెయిల్ దాకా ..అంచెలంచెలుగా ఎదుగుతూ !

**తక్కువమంది ఎంచుకునే రంగంలో అడుగుపెట్టడానికి సంకోచించేవారే ఎక్కువ. అమ్మాయిలను చదివించడమే గొప్పనుకునే రోజుల్లో ఆ సాహసం చేశారు. సోమ మోండల్. ఓ మహిళ.. నాయకురాలన్న ఊహే కష్టమైన వేళ ఆ స్థానాన్ని అధిరోహించారు. అంతేనా.. అంచెలంచెలుగా ఎదుగుతూ సెయిల్ తొలి మహిళా ఛైర్‌పర్సన్ అయ్యారు. కొద్దికాలంలోనే ఆ సంస్థ వ్యాపారాన్ని లక్ష కోట్లు దాటించారు. ఆ నాయకురాలి కథే ఇది!**



చుట్టుపక్కల ఇళ్లల్లో అమ్మాయిలు చిన్నతనం నుంచే ఇంటిపనులు, నలుగురిలో ఎలా మెలగాలో తెలుసుకోంటే. మా ఇంట్లో మాత్రం చదువుకే ప్రాధాన్యం. ఈ విషయంలో ఎవరేం చెప్పినా వినేవారు కాదు. అదే నన్ను ఈ స్థానంలో నిలబెట్టింది' అని చెబుతారు సోమ. వీళ్లది భువనేశ్వర్, బంగాలీ కుటుంబం. నాన్న అగ్రికల్చర్ ఎకనామిస్ట్. అమ్మాయైనా, అబ్బాయైనా చదువు ముఖ్యమనే వారాయన. అయినా ఇంజినీరింగ్‌లో చేరతానంటే మాత్రం ససేమిరా అన్నారు. 'అప్పట్లో అమ్మాయిలు ఇంజినీరింగ్‌లో చేరడం అరుదు. బదులుగా డిగ్రీ లేదా వైద్యవిద్య ఎంచుకోమన్నారు. కానీ అమ్మ నాకు అండగా నిలిచింది. చదువుకోవాలన్న తల కల నెరవేరలేదు. ఆ పరిస్థితి నాకు రాకూడదన్నది ఆమె భావన. ఎవరో ఒకరు అడుగు ముందుకేయనిదే మార్గం లెఅ ఏర్పడుతుందంటూ నాన్నని ఒప్పించింది. తనన్న ఆ మాటలు నా మనసులో నాటుకుపోయాయి. ఆమే నాకు స్ఫూర్తి' అని గుర్తు చేసుకుంటారు సోమ. ఎన్ఐటి రవుర్కెలా నుంచి ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ పట్టా పొందారు. అప్పట్లో ఏ డిగ్రీ చదివినా. అమ్మాయిలు ఉపాధ్యాయ వృత్తిలో, ఇతర ప్రభుత్వ ఉద్యోగాల్లో చేరేవారు. సోమా మాత్రం కార్పొరేట్ ఉద్యోగం చేయానలుకున్నారు. 1984లో అల్యూమినియం తయారీ సంస్థ నాల్కోలో ట్రైనీగా చేరారు. అంచెలంచెలుగా ఎదుగుతూ 2014లో మొదటి మహిళా డైరెక్టర్ అయ్యారు. 'తరగతిలో 200 మంది ఉంటే అమ్మాయిలు నలుగురైదుగురై. ఎలాంటి వివక్షనీ ఎదుర్కోలేదు. కానీ ఏ విషయంలో పోటీపడాలన్నా తెగ సిగ్గు పడేవాళ్లం. చదివేదొక్కటే అయినప్పుడు ఏ విషయంలో భయపడుతున్నామన్న ప్రశ్న ఓసారి ఎదురైంది. ఆలోచించగా.. నలుగురినీ నడిపించే నాయకత్వం దిశగా అమ్మాయిల ఆలోచనలు వెళ్లడం లేదని అర్థమైంది. ఆ స్థాయికి చేరాలని అప్పుడే అనుకున్నా. అమ్మ అండతో నాకు నచ్చిన సంస్థలో అడుగుపెట్టా. కష్టపడుతూ వెళ్లా. ఫలితమే ఉన్నత హోదాలు' అంటారు 62 ఏళ్ల సోమ. 2017లో సెయిల్‌లో అడుగుపెట్టి తొలి మహిళా డైరెక్టర్ అయ్యారు. కొత్త మార్కెటింగ్ వ్యూహాలతో డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్‌ను పెంచి అమ్మకాలు పెరిగేలా చేశారు. నెక్స్, సెయిల్ సెక్యూర్ వంటి ఒకొత్త బ్రాండ్‌లు ప్రారంభించి లాభాల బాట పట్టించారు. అదే ఆమెకు ఛైర్‌పర్సన్ హోదానీ తెచ్చిపెట్టింది. గత మార్చిలో సంస్థ పగ్గాలు చేపట్టి రూ.51.481 కోట్లుగా ఉన్న వ్యాపారాన్ని రూ.1.03లక్షల కోట్లకు చేర్చారు. ఆధునిక అవసరాలకు తగ్గట్టుగా మాన్యుఫాక్చరింగ్‌లో మర్పులు, ఉత్పత్తుల పెరుగుదలతో పాటు అప్పులపై దృష్టి పెట్టి నష్టాల దిశగా సాగుతున్న సంస్థను లాభాలబాట పట్టించారు. 'నా ప్రయాణాన్ని తరచి చూసుకుంటే.. పరిస్థితులకు తగ్గట్టుగా మారడం, అవసరమైనప్పుడు ముందుకొచ్చి బాధ్యతలు తీసుకోవడం.. ఇవే నన్ను నడిపించాయనిపిస్తుంది. కెరియర్, కుటుంబం మధ్య నలిగిపోతున్నామన్న భావనతో నాయకత్వం దిశగా ఆలోచించడం. మావారు పోయాక ముగ్గురు పిల్లల్నీ, అమ్మానాన్నల్నీ చూసుకుంటూనే కెరియర్‌నీ కొనసాగిస్తున్నా. రెంటినీ ఇష్టమైన బాధ్యతగా తీసుకోవడం వల్లే ఇదంతా సాధ్యమవుతోంది. సవాళ్లను భయపడకండి. నేర్చుకోవడానికి వెనెకాడకండి. అవకాశాలు వచ్చినప్పుడు వెనకడు గేయకండి. ధైర్యంగా, ఆత్మవిశ్వాసంతో ముందుకెళ్లండి. అపజయాలు, వెనకబడటమూ మామూలే. అలాగని ప్రయత్నం ఆపొద్దు. అప్పుడే విజయం.' ❑

# బరువు పెరిగింది..

కాలంతో పాటు ఆహార శైలి, శరీరం తీరు, కొలతలు మారుతూ ఉంటాయి. వాటికి తగ్గట్టుగా స్త్రీపురుషుల శరీర సగటు బరువుల ప్రమాణాలను ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ (ఐసిఎమ్మార్) ఐదు కిలోలకు పెంచింది. ఈ సవరణను ఆహార సంస్థలు వ్యతిరేకిస్తుంటే, ఆహార నిపుణులు సమర్థించడం విశేషం!

ఇండియన్ కౌన్సెల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ భారతీయుల సగటు శరీర బరువును ఐదు కిలోలకు పెంచుతూ మార్గా దర్శకాలను విడుదల చేసింది. దాంతో ఎన్ఐఎన్ (నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్) స్త్రీ పురుషులు సగటు శరీర బరువులను పురుషులకు 60 నుంచి 55 కిలోలకు, మహిళలకు 50 నుంచి 55 కిలోలకు పెంచింది. కాలాను గుణంగా శరీరం తీరు, కాంపొజిషన్లు మారుతూ ఉంటాయి కాబట్టి ఒకే ప్రమాణాలను అను సరించడం సరికాదనే ఉద్దేశమే ఈ సవరణకు కారణం ఇలా జోడించిన ఐదు కిలోల అదనపు బరువు ఆరోగ్యకరమైనదేనని ప్రభుత్వం చెబుతోంది. అయితే ఈ సవరణతో ఇప్పటికే 61.3% జీవనశైలి రుగ్మతలతో కుదేలవుతున్న భారతదేశం మీద మరింత భారంపడుతుందే మోననే భయాలూ బయల్దేరాయి. ఇలా పెరిగిన ప్రమాణాలతో శరీర బరువుల రిఫరెన్స్ వ్యాల్యూస్‌ను ప్రజలు పొరపాటుగా అర్థం చేసుకుని 'బరువు పెరిగినా ఫర్వాలేదులే' అని భావించే ప్రమాదం ఉందని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. అయితే 19 నుంచి 39 ఏళ్ల మధ్య ఉన్న మహిళల సగటు ఆహారశైలి లో ప్రధానమైన మార్పులు చోటు చేసుకున్నాయి. కాబట్టి వారి ఆహార అవసరాలల కూడా సవరణలు జరిగాయి. కాబట్టే ఈ వయోపరిమితికి చెందిన మహిళల శరీర బరువు కిలోలకు మించి ఉండడం గమని స్తున్నాం. పూర్వపు ప్రమాణాల్లో ఇమడడం కోసం గతంలో మహిళలు కడుపు మాడ్చుకోవ లసిన పరిస్థితి ఉండేది. దాంతో పోషకాహార లోపా లు ఏర్పడేవి. కాబట్టి ప్రస్తుత జనాభా ఆహార పుటలవాట్ల కొందరు వైద్యులు. అయితే కరోనా కారణంగా ఎక్కువ కాలం పాటు ఇళ్లకే పరిమితం కావడం, వ్యాయామం చేయకపోవడం మాలంగా ఇప్పటికే బరువు పెరిగిన ప్రజలు ఐసిఎమ్మార్ చేసిన ఈ సవరణను సాకుగా తీసుకోకూడదని నిపుణులు అంటున్నారు. బరువును అదుపులో ఉంచుకోవడంతో పాటు వ్యాయామాన్ని జీవితంలో భాగం చేసుకోవాలనీ, పిండి పదార్థాలను తగ్గించి, మాంసకృత్తులు పెంచాలని వారు సూచిస్తున్నారు. ఇదిలా ఉంటే తాజా మార్గదర్శకాల ఫలితంగా పెరిగే ఆహార



అవసరాలతో వ్యవసాయ రంగం మీద అదనపు భారం పడే ప్రమాదం ఉందని ఆహార సంస్థలు ఐసిఎమ్మార్‌కు మొరపెట్టుకుంటు న్నాయి. అంతేకాదు పెంచిన బరువు ప్రమాణాలను తిరిగి సవరించాలని ఆహార సంస్థలు ప్రభుత్వానికి మిన్నవించుకుం టున్నాయి. అయితే ఆహార నిపుణులు ఈ సవ రణను సమర్థించడం విశేషం. అధిక బరువు తగ్గించే విధా నాల్లో భాగంగా పోషకాహార నిపుణు శరీర బరువును కాకుండా, బాడీ మాస్ ఇండెక్స్‌నే ప్రామాణికంగా తీసుకుంటూ ఉంటారు. వీరికి ఎత్తు, బాడీ మాస్ ఇండెక్స్‌లే ప్రధాన ప్రమాణా లు. అలాగే నడుము చుట్టుకొలత ఆధారంగా శాస్త్రీయంగా ఎంత బరువు తగ్గించాలనే దాని గురించి న్యూట్రిషనిస్టులు అంచనా వేస్తూ ఉంటారు. ❑

# చలికాలంలో మృదువైన మేనికి..

**చలికాలం విసిగించే సమస్య చర్మ పొడిబారడం. మృతకణాలు పెరగడం. దీనికి వీరుగుడుగా రోజూ ఈ విధంగా చేస్తూ ఉంటే సమస్యకు తగిన పరిష్కారం లభిస్తుంది.**



- అరటిపండు గుజ్జు, కప్పు పెరుగు, టేబుల్ స్పూన్ తేనె, టేబుల్ స్పూన్ ఓట్స్ కలపాలి. ఈ మిశ్రమం పొడి చర్మానికి మంచి ప్యాక్ అవుతుంది. ముఖానికి, మేనికి పట్టించి, పదిహేను నిమిషాల తర్వాత వెచ్చని నీటితో శుభ్రపరుచుకోవాలి. దీనివల్ల చర్మం నునుపుగా మారుతుంది.
- స్నానానికి ముందు టీ స్పూన్ బాదం నూనె, అర టీ స్పూన్ తేనె కలిపి ముఖానికి, చేతులకు రాసి పాదాలకు మసాజ్ చేయాలి. అలాగే స్నానం చేసేముందు అరేస్పూన్ బాదం నూనె బకెట్ నీటిలో కలిపాలి. స్నానానికి సబ్బులను ఉపయోగించకుండా రోజూ ఇలా చేస్తూ ఉంటే చర్మం మృదుత్వాన్ని కోల్పోదు.
- చలికాలం నూనె ఉన్న మాయిశ్చరైజర్లు వాడాలి. అలివ్ ఆయిల్, అలొవెరాజెల్ సమపాళ్లలో తీసుకొని అందులో కొద్ది వెనిలా ఎసెన్స్ కలపాలి. ఈ మిశ్రమాన్ని చలికాలం మాయిశ్చరైజర్‌గా ఉపయోగించవచ్చు.
- టీ స్పూన్ శనగపండిలో అరటీ స్పూన్ తేనె, పచ్చిపాలు, చిటికెడు గంధం పొడి కలిపి ముఖానికి రాసుకోవాలి. అరగంట తర్వాత శుభ్రపరచుకోఆలి. ఆరానికి రెండుసార్లు ఈ విధంగా చేస్తూ ఉంటే పొడిబారి ముఖ చర్మం ముడతలు తగ్గుతాయి.
- చర్మం పొడిబారకుండా ఉండాలంటే మృతకణాలను తొలిగిస్తూ ఉండాలి. అలాగని చర్మాన్ని మరీ రబ్ చేయకూడదు. కార్న్‌ఫ్లేక్స్‌ని పొడి చేసి అదులో తేనె, పాలు కలిపి చర్మానికి పట్టించిమర్దనా చేయాలి. మృతకణాలు తొలగి పోయి చర్మం మృదువుగా మారుతుంది. ❑

## చెలిచిట్కా



నెలపై కోడిగుడ్డు పడి పగిలిపోయిందా! వెంటనే అక్కడ గుప్పెడు ఉప్పు చల్లండి. ఐదునిమిషాలయ్యాక పొడి వస్త్రంతో తుడిచేయండి. నేల పరిశుభ్రంగా ఉంటుంది. దుర్వాసన సమస్యా ఉండదు.

# ఆలు చీలా



**కావలసినవి** : అలుగడ్డలు– రెండు, ఉల్లిపాయ– ఒకటి, శనగపిండి– మూడు టేబుల్‌స్పూన్లు, గోధుమపిండి–రెండు టేబుల్‌స్పూన్లు, కారం – ఒక టీస్పూన్ ఉప్పు–తగినంత, జీలకర్ర–ఒక టీస్పూన్, మిరియాల పొడి– అర టీస్పూన్, వెన్న–కొద్దిగా.

**తయారీ విధానం :** అలుగడ్డను సన్నగా, ముక్కలుగా తరగాలి. ఉల్లిపాయను కట్‌చేసుకోఆలి. కట్ చేసుకున్న బంగాళదుంప ముక్కలను చల్లని నీటిలో ఐదు నిమిషాల పాటు ఉంచాలి. 'ఒక చిన్న బౌల్‌లో శనగపిండి తీసుకుని అందులో గోధుమపిండి, ఉల్లిపాయ, కారం, జీలకర్ర, మిరియాల పొడి, తగినంత ఉప్పు వేసి, కొద్దిగా నీళ్లు పోసుకుంటూ మెత్తటి మిశ్రంలా కలుపుకోవాలి. తరువాత నీళ్లలో నానబెటిన అలును వేసి కలియబెట్టాలి. స్టవ్‌పై పాన్ పెట్టి కొద్దిగా వెన్న రాసి స్పూన్‌తో కాస్త మందంగా దోశలా పోసుకోవాలి. రెండు వైపులా బాగా కాల్చుకోవాలి. బ్రేక్‌ఫాస్ట్‌లోకి పొటాటో–అనియన్ చీలాను పుదీనా చట్నీతో లక్ష్ చేసుకోవాలి. ❑

# ఏ నూనెతో దీపారాధన చేయాలి?



'దీపం జ్యోతి పరబ్రహ్మ.. దీపం జోయతి మహేశ్వర.. దీపేన సాధ్యతే సర్వం, సంధ్యాదీపం నమోస్తుతే.. అంటూ దీపారాధన చేసి సకల దేవతలను పూజించడం మనందరికీ ఎలిసిన విధానమే దీపారాధన ఎతో శ్రేష్టమైనది. ఇది సకల శుభాలను కలిగిస్తుంది. జీవితంలోవెలుగులు నింపుతుంది. అందుకే ప్రతి ఒక్కరికీ దీపారాధన ఎలా చేయాలో తెలిసి ఉండాలి. మరి, దీపావళి సందర్భంగా దీపం ప్రాముఖ్యం గురించి, దీపారాధన గురించి కొన్ని విశేషాలు తెలుసుకుంది. దీపంలో ఉన్న నూనె మనలో దాగున్న అనేక దుర్గుణాలకి సంకేతం అంటారు పెద్దలు. అందులోని వత్తి మనలోని అజ్ఞానానికి ప్రతీక. ఎప్పుడైతే మనం భక్తి భావనతో మనలోని దీపాని న వెలిగిస్తామో.. ఎమ్మదిగా మనలోని అజ్ఞానం దహిస్తుంది. దుర్గుణాలన్నీమాయమవుతాయి. అని నిగూఢంగా చెబుతుంది దీపం. అందుకే వెలిగే దీపాన్ని అజ్ఞాన తిమిరాలను తరిమే శక్తికి, కాంతికి సంకేతంగా భావిస్తారు. దీపారాధనకు ఏ నూనె వాడాల న్నది చాలామందికి ఎదురయ్యే ప్రశ్న. అయితే మన పూజించే దేవత, పొందాల్సిన ఫలాల పైన కూడా ఏ నూనె వాడాలన్న విషయం ఆధారపడి ఉంటుందం టారు విజ్ఞులు.

- దీపారాధనకి ఆవు నెయ్యి ఉపయోగిస్తే.. ఆర్థిక సమస్యలు దూరం అవుతాయని ఓ నమ్మకం. అంతేకాదు. ఆరోగ్యం, ప్రశ్శాంతత, ఆనందం వెల్లివిరుస్తాయంట.
- నువ్వుల నూనెతో చేసే దీపారాధన వల్ల మనల్ని వేధించే సమస్యలు, చెడు ప్రభావాలు, మనకు ఎదురయ్యే కష్టాలు తొలగిపోతాయి. అందుకే శని గ్రహ శాంతి కోసం ప్రయత్నించే వాళ్లు నువ్వుల నూనెని ఎక్కువగా ఉపయోగిస్తారు.
- కీర్తి, ప్రతిష్టలు పొందాలనుకునే వాళ్లు ఇష్టదైవాన్ని ఆముదంతో ఆరాధిస్తే మంచిది.
- ఇంటిలోని చెడు ప్రభావాలు తొలగించడానికి, గృహంలో శాంతిని నెలకొల్పడానికి.. పంచదీప నూనెతో దీపారాధన చేయాలి. ఈ దీపారాధన మనలోని చెడు ఆలోచనల్ని దూరం చేయడమే కాదు.అనారోగ్యం, పేదరికాలను కూడా దరి చేరనివ్వదని పెద్దలు చెబుతారు. ఈ నూనెను కొబ్బరి లేదా నువ్వుల నూనె,ఆముదం, వేప నూనె, ఇప్ప నూనె, ఆవునెయ్యి కలగలిపి తయారు చేస్తారు. ❑

ఆధ్యాత్మికం

# అసూయ, అనుమానం వద్దు !

**దంపతుల్లో ఒకరిపై మరొకరికి అసూయ, అనుమానం ఉన్నాయంటే ఆ సంసారం సమస్యలమయం అంటున్నారు నిపుణులు. బంధాలను బలహీనం చేసే ఈ రెండింటికి దూరంగా ఉంటే, భార్యాభర్తల అనురాగం కలకాలం దృఢంగా ఉంటుంది అని చెబుతున్నారు.**

భర్త ఎవరితోనైనా మాట్లాడుతున్నప్పుడు లేదా సహోద్యోగినుల గురించి చెబుతున్నప్పుడు అసూయపడుతూ.. దాన్ని అనుమానంగా మార్చుకోకూడదు. భాగస్వామికి అనుమానం కలిగించేలా భర్త ప్రవర్తనా ఉండకూడదు. ఉద్యోగినిగా, ఇల్లాలిగా పలు బాధ్యతలు వహిస్తున్న భార్యను చూసి భర్త అసూయ పడకూడదు. పని ఒత్తిడి కారణంగా తనకు ఎక్కువ సమయాన్ని కేటాయించలేక పోతున్న సతీమణిని భర్త అనుమానించకూడదు. పరిస్థితిని అర్థం చేసుకుని, తనకు చూయూతనందించడానికి సిద్ధంగా ఉండాలి. ఇదంతా జరగాలంటే పరస్పరం భరోసా ఉండాలి. నమ్మకమే బంధానికి అసలైన పునాది అని భార్యాభర్తలకు తెలిస్తే చాలు. ఏ సమస్యకూ తావుండదు. అలా కాక ప్రతి అడుగునూ అనుమానంగా చూడటం ఫోన్ కాల్స్‌ను పరిశీలించడం మాటలు, చేతలతో నిత్యం బాధించడం వంటివి చేస్తే, అవతలి వారిపై అవన్నీ తీవ్ర ఒత్తిడిని కలిగిస్తాయి. భాగస్వామి తననెందుకు నమ్మడం లేదనే వేదన వారిని కుంగదీస్తుంది. క్రమేపీ ఇరువురి మధ్య బంధం బీటలు వారుతుంది.



**సమయం...** వైవాహికబంధంలోకి అడుగు పెట్టిన తర్వాత ఇరువురూ తమ గురించి ఎదుటి వారికి చెప్పాలి. తమ వ్యక్తిత్వం, అభిరుచులను భాగస్వామితో పంచుకోవాలి. ఒకరికోసం మరొకరు ఎక్కువ సమయాన్ని కేటాయిస్తే, దంపతుల మధ్య ఎలాంటి సమస్యలూ చోటుచేసుకోవు. బయట ఎవరితో మాట్లాడినా తనను దూరంగా ఉంచారనే అనుమానం భార్యాభర్తల్లో ఏ ఒక్కరినీ దరిచేరదు. తమ కోసమేఅవతలి వ్యక్తి అనే భరోసా ఎదుటివారికి ఉండాలి. అలా లేదని తెలిసినప్పుడు వారెందుకు అలా ఆలోచిస్తున్నారో అనునయంగా మాట్లాడి తెలుసుకోవాలి. తన సందేహాలను తీర్చగలగాలి. వారికి నమ్మకం కలిగించడానికి ప్రయత్నిస్తే వారి మనకు తేలిక పడుతుంది. సమస్యను పరిష్కరించమంటూ మూడోవ్యక్తిని సంప్రదించకుండా ఉంటే మంచిది . దంపతుల సమస్యను వారిద్దరే కూర్చుని మాట్లాడుకోవాలి. అప్పుడు చాలా సమస్యలను బయటి వారితో సంబంధం లేకుండా పరిష్కరించుకోవచ్చు. ❑

ఆట



# సఫారీలను వణికించిన పాక్

## 33పరుగుల తేడాతో దక్షిణాఫ్రికాపై గెలుపు

**అడిలైడ్:** గెలిచి తీరాల్సిన మ్యాచ్‌లో పాకిస్థాన్ అద్భుతంచేసింది. బ్యాట్‌తోనూ బంతితోనూ రాణించి సఫారీలను ఓడించింది. తాను ఎంతప్రమాదకర జట్టో ప్రపంచానికి మరోసారి చాటిచూపించింది. సెమీస్ బెర్త్‌లో తానుకూడా ఉన్నానంటూ గట్టిసంకేతం పంపింది. ఈ మ్యాచ్‌లో పాక్ విజయంతో టి20 వరల్డ్ కప్ గ్రూప్2లో సెమీస్‌కు వెళ్లే జట్లు ఖరారయ్యేందుకు అవి ఆడబోయే చివరిమ్యాచ్‌లు కూడా కీలకంగా మారాయి. ఒత్తిడిలో రాణించిన పాకిస్థాన్ ఆటగాళ్లు దక్షిణాఫ్రికాను 33 పరుగుల తేడాతో ఓడించారు. సఫారీలను ఎప్పటిలాగే అదృష్టంకూడా వెక్కిరించింది. కీలకదశలో వర్షం అడ్డంకిగా మారింది. బ్యాట్‌తో, బంతితో రాణించిన షాదాబ్ ఖాన్ ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్‌గా నిలిచాడు. టాస్ గెలిచి మొదట బ్యాటింగ్‌కు దిగిన పాకిస్థాన్ నిర్ణీత 20 ఓవర్లకు 185 పరుగులుచేసింది. ఆదిలోనే వికెట్లు కోల్పోయినా చివరిలో ఆటగాళ్లు రెచ్చిపోయి ఆడటంతో గౌరవప్రదమైన స్కోరుచేసింది. 186 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన దక్షిణాఫ్రికాను ఆదిలోనే పాక్‌పేసర్ ఆఫ్రిది గట్టిదెబ్బతీసాడు. తొమ్మిది ఓవర్లకు నాలుగు వికెట్ల నష్టానికి 69 పరుగులుచేసినదశలోవర్షం ఎంట్రీ ఇచ్చి మ్యాచ్‌ను అడ్డుకుంది. వర్షం కురవడంతో లక్ష్యాన్ని 14 ఓవర్లలో 144 పరుగులకు కుదించారు. ఐదు ఓవర్లలో 73 పరుగులుచేయాల్సిన దశలో ఆట కొనసాగించిన సఫారీలు మొదట్లో దూకుడుగా ఆడారు.

ఈ దశలో షహీన్ ఆఫ్రిది మరోసారి సఫారీలను దెబ్బతీసాడు. 2 కీలక వికెట్లు తీసాడు. క్లాసెన్ 15 పరుగులవద్ద ఔట్ అయ్యాడు.సమీకరణం 18 బంతులకు 47 పరుగులుగా మారింది. 12వ ఓవర్‌లో పార్నెల్‌ను వమ్మద్ వీసం వికెట్లముందు దొరకబుచ్చుకున్నాడు. 12 బంతుల్లో 43 పరుగులు అవసరం అయినపుడు ధీటుగా ఆడుతున్న స్టబ్స్‌ను 18 పరుగులు 18 బంతుల్లో నసీమ్‌షా ఔట్‌చేసాడు. ఆ ఓవర్ అద్భుతంగా బౌల్‌చేసిన నసీమ్ కేవలం రెండుపరుగులే ఇచ్చాడు. చివరి ఓవర్‌కు దక్షిణాఫ్రికా 14 పరుగులుచేయాల్సి ఉండగా పాక్‌సారథి బంతిని రవూఫ్‌చేతికి ఇచ్చాడు. ఆ ఓవర్‌లో దక్షిణాఫ్రికా మరో వికెట్‌నునష్టపోయి కేవలం ఏడుపరుగులేచేసింది. 14 ఓవర్లలో తొమ్మిది వికెట్ల నష్టానికి 108 పరుగులుచేసిన దక్షిణాఫ్రికా 33 పరుగులుతేడాతో ఓటమి పాలైంది. అంతకుముందు 186 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిదిన సఫారీలను పాక్‌బౌలర్లు కట్టుదిట్టమైన బంతులతో ఇబ్బందిపెట్టారు. ఆదిలోనే కీలక వికెట్లుతీసారు. షహీన్‌ఆఫ్రిదీ బౌలింగ్‌లోక్వింటన్ డీకాక్ డకౌట్‌గా వెనుదిరిగాడు. అనంతరం రోసోకూడా తక్కువ పరుగులకే ఔట్ అయ్యాడు. షాహీన్‌ఆఫ్రిది వరుస ఓవర్లలో ఈరెండు వికెట్లను తీసి సఫారీలను దెబ్బతీసాడు. అనంతరం ఎనిమిదో ఓవర్‌లో బౌలింగ్‌కు వచ్చిన స్పిన్నర్ షాదాబ్‌ఖాన్ దక్షిణాఫ్రికాను కోలుకోలేని దెబ్బతీసాడు. బ్యాట్‌ఝుళిపించి పాక్‌కు భారీ స్కోరు అందించిన షాదాబ్ బంతితోనూ అద్భుతంచేసాడు. 8వ ఓవర్‌బౌలింగ్‌కు వచ్చిన సాదాబ్ కేవలం రెండుపరుగులతోనే రెండు వికెట్లుతీసాడు. టెంబా బవుమా 36 పరుగులుచేసి ఈ ఓవర్ తొలిబంతికే రిజ్వాన్‌కు క్యాచ్‌ఇచ్చి క్రీజును వీడాడు. మార్క్రమ్ 20 బంతుల్లో షాదాబ్‌ఖాన్ బంతికే ఔట్ అయ్యాడు. సెమీస్‌కు వెళ్లాలంటే తప్పక గెలవాల్సిన మ్యాచ్‌లో ఆదిలోనే నాలుగు వికెట్లు కోల్పోయినా తిరిగి అద్భుతంగా పుంజుకుంది పాక్‌జట్టు. 10 ఓవర్లు ముగిసేసరికి పాకిసాకథన్ నాలుగు వికెట్లనష్టానికి 68 పరుగులుమాత్రమేచేసింది. 15 ఓవర్లకు ఐదు వికెట్లనష్టానికి 120 పరుగులుచేసింది. తర్వాతనుంచి నపాక్ ఆటగాళ్లు గేర్‌మార్చారు. షాదాబ్‌ఖాన్ ఆకాశమే హద్దుగా చెలరేగాడు. 22 బంతుల్లోనే 52 పరుగులుచేసాడు. ఇఫ్తికార్ అహ్మద్ కూడా 51పరుగులుచేసి దూకుడు చూపించాడు. మహ్మద్ హ్యారిస్ 28 నవాజ్ 28పరుగులతో బాట్లను ఝుళిపించారు. పాకిస్తాన్ నిర్ణీత 20 ఓవర్లలో తొమ్మిది వికెట్ల నష్టానికి 185 పరుగులుచేసింది. దక్షిణాఫ్రికా బౌలర్లలో అన్రిచ్ నోకియా నాలుగు వికెట్లు తీయగా రబాడ, పార్నెల్,ఎంగిడి, షంసి తలోవికెట్‌చొప్పున తీసారు.



## రోడ్‌సైడ్ చాయ్‌ని ఎంజాయ్‌చేసిన సచిన్

**ముంబయి:** టీమిండియా క్రికెట్ దిగ్గజం మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్ ఆటలో ఎంత సింప్లిసిటీచూపించాడో బయటకూడా అదే హుందా తనం ప్రదర్శించాడు. మాస్టర్ ఏప్లేస్‌కు వెళ్లినా సరే అక్కడున్న వారితో సరదాగా గడుపుతూ వారిని సంతోషపెట్టడానికి ప్రయత్నిస్తాడు. తాజాగా రోడ్‌సైడ్ టీని ఎంజాయ్‌చేసాడు. తనకుమారుడు అర్జున్‌తోకలిసి బెళగాం గోవా జాతీయ రహదారిలోప్రయాణిస్తూ మార్గమధ్యలో ఒకచోట ఆగారు. అక్కడ రోడ్డుపక్కన ఓచాయ్‌వాలాతో ముచ్చటించారు. అక్కడున్నవారితో సెల్ఫీలు తీసుకుంటూ సందడిచేసాడు. అనంతరం అక్కడ చాయ్‌తాగి ఆరుచిని ఎంజాయ్‌చేసాడు. ఇందుకు సంబంధించిన విడియోను సచిన్ తన ఇన్‌స్టాగ్రామ్‌లోపోస్టుచేసారు. రోడ్‌ట్రిప్‌లో చాయ్‌బ్రేక్ అంటూ క్యాప్షన్ ఇచ్చాడు.
ప్రస్తుతం ఈ విడియో సోషల్‌మీడియాలో హైలైట్ అవుతోంది. సచిన్ తనయుడు అర్జున్ టెండూల్కర్ ఈ రంజీసీజన్‌లో ముంబయి జట్టును వీడి గోవాజట్టుకు ప్రాతినిద్యం వహిస్తున్నాడు. గతసీజన్‌లో రంజీట్రోఫీగ్రూప్‌దశలో అర్జున్‌కు ముంబయి జట్టులో స్థానం దక్కింది. అయితే ఒక్కమ్యాచ్‌లోనూ ఆడే ఛాన్స్ రాలేదు. నాకౌట్‌దశకు వచ్చేసరికి అర్జున్‌ను జట్టునుంచి తప్పించారు. ఈ క్రమంలో మాస్టర్ తనయుడు అర్జున్ టెండూల్కర్ గోవాకు తరలివెళ్లాడు. ఆ టీ అమ్మే వ్యక్తి ఖచ్చితంగా ప్రత్యేకమైన వ్యక్తి ఆతని దగ్గరికి దేవుడే టీకోసం వచ్చాడు అంటూ నెటిజన్లు పోస్టులుపెట్టారు. ఇన్‌స్టాలో సచిన్‌కు 36 మిలియన్ మంది ఫాలోవర్లు ఉన్నారు. కొన్నిరోజులక్రితం సచిన్ తన వంట నైపుణ్యంతో నెటిజన్లను ఆకట్టుకున్నాడు. భిన్నమైన వంటలుచేసి విడియోలు ఇన్‌స్టాలో పోస్టుచేయడంతో వైరల్ అయ్యాయి.

## భారత్‌ను ఓడిస్తే జింబాబ్వే వ్యక్తిని పెళ్లాడతా

### పాక్ నటి సెహార్ షిన్వారీ



**కరాచి:** పొట్టిప్రపంచకప్‌లో భారత్‌ను ఓడిస్తే జింబాబ్వేకు చెందిన వ్యక్తిని పెళ్లిచేసుకుంటానని ట్వీట్‌చేసింది. పాకిస్థాన్ నటి సెహార్ షిన్వారీకూడా భారీ స్థాయిలో ట్వీట్లుచేస్తూ భారత్ ఓడి పోవాలని కోరుతోంది. జింబాబ్వేజట్టు తమ తర్వాతి మ్యాచ్‌లో భారత్‌ను ఓడిస్తే తాను ఆదేశపు వ్యక్తినే పెళ్లిచేసుకుంటానని ట్వీట్లుచేస్తోంది. అయితే నెటిజన్లు మాత్రం ఆమె అంతకుముం దుచేసిన ట్వీట్లు చూపించి ట్రోల్‌చేస్తున్నారు. భారత్ బంగ్లాదే శ్మ్యాచ్‌ముందుకూడా ఇలాంటి ట్వీట్‌చేసిన ఆమె ఈమ్యాచ్‌లో బంగ్లాదేశ్ ఓడిపోతే నా ట్విట్టర్‌ఖాతా డిలీట్‌చేసేస్తానని చెప్పింది. ఇ మళ్లీ ట్విట్టర్ ముఖం చూడనని చెప్పింది. ఈ ట్వీట్‌ను ఆమెకు గుర్తుచేస్తూ ముందు ఈమాట నిలబెట్టుకో మిగిలింది తర్వాతచూద్దాం అని కామెంట్లుచేస్తున్నారు. అంతేకాకుండా ఈమ్యాచ్‌లో భారత్‌గెలిస్తే తనపేరుమార్చుకుని నరేంద్రమోడీ అని పెట్టుకుంటానని చెప్పింది. ఈ ట్వీట్లుచూపిస్తున్న నెటిజన్లు ఇంకా పేరుమార్చుకోలేదా అని తెగ ట్రోల్‌చేస్తున్నారు.

## ఐసిసి ప్లేయర్‌ఆఫ్‌ది మంత్



**దుబాయి:** పొట్టిప్రపంచకప్‌లో ప్రత్యర్థులతో ఒంటరిగానే పోరాడుతూ తమ జట్ల విజయంకోసం కష్టపడుతున్న ముగ్గురు ఆటగాళ్లు ఐసిసి ప్లేయర్ ఆఫ్‌ది మంత్ అవార్డురేసులో నిలిచారు. అక్టోబరునెలకోసం పురుషుల మహిళల విభాగాల్లో ఐసిసి ప్లేయర్ ఆఫ్‌ది మంత్ అవార్డు నామినీల వివరాలను ఐసిసి ప్రకటించింది. అక్టోబరునెలలో అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడిన విరాట్‌కోహ్లి, డేవిడ్ మిల్లర్, సికందర్‌రజా ఈసారిపోటీలో ఉన్నారు. సెప్టెంబరునెలలో ఈ అవార్డు పాకిస్థాన్ ఓపెనర్ మహ్మద్‌రిజ్వాన్‌కు దక్కినసంగతి తెలిసిందే. ఈ సారి ఈ అవార్డు ఎవరికి దక్కుతుందో చూడాలి. ప్రస్తుతం బెస్ట్‌ఫామ్‌లో ఉన్న టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్‌కోహ్లి పొట్టిప్రపంచకప్‌లో తన పునరాగమనాన్ని ఘనంగా చాటిచెప్పాడు. పాకిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో 82 పరుగులతో అజేయంగా నిలిచి జట్టును ఒంటిచేత్తో గెలిపించాడు. తర్వాత నెదర్లాండ్స్ పైనా రాణించాడు. ఇప్పటివరకూ ప్రపంచకప్‌లో నాలుగుమ్యాచ్‌లు ఆడిన కోహ్లీ మూడు అర్థశతకాలుసాధించాడు. కేవలం టి20ల్లోనే గతనెలలో కోహ్లి 205 పరుగులుచేసాడు. సగటు 205కాగా స్ట్రైకిరేట్‌కూడా 150.73గా ఉంది. దక్షిణాఫ్రికాకు చెందిన డేవిడ్ మిల్లర్‌కూడా రేసులో ఉన్నాడు. భారత్‌తో జరిగిన టి20 మ్యాచ్‌లో కేవలం 47 బంతుల్లోనే 106 పరుగులతో అజేయంగా నిలిచాడు. ప్రపంచకప్‌లో అద్భుతంగా రాణిస్తున్న ఆతడు మళ్లీభారత్‌పైనే ప్రతాపంచూపించాడు. ఈ నెలరోజుల్లో 303 సగటు, 146.37 స్ట్రైకిరేట్‌తో 303 పరుగులుసాధించాడు. ఇక జింబాబ్వే ఆల్‌రౌండర్ సికందర్‌రజా కూడా నిలిచాడు. ప్రపంచకప్‌లో తన జట్టును ఒంటిచేత్తో ముందుకు తీసుకెళుతున్నాడు. ఐర్లాండ్‌తోజరిగిన మ్యాచ్‌లోకేవలం 47 బంతుల్లోనే 82 పరుగులు చేసాడు. అదేమ్యాచ్‌లో ఒక వికెట్‌కూడా తీసాడు.

# జింబాబ్వేతో గెలుపు.. టీమిండియా సెమీస్‌బెర్త్ ఖరారు!



**న్యూఢిల్లీ:** టి20 ప్రపంచకప్‌లో సూపర్12 దశకు చివరి ఘట్టానికి చేరుకుంది. గ్రూప్ వన్‌లోని ఆరుజట్లకు ఒక్కోమ్యాచ్ మిగిలి ఉండగా గ్రూప్2లో కూడా దాదాపు అదేపరిస్థితి. ఈనెల ఆరునజరిగే భారత్ జింబాబ్వే మ్యాచ్‌తో సూపర్12 దశకు తెరపడనుంది. సూపర్12దశ చివరిదశకు చేరుకున్నా ఇప్పటివరకూ ఒక్క జట్టుకూడా సెమీఫైనల్‌కు అర్హత సాధించలేదు. గెలిచి నిలవాల్సిన మ్యాచ్‌లో పాకిస్థాన్ తడాఖా చూపించింది. వరుణుడు అంతరాయం కలిగించిన మ్యాచ్‌లో డక్‌వర్త్‌లూయిస్ పద్ధతిలో 33పరుగుల తేడాతో విక్టరీసాధించింది. సెమీస్‌రేసు అవకాశాలు సజీవంగా నిలుపుకోగలిగింది. ఈ గెలుపుతో పాకిస్థాన్ జట్టు 4 పాయింట్లతో మూడోస్థానానికి ఎగబాకింది. పాక్‌నెట్‌రన్‌రేట్ ప్లస్ 1.117 ఇపుడు ఇదే దాయాది జట్టుకు ప్లస్‌పాయింట్. పాకిస్థాన్ జట్టు వచ్చే మ్యాచ్ బంగ్లాతో తలపడనుంది. ఈమ్యాచ్‌లోకూడా భారీ తేడాతోగెలిచి మిగతా జట్లఫలితాలపై ఆధారపడాల్సి ఉంటుంది. పాక్ సెమీస్‌కు వెళ్లాలంటే జింబాబ్వేచేతిలో భారత్ ఓటమి కావాలి. దక్షిణాఫ్రికా నెదర్లాండ్స్‌చేతిలో ఓడిపోవాలి. లేదంటే దక్షిణాఫ్రికా వర్సెస్ నెదర్లాండ్‌మ్యాచ్ వర్షంతో రద్దవ్వాలి. అపుడు మంచి రన్‌రేట్‌తోసెమీస్‌కువెళ్లే అవకాశాలుంటాయి. మరోవైపు బంగ్లాదేశ్‌జట్టుకు కూడా సెమీస్ వెళ్లే ఛాన్స్‌లున్నాయి. పాకిస్థాన్ కచ్చితంగా ఓడించాల్సి ఉంటుంది. అదికూడా భారీ తేడాతో. అలాగే టీమిండియా దక్షిణాఫ్రికా ఫలితాలపై ఆధారపడాలి. బంగ్లాదేశ్ నాలుగుపాయింట్లతో నాలుగో స్థానంలో ఉంది. ఇక జింబాబ్వే, నెదర్లాండ్స్ జట్లు సెమీస్ రేసునుంచి నిష్క్రమించాయి. ఈజట్లు బిగ్‌టీమ్స్‌కు షాక్ ఇచ్చేందుకు రెడీ అయ్యాయి. జింబాబ్వే టీమిండియాతో తలపడనుండగా నెదర్లాండ్స్ తమ వచ్చే మ్యాచ్ దక్షిణాఫ్రికాతో ఆడుతుంది. ఇపుడు టీమిండియా సెమీస్ చేరాలంటే ఒకే ఒక్క అంచనా ఉంది. జింబాబ్వేపై కచ్చితంగా గెలవాలి. జింబాబ్వేపై గెలిస్తే ఎలాంటి సమీకరణాలు అవసరం లేకుండాటీమిండియా గ్రూప్ టాపర్ హోదాలో సెమీస్‌కువెళుతుంది.

## మార్కెట్లకు ఫెడ్ వడ్డీరేట్ల షాక్



**ముంబై, నవంబరు 3:** అంతర్జాతీయ మార్కెట్లలోని ప్రతికూల సంకేతాల నేపథ్యంలో దేశీయ స్టాక్ మార్కెట్లు రెండోరోజూ నష్టాల్లో ముగిసాయి. ఉదయం ప్రతికూలంగా ట్రేడింగ్‌ను ప్రారంభించిన సూచీలు మధ్యలో కొంత కోలుకున్నప్పటికీ, చివరికి నష్టాల్లో ముగిసాయి. అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లను మరో 75 బేసిస్ పాయింట్లు పెంచింది. అలాగే ద్రవ్యోల్బణం అదుపులోకి వచ్చే వరకు రేట్ల పెంపు కొనసాగుతుందని సంకేతాలు ఇచ్చింది. ఈ నేపథ్యంలో అంతర్జాతీయ మార్కెట్లలో ప్రతికూల వాతావరణం నెలకొంది. ఉదయం సెన్సెక్స్ 60,511.57 పాయింట్ల వద్ద నష్టాలతో ప్రారంభమై చివరికి 69.68 పాయింట్లు క్షీణించి 60,836.41 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 30.15 పాయింట్లు క్షీణించి 18,052.70 పాయింట్ల వద్ద నిలిచింది. స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, టైటాన్ కంపెనీ, భారతీ ఎయిర్‌టెల్, హిందుస్థాన్ యూనిలీవర్, ఇండస్ ఇండ్ బ్యాంకు, టాటా స్టీల్, డాక్టర్ రెడ్డీస్, బజాజ్ ఫిన్‌సర్వ్, ఐసిఐసిఐ బ్యాంఉ, రిలయన్స్ వంటి షేర్లు పుంజుకున్నాయి. టెక్ మహీంద్రా, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఎన్‌టిపిసి, ఇన్ఫోసిస్, విప్రో, హెచ్‌డిఎఫ్‌సి, టిసిఎస్, మహీంద్రా అండ్ మహీంద్రా వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. డాలరుతో మారకంలో రూపాయి విలువ 82.90 రూపాయల వద్ద నిలిచింది.

# వడ్డీరేట్లను పెంచిన ఫెడ్ రిజర్వ్



**వాషింగ్టన్, నవంబరు 3:** అమెరికాలో పెరుగుతున్న ద్రవ్యోల్బణాన్ని అదుపులోకి తెచ్చేందుకు ఆ దేశ సెంట్రల్ బ్యాంకు, యుఎస్ ఫెడరల్ రిజర్వ్ వడ్డీరేట్లను మరో సారి పెంచింది. విశ్లేషకుల అంచనాలకు అనుగుణంగా, యుఎస్ సెంట్రల్ బ్యాంకు, ఫెరడల్ రిజర్వ్ దాని ఎఫ్ఒఎంసి సమావేశం తర్వాత వడ్డీ రేటను 75 బిపిఎస్ పెంచింది. విశ్లేషకుల అంచనాలకు అనుగుణంగా, యుఎస్ సెంట్రల్ బ్యాంకు, ఫెడరల్ రిజర్వ్ దాని ఎఫ్ఒఎంసి సమావేశం తర్వాత వడ్డీరేటును 75 బిపిఎస్ పెంచింది. అధిక ద్రవ్యోల్బణ రేటును నియంత్రించడానికి, యుఎస్ ఫెడ్ తన కఠినమైన ద్రవ్య విధానాన్ని కొనసాగిస్తోంది. ద్రవ్యోల్బణాన్ని రెండు శాతం తగ్గించడానికి ఎఫ్ఒఎంసి కట్టుబడి ఉందని ఫెడ్ స్పష్టం చేసింది. యుఎస్ ఫెడ్ వడ్డీరేట్లను పెంచడం ఇది నాలుగో సారి. వడ్డీరేట్ల పెంపుతో పాలు, ఫెడ్ చైర్ జెరోమ్ పావెల్ వ్యాఖ్యలతో యుఎస్ స్టాక్ మార్కెట్లు భారీగా పతనమయ్యాయి. ఎస్అండ్‌పి 500 2.50శాతం పడిపోయి 3,759.69 పాయింట్లకు తగ్గింది. నాస్‌డాక్ కాంపోజిట్ 3.36శాతం పడిపోయి 10,524.80 వద్ద ఉంది. డౌజోన్స్ ఇండస్ట్రియల్ యావరేజ్ 1.55శాతం క్షీణించి, 32,147.76 పాయింట్ల వద్ద ట్రేడ్‌లో నిలిచింది. మరోవైపు యుఎస్ 2సంవత్సరాల ట్రెజరీ బాండ్ ఈల్డ్ దాదాపు 4.628శాతానికి పెరిగింది. యుఎస్ 10 సంవత్సరాల ట్రెజరీ ఈల్డ్ దాదాపు 4.115 శాతం పెరిగింది.

## జెఫ్ బెజోస్‌పై కోర్టుకెక్కిన మహిళా ఉద్యోగి

**న్యూఢిల్లీ, నవంబరు 3:** అమెజాన్ సిఇఒ, ప్రపంచంలోనాలుగో అతిపెద్ద బిలియనీర్ జెఫ్ బెజోస్‌కు ఊహించని పరిణామం ఎదురైంది. జాతి వివక్ష, ఎక్కువ పని గంటలు ఆరోపణలతో ఆయన మాజీ విమెన్ హౌస్ కీపర్ కోర్టుకెక్కడం టెక్ వర్గాల్లో కలకలం రేపింది. సరైన తిండి, నిద్ర, కనీసం వాష్‌రూం కూడా లేకుండా అపరిశుభ్రమైన పరిస్థితుల లో ఎక్కువ గంటలు పనిచేయాల్సి వచ్చిందని ఆరోపిస్తూ సీటెల్ స్టేట్ కోర్టులో ఆమె ఫిర్యాదు దాఖలు చేశారు. సెప్టెంబర్‌లో అమెజాన్ బాస్ బెజోస్ వ్యవస్థాపక సిబ్బందిలో చేరిన మెర్సిడీస్ వేదా ఈ దావా వేశారు. ఐదు నుంచి ఆరుగురు హౌస్‌కీపర్‌ల బృందానికి తాను సూపర్ వైజర్‌గా ఉన్నట్లు తెలిపారు. ఈ సమయంలో తమపై జాతి వివక్ష చూపించారనీ, కనీస విశ్రాంతి, భోజన విరామాలు లేకుండా కొన్నిసార్లు రోజుకు 10 నుంచి 14 గంటలు పనిచేయించుకున్నట్లు ఆరోపించారు. నిర్ణీత విరామ గది లేదా విశ్రాంతి స్థలం లేకుండా, సరైన రెస్ట్‌రూమ్ లేకుండా దయనీయ పరిస్థితుల్లో పనిచేశామన్నారు. కనీసం సెక్యూరిటీ రూంకు దగ్గరలోని టాయిలెట్‌ని వాడుకోనీయకుండా ఆంక్షలు విధించే వారనీ, బాత్రూంలోకి ప్రవేశించడానికి కిటికీ నుంచి వెళ్లమని చెప్పేవారని, ఒకదశలో హౌస్‌కీపింగ్ సిబ్బంది లాండ్రీ గదిలో తినేవారనీ వేదా ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ చర్యలకు వ్యతిరేకంగా ఫిర్యాదు చేయడంతో తనను అన్యాయంగా తొలగించారని ఆమె వాపోయారు. చట్ట ప్రకారం తమకు పరిహారం చెల్లించాలంటూ కోర్టును ఆశ్రయించారు.

## వర్క్ ఫ్రం హోంకు మస్క్ చెల్లుచీటి

**వాషింగ్టన్, నవంబరు 3:** సోషల్ మీడియా దిగ్గజం ట్విట్టర్‌ను హస్తగతం చేసుకున్న టెస్లా అధినేత ఎలాన్ మస్క్ పలు సంచలన నిర్ణయాలతో దూసుకుపోతున్నారు. ట్విట్టర్ కొనుగోలు ప్రక్రియ పూర్తిఅయి, ఆ సంస్థ తన చేతిలోకి రాగానే సంస్థ సిఇఒగా ఉన్న పరాగ్ అగర్వాల్‌తో పాటు ఆ సంస్థలో ముఖ్యస్థానంలో ఉన్న విజయ్ గద్దె, మరికొంత మంది కీలక అధికారులను తొలగించిన మస్క్, తాజాగా ఏకంగా సంస్థలోని దాదాపుగా సగం మంది కీలక అధికారులను తొలగించిన మస్క్, తాజాగా ఏకంగా సంస్థలోని దాదాపుగా సగం మంది ఉద్యోగులకు ఉద్వాసన పలికే దిశగా అడుగులు వేస్తున్నట్లు కథనాలు వినిపిస్తున్నాయి. ట్విట్టర్ నిర్వహణ ఖర్చును తగ్గించుకునే దిశగానే ఎలాన్ మస్క్ ఉద్యోగుల కోతపై దృష్టిసారించినట్లుగా తెలుస్తోంది. ఈ లెక్కన సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగుల్లో దాదాపుగా 3,700 మంది ఉద్యోగులను ఇంటికి పంపే దిశగా మస్క్ ఆలోచన చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ విషయంపై ఇప్పటికే న్యాయ నిపుణులతో చర్చలు జరుపుతున్నట్లుగా తెలుస్తోంది. ఉద్వాసనకు గురయ్యే ఉద్యోగులకు ఎంతమేర పరిహారం ఇవ్వాలనే దానిపైనే మస్క్ తర్జనభర్జన పడుతున్నారు.




## మాక్రోటెక్‌కు రూ.933 కోట్ల నష్టం

**న్యూఢిల్లీ, నవంబరు 3:** ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ మాక్రోటెక్ డెవలపర్స్ సెప్టెంబర్ త్రైమాసికానికిరూ.933 కోట్ల కన్సాలిడేటెడ్ నష్టాన్ని ప్రకటించింది. తన బ్రిటిష్ అనుబంధ కంపెనీకి ఇచ్చిన రుణానికి సంబంధించి రూ.1,177 కోట్లు కేటాయింపులు చేయాల్సి రావడమే ఈ నష్టాలకు దారితీసినట్లు సంస్థ వెల్లడించింది. అంతకుముందు యేడాది ఇదే కాలంలో లాభం రూ.223 కోట్లుగా ఉండడం గమనించాలి. రుణానికి కేటాయింపులు, ఫారెక్స్ ప్రభావాలను పక్కన పెట్టి చూస్తే నికర లాభం 28 శాతం పెరిగి రూ.3,67 కోట్లుగా ఉంటుందని మాక్రోటెక్ డెవలపర్స్ వివరించింది. కంపెనీ మొత్తం ఆదాయం కూడా చెప్పుకోదగ్గ స్థాయిలో క్షీణించింది. అంతకు ముందు యేడాది ఇదే కాలంలో ఉన్న రూ.2,137 కోట్ల నుంచి 1,761 కోట్ల రూపాయలకు పరిమితమైంది. బ్రిటన్‌లో ప్రాజెక్టుల అభివృద్ధి కోసం గాను లోధా డెవలపర్స్ యుకెకు గ్రూప్ రుణాలు ఇవ్వాల్సి వచ్చినట్లు సంస్థ పేర్కొంది.



## ఐపిఒకు ఆర్కియన్ కెమికల్స్

**న్యూఢిల్లీ, నవంబరు 3:** సముద్రయాన రంగంలో ఉపయోగించే ప్రత్యేక రసాయనాలు తయారు చేసే ఆర్కియన్‌కెమికల్ ఇండస్ట్రీస్ ఐపిఒ నవంబరు 9న ప్రారంభమవనుంది. రూ.1,462 కోట్ల సమీకరణ లక్ష్యంతో వస్తున్న ఈ పబ్లిక్ ఇష్యూ నవంబరు 11న ముగుస్తుంది. ధరల శ్రేణిని రూ.386-407గా నిర్ణయించారు. రూ.805 కోట్లు విలువ చేసే తాజా షేర్లతో పాటు 1.61 కోట్ల ఈక్విటీ షేర్లు ఆఫర్ ఫర్ సేల్ కింద అందుబాటులో ఉండనున్నాయి. ప్రమోటర్లు కెమికాస్ స్పెషాలిటీ 20 లక్షల షేర్లు, పిరమల్ నేచురల్ రీసోర్సెస్ అండ్ ఇండియా రిసర్జెన్స్ అండ్ 38.85 లక్షలు, ఇండియా రిసర్జెన్స్ ఫండ్-11 64.78 లక్షల షేర్లను విక్రయిస్తున్నాయి. ఐఐఎఫ్ఎల్ సెక్యూరిటీస్, ఐసిఐసిఐ సెక్యూరిటీస్, జెఎం ఫైనాన్షియల్ లీడ్ మేనేజర్లుగా వ్యవహరిస్తున్నాయి. 75శాతం షేర్లను అర్హతగల సంస్థాగత ఇన్వెస్టర్లకు, 15శాతం సంస్థాగతేతర ఇన్వెస్టర్లకు, 10శాతం రిటైల్ ఇన్వెస్టర్లకు షేర్లను రిజర్వ్ చేశారు. కనీసం 36 షేర్లకు బిడ్లు దాఖలు చేయాల్సి ఉంటుంది. ఐపిఒలో సమీకరించిన నిధుల్ని గతంలో జారీచేసిన నాన్-కన్వర్టబుల్ డిబెంచర్స్ రిడెమ్షన్‌కు ఉపయోగించనున్నారు. ఈ కంపెనీ బ్రొమైన్, ఇండస్ట్రియల్ సాల్ట్, సల్ఫేట్ ఆఫ్ పొటాష్ వంటి రసాయనాలను ప్రపంచ వ్యాప్తంగా ఉన్న కస్టమర్లకు సరఫరా చేస్తోంది.




# వాణిజ్యం

## వృద్ధిబాటలో సేవల రంగం

**న్యూఢిల్లీ, నవంబరు 3:** అధిక ద్రవ్యోల్బణ ఒత్తిళ్లు ఉన్నప్పటికీ ఈ యేడాది అక్టోబర్‌లో భారత సేవల రంగ కార్యకలాపాలు పుంజుకున్నాయి. బలమైన దేశీయ డిమాండ్ కారణంగా ఇది మూడేళ్లలోనే రెండవ వేగవంతమైన నియామకాలకు దారితీసింది. ఎస్అండ్‌పి గ్లోబల్ ఇండియా సర్వీసెస్ పిఎంఐ బిజినెస్ యాక్టివిటీ సూచి సెప్టెంబర్‌లో 54.3 పాయింట్ల నుంచి అక్టోబర్‌లో 55.1 పాయింట్లకు పెరిగింది. 2016, అక్టోబర్ తర్వాత ఇది సుదీర్ఘమైన వృద్ధిని సూచిస్తోందని, కొత్త వ్యాపార వృద్ధి పుంజుకోవడం సేవల రంగానికి అండగా నిలిచిందని ఎస్అండ్‌పి గ్లోబల్ మార్కెట్ ఇంటిలిజెన్స్ ఎకనమిక్స్ అసోసియేట్ డైరెక్టర్ పొలియానా డి లిమా అన్నారు. పిఎంఐ సూచి 50కిపైన ఉంటే వృద్ధిగానూ, 50కి దిగువన ఉంటే క్షీణతగానూ పరిగణిస్తారనే సంగతి విదితమే. అంతకుముందు అధిక నిర్వహణ ఖర్చులు ఉన్నప్పటికీ, మెరుగైన మార్కెట్ పరిస్థితులు అమ్మకాలను పెంచడంతో కొత్త వ్యాపారం, డిమాండ్ వల్ల సెప్టెంబర్‌లో సేవల రంగం ఆరు నెలల కనిష్టం నుంచి పెరిగింది. అక్టోబర్‌లో అధిక ఆహార, ఇంధన, రిటైల్ ధరలు ఖర్చులను పెంచాయని కంపెనీలు పేర్కొన్నాయి. ఈ అదనపు వ్యయ భారంలో కొంత తమ కస్టమర్లపై బదలీ చేయడంతో సేవలను అందించే ధరలు కూడా పెరిగాయని డి లిమా వివరించారు. ఇక సేవా రంగంలో ఉద్యోగాల కల్పన పెరిగిందని, వ్యాపార అంచనాలు దాదాపు ఎనిమిదేళ్ల గరిష్టానికి చేరుకున్నాయని ఎస్అండ్‌పి గ్లోబల్ ఇండియా తెలిపింది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.